ఆదివారం గని సారంగీజుల పై టెలిస్కోప్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

: fb.com/vaartha

Published from Rajahmundry, Kurnool, Kadapa, Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

1-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 91 పేజీలు: 12 వెల: 6.50


**400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్**

**కొవిషీల్డ్ సైడ్ ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా**

5లో






# 'షణ్ముఖ' వ్యూహం

## టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు
- నిరుద్యోగులకు రూ.3వేలు భృతి
- రైతులకు యేటా రూ.20వేల ఆర్థిక సాయం
- మహిళలకు ఉచిత బస్సు
- యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
- ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం
- తెలుగుజాతికి పూర్వవైభవం కోసమే మూడు పార్టీలు జట్టుకట్టాం: చంద్రబాబు
- భవిష్యత్ ఆకాంక్షలు సాకారం చేసేలా ఉమ్మడి మేనిఫెస్టో: పవన్



మంగళవారం ఉండవల్లిలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, సిద్ధార్థనాథ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి 'కూటమి'గా బరిలోకి దిగిన టిడిపి-జనసేన-బిజెపి పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేశాయి. మంగళవారం మధ్యాహ్నం ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో ఈ మూడు పార్టీల నేతలు కలిసి మేనిఫెస్టోను ఆవిష్కరించారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, బిజెపి సీనియర్ నేత సిద్ధార్థ్‌నాథ్ సింగ్‌తోపాటు ఆయా పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా అగ్రనేతలు మాట్లాడుతూ, అభివృద్ధి,సంక్షేమం, సామాజిక న్యాయం కోసం 'సూపర్ సిక్స్' పేరుతో ఆరు హామీలను ప్రజల ముందుకు ఉంచటం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాడు ప్రతిపాదించిన 'షణ్ముక వ్యూహం' అంశాలను పొందుపరిచామని, వాటిని ప్రజలందరూ ఆమోదించటం మరింత ప్రోత్సాహాన్నిచ్చిందని అన్నారు. ఈ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నింటినీ 'కూటమి' ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికిఅవసరమైన నిధులను సాధించి రాష్ట్రపునర్నిర్మాణానికి కృషిచేస్తాని తెలిపారు.

టిడిపి అధినేత చంద్రబాబు మాటాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి, తెలుగుజాతికి >>2



మంగళవారం టంగుటూరు సభలో మాట్లాడుతున్న సిఎం జగన్, హాజరైన ప్రజలు

# వారివి బోగస్ హామీలు

**నాది పోగ్రెస్ రిపోర్ట్.. చంద్రబాబుది బోగస్ రిపోర్టు**

**ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చాం**

**ఇంటింటి అభివృద్ధికి ఎంతో చేస్తున్నా..**

**టంగుటూరు ప్రచారంలో సిఎం జగన్**

**ఒంగోలు, ప్రభాతవార్త:** అభివృద్ధి విషయంలో నాది పోగ్రెస్ రిపోర్ట్.. చంద్రబాది బోగస్ రిపోర్ట్.. అలాంటి చంద్రబాబు అభివృద్ధి కింగ్ ఎలా అవుతాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ యుద్ధంలో అటువైపు ఉన్నది కౌర సైన్యం, దుష్టచతుష్టయం. చంద్రబాబుకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5 వీరందరూ సరిపోరు అన్నట్లుగా కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, అబద్దాలు ఉన్నాయని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరులో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1పేదవాడికి ఎప్పుడు ఎలాంటి మంచి చేసిన చరిత్ర లేని వీళ్ళంతా కూటమిగా మీ బిడ్డపై యుద్ధం చేస్తున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికి కేజీ బంగారం, బెంజీ కారు అంటున్నారు. మీ బిడ్డ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న దేవుడిని నమ్ముకున్నామన్నారు. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తూ 99శాతం హామీలను అమలు చేసి మళ్ళీ ఆశీర్వాదం కోరడం కోసం మీ బిడ్డ మీ ముందుకు వచ్చారని అన్నారు. పేదలకు మరింత మంచి చేస్తూ ఇంటింటి అభివృద్ధి, పౌర సేవలు, ఇంటికే పథకాలు కొనసాగింపుగా వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టోను రూపొందించామన్నారు. సినిమాకు వెళ్ళినప్పుడు హీరో మంచి చేస్తాడు కాబట్టి అందరికి నచ్చుతాడు. హీరోలా మానవత్వం ఉంది కాబట్టి నచ్చుతాడా, విలన్ ఎందుకని నచ్చడు అని ప్రశ్నించాడు. విలన్ మోసాలు, అబద్దాలు, కుట్రలు చేస్తాడు కాబట్టి నచ్చడు, నిత్య జీవితంలో కూడా ఆలోచన చేయండి ఎవ్వరు విలన్, ఎవ్వరు హీరో అని. నాయకుడు అంటే ప్రజల్లో నమ్మకం ఉండాలి. ఒక మాట చెప్తే చేస్తాడనే నమ్మకం ఆ నాయకుడిపై ఉండాలన్నారు. ఈ 55నెలల కాలంలో సీఎంగా మీకు మంచి మీ అందరి సమక్షంలో ఒక వైపు ఉన్న మరో వైపు గతంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రి చేసిన పేదలకు మేలు చేయని పెత్తందారి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. నేడు జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు మాత్రమే కాదు. జగన్‌కు ఓటేస్తే పథకాలు కొనసాగింపు, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపు అని అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖి లేస్తుందన్నారు. ఐదేళ్లు మీ రక్తం తాగుతుందని అన్నారు. ఇక ఎవరు వంచన చేసేవారో, ఎవ్వరు న్యాయం చేశారో చూద్దామా అని అడుగుతున్నా. 2014లో జాబ్ రావాలంటే బాబు రావాలని చంద్రబాబు చెప్పిన మాటలు విని ఓటేస్తే ఏమి జరిగిందని ఆయననిలదీశారు. మేము అధికారంలోకి >>2

**నేటి నుంచి 3రోజులు**

# వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

**డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాలు లేదా ఇంటివద్ద అందజేత**

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం మే 1 నుంచి మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేయనున్నారు.పెన్షన్లు సాధ్యమైనంత వరకు డిబిటీ ఖాతాల్లో, సాంకేతికంశాల ఉంటే ఇంటి వద్దకు వెళ్ళి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.ఎవ్వరు ఎండన పడి పెన్షన్లు కోసం సచివాలయాలకు రావద్దని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఉదయం 8.30 గంటల నుంచి 11గంటలలోపు డీబీటీ అకౌంట్లలో పెన్షన్ డబ్బులను జమచేయనున్నారు. మే 1న పెన్షన్లు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.సీఈసీ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీబీటీ పంపిణిలో ఎవరికైనా మిస్ అయితే 3న ఫించను డబ్బులను ఇంటికి తీసుకుని వెళ్ళి డబ్బులను అందజేస్తారు.వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, బ్యాంకు అకౌంటు ఆధార్ లింక్‌కాని వారికి ఇంటి వద్దకు పెన్షన్ పంపిణీ చేయనున్నారు.ఏపీలో 65 లక్షల 49వేల864 మంది పెన్షనర్లు ఉన్నారు. వాకిలో 48లక్షల 92వవేల 503 మందికి బ్యాంకుల్లో జమచేయనున్నారు. మిగిలిన వాళ్ళకు ఇంటి వద్దకే పెన్షనులు అందజేస్తారు.ఇంతకు ముందు వాలంటీర్లు ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్లు అందజేసేవారు. కొంతమంది సామాజిక వాదులు ఎన్నికల సమయంలో >>2

# పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తా

**లేకుంటే పేరు మార్చుకుంటా**

**రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదు..**

**తుని రైలు ఘటనకు చంద్రబాబే కారణం**

**మాజీ మంత్రి ముద్రగడ సవాల్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి / గండేపల్లి, ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తానని లేకుంటే తన పేరును మార్చుకుంటానని, రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదని, తుని రైలు సంఘటనకు చంద్రబాబే కారణమంటూ మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం సవాల్ విసిరారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విషయం మీద అవగాహన లేక తెలుసుకోవడానికి ఖాళీ లేక పవన్ కళ్యాణ్ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. తుని రైలు దహనం జరిగినప్పుడు నీ పక్కన ఉన్న నెహ్రూ వైసీపీలోనే ఉన్నారని తెలుసుకోవాలన్నారు. తుని రైలు సంఘటనకి చంద్రబాబే కారణమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలన్నారు. నన్ను తీహార్ జైలుకి పంపించాలని చంద్రబాబు ప్రయత్నం చేశారన్నారు. నేను చవటను దద్దమ్మను కాపులు కోసం నువ్వు ఎందుకు రోడ్డు ఎక్కలేదు పవన్ కళ్యాణ్ నాపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడటం సభ్యత కాదన్నారు. వైసీపీ కాపు ఎమ్మెల్యేలను తిట్టడానికి పవన్‌కి హక్కేంటి అని ముద్రగడ ప్రశ్నించారు. కాపు ఉద్యమానికి ఎప్పుడు మద్దతు ఎందుకు ఇవ్వలేదని పవన్‌ని ముద్రగడ ప్రశ్నించారు. పవన్‌ను పిఠాపురంలో నేను ఓడించకపోతే నాపేరు పద్మనాభం కాదు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవి కోసం హైదరాబాద్ నుంచి పిఠాపురం ఎందుకు పారిపోయి వచ్చారు.. అసలు పవన్ కళ్యాణ్ అడ్రెస్ ఏంటి ఎక్కడ పుట్టాడు.. తెలంగాణాలో మీరు పెట్టిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు కదా.. సినిమాలలో నటించండి రాజకీయాల్లో కాదు అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. నీ పార్టీ త్వరలో ప్యాకప్ అవుతుందన్నారు. పిఠాపురంలో నిన్ను తన్ని తరిమేస్తారని, సినిమా వాళ్ళు ఎప్పుడైనా ప్రజలను అక్కున చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఉప్మా, కాఫీ అని నన్ను పవన్ అవమానిస్తున్నారన్నారు. గౌరవం చేయడం మా అలవాటు సిగ్గు లేదా అలా అనడానికి నీ ఇంట్లో ఎప్పుడైనా ఎవరికి అయినా కనీసం కాఫీ ఇచ్చారా అని ప్రశ్నించారు. 1978లో చంద్రబాబు నేను ఒకేసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లామన్నారు. 78లో చంద్రబాబు శిథిలమైన పెంకుటిల్లుకు మరమ్మతులు చేయించడానికి కూడా మీకు డబ్బులు లేవు కదా ఆ సంగతి మర్చిపోయారా.. అప్పుడున్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడున్న పరిస్థితి మీకు అప్పుడున్న ఆస్తులు ఎంత ఇప్పుడున్న ఆస్తులు ఎంత వివరాలు తెలియజేయగలరని ముద్రగడ చంద్రబాబుకు సవాల్ విసిరారు.

ఈ మీడియా సమావేశంలో తనయుడు ముద్రగడ గిరిబాబు, గౌతు స్వామి, గణేశుల లచ్చబాబు, గోపు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం కిర్లంపూడిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ముద్రగడ



# 'గాజు గ్లాసు'పై హైకోర్టుకు జనసేన

**ఇండిపెండెంట్లకు ఆగుర్తు ఇవ్వొద్దని అభ్యర్థన**

**విచారణ నేటికి వాయిదా**

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** స్వతంత్ర అభ్యర్డులకు తమ పార్టీకి కామన్ సింబల్‌గా కేటాయించిన గాజు గ్లాసు గుర్తును ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ జనసేన పార్టీ ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసింది.దీనిపై స్పందించిన హైకోర్టు పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టింది.విచారణ సందర్భంలో ఎన్నికల కమీషన్ తరపు న్యాయవాది ఈ గుర్తుపై ఈసీ మరో 24గంటల్లో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.దాంతో హైకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.ఎన్నికల సంఘం తమ పార్టీకి కామన్ సింబల్ గాజు గ్లాసును కేటాయించిందని జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి తరపున దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఆ పార్టీ న్యాయవాది కోర్టులో ఆదివారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతాపార్టీ పొత్తులో ఉన్న కారణంగా ,ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్డులకు కేటాయించటం వల్ల కూటమి నష్టం వస్తుందన్నారు.ఈ వాదన సందర్భంలో జనసేన ఇచ్చిన అభ్యర్దనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.దీన్ని పరిగణనలో తీసుకున్న న్యాయస్దానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.ఈ వ్యాజ్యంలో తెలుగుదేశం పార్టీ సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది.జనసేన పోటీలో లేని పలు శాసనసభ,లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్డులకు ఎన్నికల సంఘం "గాజు గ్లాసు" గుర్తు కేటాయించింది. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ పొత్తులో భాగంగా జనసేన 21,శాసనసభ స్దానాలను, 2 రెండులోక్‌సభ స్దానాల్లో పోటీ చేస్తోంది.ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్డులకు కేటాయించింది.

# కుటుంబ సభ్యులను హత్యచేసి వైద్యుని ఆత్మహత్య

## విజయవాడలో విషాదం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని గురునానక్ నగర్‌లో మంగళవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. ఎటువంటి ఆర్థిక ఇక్కట్లు,ఇబ్బందులు ఎదురైనాయో, అసలు కారణం ఎంటో ఏమో తెలియదు గానీ..ఓ డాక్టర్ తనతోపాటు మొత్తం కుటుంబం సభ్యులను హత్య చేసాడు.తరువాత తాను ఆత్మహత్యకు చేసుకున్నాడు,ఈ ఘటన పలువురిని ఆవేదనకు,విస్మయానికి గురిచేసింది. మృతుల్లో భార్యా భర్త, ఇద్దరు పిల్లలు, ఒక వృద్ధురాలు ఉన్నట్లు గుర్తించారు.వివరాల్లో కెళ్ళితే స్దానిక గురునానక్ నగర్‌లో నివాసముంటున్న ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాస్(40) కుటుంబ సభ్యులను హత్య చేసి అనంతరం ఆత్యహత్య >>2

# 'హోదా' ఇచ్చేదాకా వదలను

**యేటా జాబ్ క్యాలెండర్ ఏదీ?, ఒక బిడ్డకు అమ్మఒడి ఇస్తే మిగిలిన బిడ్డలను చదువుకు దూరం చేయాలా?: అంబాజీపేటలో పిసిసి చీఫ్ షర్మిల**

**అంబాజీపేట,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** విద్యా ప్రోత్సాహంలో బాగంగా ప్రతీ ఇంటిలో ఎంతమంది విద్యార్థులంటే అంతమందికి అమ్మఒడి పథకాన్ని వర్తింపచేస్తామని 2019 ఎన్నికల సమయంలో వైఎస్సాసీపీ అద్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని వైసీపీ ప్రభుత్వం చేపట్టాక విస్మరించారని ఏపీసీసీ అద్యక్షురాలు వైఎస్. షర్మిల వైసీపీ ప్రభుత్వంను ఘాటుగా విమర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో వైఎస్.షర్మిల పాల్గొన్నారు.స్థానిక నాలుగురోడ్ల సెంటర్‌లో ప్రత్యేక వాహనంపై నుండి పి.గన్నవరం కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లతో కలిసి ప్రజలనుద్దేశించి షర్మిల ప్రసంగించారు.అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం,ఒక ఇంటిలో >>2



అంబాజీపేటలో మాట్లాడుతున్న షర్మిల

# 'షణ్ముఖ' వ్యూహం

>> పూర్వవైభవం తీసుకురావాలనే ధ్యేయంతోనే మూడు పార్టీలుకలిసి కూటమిగా జట్టుకట్టామని తెలిపారు.రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో కాపాడుకోవటంతోపాటు పేద ప్రజల సంక్షేమం ముఖ్యోద్దేశ్యంతోనే 'సూపర్ సిక్స్' పథకాలతో ప్రజల ముందుకు కొచ్చినట్టు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, భవిష్యత్ ఆకాంక్షలను సాకారం చేసేవిధంగా తమ కూటమి మేనిఫెస్టోను రూపొందించినట్టు చెప్పారు. రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతోందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, అరాచక పాలనను ఇంటికి పంపించేందుకు 'ఉమ్మడి' కూటమి ముందుకు వచ్చిందన్నారు. రైతుల ఆత్మ హత్యల్లో రాష్ట్రం మూడవ స్థానంలో ఉందనిచెబుతూ, పోలవరం ప్రాజెక్టులను వైఎస్సార్సీ ప్రభుత్వం గోదావరిలో ముంచేసిందన్నారు. అదేవిధంగా ప్రజారాజధాని అయిన అమరావతిని విధ్వంసం చేసిందన్నారు. ప్రభుత్వం వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేసిందని, పేదల లక్షలాది ఎకరాల భూములు, ఆస్తులను కబ్జా చేసిందన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చి రూ.12వేల కోట్లను మళ్లించారని దుయ్యబట్టారు.

**టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి 'కూటమి' మేనిఫెస్టోలో ప్రధానంగా అంశాలు ఇలా ఉన్నాయి.**

**సూపర్ సిక్స్:** యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇవ్వనున్నట్టు కూటమి తన మేనిఫెస్టోలో పేర్కొంది.. అదే విధంగా ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థికసాయం, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 (19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు), ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించారు.

**సూపర్ సిక్స్ 2.0/ 'షణ్ముక వ్యూహం':** ఇంటింటికీ రక్షిత మంచినీరు, ప్రతి ఇంటికీ కుళాయికనెక్షన్, పూర్ టు రిచ్ పథకం కింద పేదలను సంపన్నులను చేసే దిశగా, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచుతామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అదేవిధంగా సౌభాగ్యం పథం కింద చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా రూ.10లక్షల వరకు సబ్సిడీ ఇస్తామన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచటానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పొందుపరిచారు.. అదేవిధంగా ప్రజారాజధాని అమరావతి నిర్మిణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

**యువత సంక్షేమం:** రాష్ట్రంలో యువత సంక్షేమానికి తమ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రకటించింది.ముఖ్యంగా మెగా డిఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండ్ అందిస్తామని పేర్కొంది. ఉత్తరాంధ్ర, కోస్తా,రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ జోన్‌లఏర్పాటు, అత్యధిక ఉద్యోగ కల్పన చేసే ఎంఎస్ఎంఇ సెక్టార్‌కు ప్రోత్సాహకాలు, మూతబడ్డ ప్రతి నైపుణ్య శిక్షణా కేంద్రాల పునఃప్రారంభం-విస్తరణ ఉంటుందన్నారు. పరిశ్రమల అవరసాలకు అనుగుణంగా యవతకు నైపుణ్యశిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

**క్రీడలు:** ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిచి, రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దటం, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తామన్నారు.

**డిజిటల్ లైబ్రరీలు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావటం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన ఉంటుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తామని, ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్ల అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. బిసి డిక్లరేషన్: బిసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4వేల పెన్షన్, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చుచేస్తామని తెలిపారు.

**బిసీలకు రాజకీయ ప్రాధాన్యత:** స్థానిక సంస్థల, నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. తక్కువ జనాభాతో , ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేటెడ్ ద్వారా రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు, స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10వేల కోట్లు వ్యయం, రూ.5వేల కోట్లతో 'ఆదరణ' పథకం పునరుద్దరణ వంటి అంశాలను పేర్కొన్నారు. అంతేకాకుండా శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు జారీ, యాదవ,కురుబ వర్గాలకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్ల స్థాపనకు రాయితీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లకు బీమా సౌకర్యం వర్తింపజేయనున్నట్టు ప్రకటించారు.

**మహిళా సంక్షేమం:** స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను రూ.3లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంపుదల. ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి చర్యలు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లింపు, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపుదిశగా చర్యలు. ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన, విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు, పండుగ కానుకలు పెళ్లి కానుకలు పునరుద్ధరణ వంటి అంశాలను పొందుపరిచారు.

**అగ్రవర్ణ పేదల సంక్షేమం:** కమ్మ, రెడ్డి, వెలమ ఇతర అగ్రకుల కార్పొరేషన్‌లకు తగువిధంగా నిధులు కేటాయించి పేదరికాన్ని తొలగించడం, అభివృద్ధికి చర్యలు

**ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి ప్రత్యేక చొరవ:** ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి కృషి, సమస్యలకు పరిష్కారం.

**సామాజిక భద్రత పింఛన్ల పెంపు:** రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంపుదల, ఏప్రిల్ 2024 నుంచి అమలు. దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంపుదల, పూర్తిస్థాయిలోవైకల్యానికి గురైనవారికి నెలకు రూ.15వేల పింఛన్, కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేల పింఛన్.

**పేదలందరికీ నివాసయోగ్యమైన ఇళ్లు:** గృహనిర్మాణానికి పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 4 సెంట్ల స్థలం మంజూరు. ఇప్పటి వరకు మంజూరైన పట్టాలు పొందినవారికి ప్రభుత్వం నుంచి. పక్కా ఇళ్ల నిర్మాణం

**ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం:** నవ్యాంధ్ర ప్రగతికి దోహదం చేసే రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి పటిష్టమైన చర్యలు, ఆర్థిక ప్రగతికి చేయూత నివ్వనున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా మౌలిక వసతుల కల్పన,పారిశ్రామికీకరణ, పెట్టుబడులు, పర్యాటకం,ఫుడ్ ప్రాసెసింగ్, దేవాలయాలు-బ్రాహ్మణుల సంక్షేమం, ఆక్వా రంగం, సమగ్రాభివృద్ధి, ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి చర్యలు , పంచాయతీరాజ్ డిక్లరేషన్, జర్నలిస్టుల సంక్షేమం, న్యాయవాదులు, అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మి బాధితులకు అందేలా చర్యలు, గుడ్ గవర్నెన్స్ వంటి అంశాలను టిడిపి-జనసేన-బిజెపి తమ ఉమ్మడి కూటమి మేనిఫెస్టోలో ప్రస్తావించింది.



మంగళవారం అల్లాదుర్గం సభలో మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న బిబి పాటిల్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు

# వారివి బోగస్ హామీలు

>> వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొత్తం 4లక్షల ఉద్యోగాలను ఇస్తే మేము వచ్చిన తరువాత 2లక్షల 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బాబు రిపోర్ట్స్ బోగస్ కాదా అని అడుగుతున్నా. రైతు రుణమాఫీపై తొలి సంతకం అన్నాడు, బ్యాంకులలో పెట్టిన బంగారం వేలం వేయించాడని ఆయన పేర్కొన్నారు. ఇన్‌టైమ్‌లో రైతులకు ఏ ఒక్క మంది పని అయినా చేశారా అని నిలదీశారు. వ్యవసాయం దండగా అని చెప్పింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తే ఆ తీగలమీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పిన మాటలు చంద్రబాబు కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పెట్టుబడికి సాయంగా, రైతులకు అండగా ఉన్నామన్నారు. పగటి పూట రైతులకు తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి ఏమైనా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్తూ సచివాలయాలు కట్టించింది ఎవరు అని అడుగుతున్నా, ప్రతి గ్రామానికి ఫైబర్ గ్రిడ్, డిజిటల్ లైబ్రరీ, నాడు-నేడుతో బడులు, ఆసుపత్రులు బాగుపడ్డాయని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, వేమూరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, ఫోగ్రాం కోఆర్డినేటర్ తలసీల రఘురాం తదితరులు ఉన్నారు.

## నేడు చీరాల, గుంటూరులో చంద్రబాబు 'ప్రజాగళం'

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ప్రచార పర్యటనల్లో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బుధ వారం చీరాల, గుంటూరు-1, గుంటూరు-2 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో పాల్గొనున్నారు. ఉదయం చీరాలలో ప్రజాగళం సభలో బాబు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లో సభలో సభలో చంద్రబాబు పాల్గొంటారు.. ఈసందర్భంగా గుంటూరు సిటీలో రోడ్‌షోలు అనంతరం జిన్నాటవర్ సెంటర్‌లో 'ప్రజాగళం' బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారు.

# 'హోదా' ఇచ్చేదాకా వదలను

>> ఒక బిడ్డకే పథకం వర్తింపజేస్తున్నారని,మిగిలిన బిడ్డలను చదువులకు దూరం చెయ్యాలాని ప్రశ్నించారు.మిగిలిన బిడ్డలను జగన్‌కు దత్తత ఇస్తే ఆయనే చదివి స్తారని హేళనచేసారు.రాష్ట్రాన్ని మద్యాంప్రదేశ్‌గా మార్చేసారని,2024 ఎన్నికల నాటికి రాష్ట్రంలో మద్యంను పూర్తిగా నిషేదిస్తామని,అలాకాని పక్షంలో ఓట్లు అడిగే ప్రసక్తేలేదని ప్రకటించిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని ప్రజలే ప్రశ్నించాల న్నారు. కల్తీ మద్యంతో ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు.నూతన రాష్ట్రం ఏర్పడి పదేళ్ళుగా గడిచినా చంద్రబాబునాయుడు,జగన్మోహన్‌రెడ్డిలు చెరో ఐదేళ్ళ పాలనలో ప్రత్యేకహోదా కోసం పాటుపడలేదన్నారు.రాష్ట్రంలో విచిత్రమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోందని,చంద్రబాబు,జగన్‌లు మోడీతో అంటకాగుతున్నారని షర్మిల విమర్శించారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కనుసన్నల్లో టీడీపీ,వైసీపీలు పని చేస్తున్నాయని,వీటిలో ఎవరికి ఓటు వేసినా బీజేపీకే వేసినట్లన్నారు.బీజేపీతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,రాజధాని ఏర్పాటు జరగవని,కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించేంతవరకు వదిలే ప్రసక్తేలేదని షర్మిల అన్నారు.23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెగా డీఎస్సీ వేస్తామని,నాలుగున్నరేళ్ళు ఊరించి 6 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు దగా డీఎస్సీవేసారని వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు.రాజన్నరాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని,అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిండా ముంచారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపడితే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు,పంటలకు కొత్త మద్దతు ధర,వ్యవసాయ పెట్టుబడిపై 50 శాతం లాభంతో కూడిన మద్దతు ధరను అందిస్తామని షర్మిల తెలిపారు.ఉపాధి హామీ పథకం కాంగ్రెస్‌పార్టీయే ప్రారంబించిందని,ఉపాది కూలీలకు రోజువారి వేతనం రూ.400లు వచ్చేలా కృషి,రూ.5 లక్షలతో పక్కా ఇళ్ళు నిర్మాణం,ప్రతీ కుటుంబానికి నెలకు రూ.8,333లతో ఏడాదికి ఒక లక్ష,ఐదేళ్ళకు 5 లక్షలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.దళితులపై దాడులు,హత్యలు చేసినవారిని,చిన్నాన్నను హత్య చేసినవారిని జగన్మోహన్‌రెడ్డి అక్కున చేర్చుకున్నారని ఆరోపించారు.ఇసుక, మట్టి,గనులు దోసుకునేవారికి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్,పేదలకు పక్కా ఇళ్ళు,ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలను అమలుచేసి ప్రజల ఆదరణను అందుకున్నారన్నారు.రాజన్న పాలన అందించేందుకు రాజన్న బిడ్డ షర్మిల మీముందుకు వచ్చిందని,కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని కోరారు.పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండపేట, అమ లాపురం,ముమ్మిడివరం, రాజోలు,కొత్తపేట,రామచంద్రాపురం ఎమ్మెల్యే అభ్యర్థులు కామన ప్రభాకరరావు,అయితాత్తుల సుభాషిని,పాలెపు ధర్మారావు,సరెళ్ళ ప్రశన్నకుమార్,రౌతు ఈశ్వరరావు,కోట శ్రీనివాసరావు,నాయకులు గిడుగు రుద్రరాజు,ఎండీ.ఆరీఫ్,నెల్లి వెంకటరమణ,చిట్టాల రామజోగేశ్వరరావు,అప్పన శ్రీరామకృష్ణ,శాస్త్రి,ములపర్తి మోహన్‌రావు,ఎండీ ఉస్మాయిల్,ఆదుర్తి నారాయణ మూర్తి,నాగవరపు నాగరాజు,నేతల నాగరాజు,కొండేటి వెంకటేశ్వరరావు,వాసర్ల మరిడి,అంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:30/04/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 216952
2nd Prize Rs.7000/- 61898
3rd Prize Rs.3500/-
15667 40104 59572 75129 75856
77802 77853 79048 89088 96996
4th Prize Rs.200/-
1431 2716 2944 3469 4151 4788 5391
7288 8668 9446
5th Prize Rs.100/-
1472 1985 3822 4657 6496 7423 7493
8645 9574 9959
6th Prize Rs.50/-
0324 1510 2885 3744 5163 7062 9141
0375 1564 3012 3762 5235 7158 9280
0451 1614 3027 3784 5268 7276 9290
0569 1882 3051 3925 5359 7608 9369
0620 1920 3106 3963 5383 7685 9697
0708 1968 3170 3972 5616 7982 9714
0728 1980 3362 4001 5662 8109 9734
0813 2048 3436 4058 5883 8114 9795
0847 2155 3437 4114 6185 8141 9945
0991 2200 3482 4599 6366 8404 9953
1023 2250 3507 4656 6410 8406
1132 2256 3551 4789 6619 8472
1133 2265 3635 4894 6782 8659
1140 2364 3640 4949 6937 8755
1438 2548 3686 4959 6949 8836

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 197813
2nd Prize Rs.7000/- 78792
3rd Prize Rs.3500/-
35284 56976 58815 59160 59586
60118 63864 69473 89485 97517
4th Prize Rs.200/-
2669 3422 5117 6056 6834 6853 7633
8225 8344 8789
5th Prize Rs.100/-
1775 1901 2619 3640 5571 7240 7499
8204 8546 9334
6th Prize Rs.50/-
0044 1142 2320 3424 5167 6830 9184
0071 1252 2479 3482 5532 6941 9289
0097 1268 2498 3491 5641 7190 9331
0205 1324 2512 3528 5706 7364 9459
0279 1377 2766 3532 5806 7370 9680
0325 1482 2792 3625 5893 7471 9845
0341 1502 2868 3761 6015 7516 9913
0412 1515 2896 4121 6094 7545 9967
0506 1604 2968 4173 6280 7728 9984
0582 1651 3112 4301 6304 7975 9998
0634 1677 3161 4327 6484 8163
0751 1916 3200 4680 6549 8722
0826 2001 3206 4692 6697 9115
0974 2009 3376 4708 6808 9124
1039 2290 3392 5068 6810 9177

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:30/04/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 471594
2nd Prize Rs.7000/- 26527
3rd Prize Rs.3500/-
01475 16184 17654 22774 24784
25440 29048 35991 46994 49473
4th Prize Rs.200/-
2314 2645 2695 3655 4164 6426 7768
8774 8941 9380
5th Prize Rs.100/-
0905 1420 2226 3793 6627 7058 7177
8082 8194 8850
6th Prize Rs.50/-
0104 1915 2942 4187 5659 7692 9142
0257 1918 2999 4278 5973 7798 9390
0541 2136 3182 4444 6206 7851 9446
0688 2192 3297 4658 6335 7990 9496
0877 2272 3399 4805 6403 8032 9541
0898 2318 3533 4842 6477 8079 9558
1094 2413 3552 5048 6493 8398 9648
1174 2431 3560 5064 6592 8436 9817
1194 2513 3610 5088 7103 8474 9933
1195 2617 3640 5367 7209 8510 9991
1206 2715 3872 5458 7356 8766
1250 2750 3882 5543 7420 8908
1510 2825 4077 5545 7430 9019
1563 2887 4112 5596 7490 9043
1866 2900 4122 5640 7618 9101

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 985409
2nd Prize Rs.7000/- 17595
3rd Prize Rs.3500/-
01087 02125 06887 09574 18852
49812 56175 64260 73955 74928
4th Prize Rs.200/-
0846 2477 3517 3600 4773 5372 7157
8393 8780 9024
5th Prize Rs.100/-
0058 1216 2108 3174 4772 4880 5599
7479 8742 9999
6th Prize Rs.50/-
0113 1470 3126 4425 6080 7534 8931
0148 1607 3136 4640 6216 7656 9115
0505 1653 3139 4664 6249 7692 9191
0604 1822 3632 4854 6301 7716 9291
0637 1880 3674 5017 6620 7798 9391
0825 1911 3821 5109 6763 8007 9436
0870 1996 3844 5322 6844 8034 9801
0874 2013 3948 5328 6870 8111 9839
0957 2033 4020 5363 7064 8270 9887
0987 2306 4098 5596 7132 8302 9920
1026 2711 4118 5607 7146 8335
1101 2841 4203 5610 7285 8433
1122 2874 4301 5724 7299 8536
1351 2897 4331 5962 7319 8642
1395 3065 4333 5984 7517 8675

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:30/04/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 339136
2nd Prize Rs.7000/- 84510
3rd Prize Rs.3500/-
05035 24257 25486 30273 35986
57603 73018 76073 92663 98810
4th Prize Rs.200/-
0831 1509 1733 2345 2370 3469 4757
5069 6943 7128
5th Prize Rs.100/-
0639 2062 2768 2935 3365 3602 3760
4377 5012 6323
6th Prize Rs.50/-
0402 1599 2762 4239 6308 7606 8598
0404 1617 2771 4319 6569 7663 8762
0489 1666 2805 4460 6591 7686 8823
0621 1700 2812 4471 6659 7785 8961
0670 1723 3191 4581 6704 7801 9139
0734 1780 3355 4683 6716 7979 9231
0941 1813 3596 4906 6739 7991 9254
1260 1998 3666 5109 6809 8044 9268
1292 2089 3861 5121 6918 8153 9369
1326 2099 3966 5281 6956 8192 9384
1410 2101 3996 5439 6994 8480
1446 2403 4017 5772 7010 8500
1449 2417 4019 6076 7089 8507
1516 2537 4083 6241 7176 8518
1563 2570 4202 6242 7320 8537

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 193611
2nd Prize Rs.7000/- 35163
3rd Prize Rs.3500/-
03599 29034 48909 49690 52634
70256 70384 79068 89966 95431
4th Prize Rs.200/-
1465 2100 2391 2894 3160 3297 5446
6210 7314 7684
5th Prize Rs.100/-
0386 0498 1999 2305 2799 3033 5647
5763 7732 8132
6th Prize Rs.50/-
0013 1479 2960 4689 6811 8121 9055
0014 1585 3042 4943 6908 8135 9082
0222 1666 3093 5019 7063 8256 9128
0623 1668 3205 5268 7072 8402 9257
0726 1728 3319 5343 7098 8549 9391
0731 1751 3553 5349 7114 8631 9401
0734 1942 3670 5891 7120 8644 9610
0773 1952 3934 5964 7281 8706 9617
0776 2362 4103 5981 7421 8713 9640
0800 2406 4251 6032 7597 8731 9657
0870 2489 4381 6142 7629 8822
0970 2681 4420 6248 7655 8837
1079 2793 4423 6418 7856 8873
1230 2842 4497 6477 7911 8923
1457 2857 4624 6571 8031 8932

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:30/04/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 429121
2nd Prize Rs.7000/- 25207
3rd Prize Rs.3500/-
08215 12917 21003 35759 59374
73308 73520 86400 89585 89691
4th Prize Rs.200/-
0163 0541 2820 3043 5993 7061 7070
8222 8500 8588
5th Prize Rs.100/-
1099 1488 3316 3749 4920 5094 6673
7661 7714 9988
6th Prize Rs.50/-
0123 1544 2865 4731 6374 7752 9091
0155 1596 3000 4732 6474 7781 9092
0326 1608 3253 4761 6497 7876 9155
0349 1658 3332 4775 6740 7887 9235
0386 1659 3455 4791 6926 7941 9423
0422 1665 3563 4820 7001 7951 9501
0725 1675 3825 4827 7014 8069 9510
0730 1688 3956 5005 7098 8091 9526
0786 1838 3969 5254 7167 8465 9588
0877 2244 4422 5264 7195 8539 9824
0996 2585 4434 5442 7205 8670
1107 2629 4487 5804 7371 8694
1188 2710 4586 6186 7423 8732
1303 2771 4611 6192 7692 8804
1475 2815 4704 6292 7734 8914

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 971720
2nd Prize Rs.7000/- 76272
3rd Prize Rs.3500/-
01456 02806 03371 07599 19940
22746 31304 52665 60896 83920
4th Prize Rs.200/-
0189 1674 3213 6541 6723 7110 8102
8897 9026 9054
5th Prize Rs.100/-
1394 2012 2289 5533 5918 6316 8555
8600 9302 9718
6th Prize Rs.50/-
0072 2121 3611 4929 6451 7631 9092
0293 2257 3631 4957 6468 7637 9217
0358 2281 3671 4994 6509 7696 9231
0448 2343 3812 5073 6513 7860 9261
0603 2536 3903 5232 6529 8047 9305
0804 2596 4229 5283 6565 8049 9378
0858 2661 4454 5309 6573 8066 9552
1439 2682 4519 5572 6618 8140 9824
1448 2804 4633 5611 6706 8198 9839
1482 2890 4640 5642 6805 8263 9844
1501 3009 4659 5694 6848 8379
1578 3045 4668 5943 6932 8402
1634 3117 4669 6042 7285 8479
1744 3458 4712 6066 7484 8559
1884 3472 4832 6175 7550 8581

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:30/04/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 829623
2nd Prize Rs.7000/- 62507
3rd Prize Rs.3500/-
07322 07620 09527 19011 29574
32531 33796 41096 90364 97278
4th Prize Rs.200/-
0246 0752 2926 2968 3809 6389 7285
7623 7735 7753
5th Prize Rs.100/-
0796 1733 3323 3352 4018 5682 6596
6959 7607 9743
6th Prize Rs.50/-
0177 1961 3057 4573 5687 7557 9177
0360 2008 3062 4805 5728 7705 9321
0374 2127 3385 4842 5753 7822 9653
0510 2224 3401 4860 5825 7834 9759
0699 2228 3435 4938 5888 7866 9870
0700 2282 3734 4961 5984 8001 9871
0785 2568 3812 5025 5997 8118 9880
1166 2635 3957 5082 6073 8301 9900
1310 2651 4132 5236 6128 8464 9977
1311 2750 4163 5246 6154 8563 9991
1352 2839 4185 5365 6369 8611
1622 2871 4362 5468 6444 8743
1628 2901 4367 5527 6641 8801
1767 2947 4419 5669 7193 9042
1887 2981 4570 5680 7437 9130

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 137506
2nd Prize Rs.7000/- 57238
3rd Prize Rs.3500/-
02309 11600 26907 31518 44566
45803 46310 59425 79011 88171
4th Prize Rs.200/-
0631 0765 1267 2057 2690 2964 4003
6617 6764 7109
5th Prize Rs.100/-
1991 2018 3278 3523 3887 4456 5180
6896 6941 7813
6th Prize Rs.50/-
0097 1502 3247 4618 5543 6534 8519
0101 1709 3649 4769 5596 6614 8572
0205 1878 3722 4827 5769 6828 8659
0230 1894 3775 4902 5801 6911 8823
0282 2075 3881 4974 5948 6963 8970
0322 2382 4040 5030 5961 7147 9172
0373 2442 4210 5034 6039 7419 9273
0547 2542 4211 5059 6104 7444 9285
0585 2702 4223 5084 6144 7588 9927
0702 2774 4227 5097 6180 7698 9985
0719 2991 4269 5187 6296 7953
0844 3023 4292 5238 6351 7981
0857 3101 4384 5284 6376 8006
1069 3131 4474 5304 6399 8036
1094 3209 4608 5317 6437 8499

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:30/04/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 761932
2nd Prize Rs.7000/- 48668
3rd Prize Rs.3500/-
15277 26219 26934 48410 59630
61240 72507 83369 83915 94757
4th Prize Rs.200/-
0915 4255 5227 6286 6343 6700 8391
8554 9053 9092
5th Prize Rs.100/-
0220 2658 3058 3490 3556 6071 6262
6566 6662 8559
6th Prize Rs.50/-
0042 1531 4006 5438 6605 7702 9079
0241 1968 4138 5542 6619 7893 9282
0365 2036 4283 5554 6654 7916 9418
0384 2133 4367 5646 6815 7927 9461
0540 2377 4385 5792 6889 7985 9463
0626 2618 4402 5827 7027 8311 9628
0633 2663 4507 5966 7055 8474 9930
0831 2691 4668 6007 7124 8477 9943
0886 2744 4850 6165 7139 8575 9953
0965 2970 4875 6311 7185 8670 9955
1134 3041 4906 6351 7257 8816
1172 3144 5008 6446 7275 8884
1177 3578 5058 6487 7405 8890
1227 3818 5271 6497 7446 8895
1430 3839 5404 6527 7453 8989

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 836631
2nd Prize Rs.7000/- 69842
3rd Prize Rs.3500/-
14592 25947 47588 58157 69430
71541 82546 93244 93619 93818
4th Prize Rs.200/-
1940 3080 3946 4035 5381 6621 7031
8443 8703 8734
5th Prize Rs.100/-
1380 1442 1499 2969 4693 7491 7524
9088 9214 9749
6th Prize Rs.50/-
0047 3315 4694 5644 7178 8268 9087
0212 3373 4733 5673 7197 8345 9125
0711 3379 4764 5752 7218 8347 9206
0767 3471 4771 6078 7267 8481 9308
0819 3481 4963 6277 7277 8633 9661
0821 3529 4985 6411 7357 8648 9783
1310 3837 5005 6468 7653 8655 9845
1409 3842 5027 6482 7724 8668 9950
1449 4115 5148 6568 7826 8751 9987
2037 4193 5283 6644 7837 8778 9992
2082 4272 5371 6729 7940 8955
2202 4276 5454 6764 8183 8958
2340 4492 5493 6775 8211 8967
2968 4514 5551 7093 8230 8987
3051 4551 5607 7118 8239 9005

# వైద్యుని ఆత్మహత్య

>> చేసుకున్నట్టు పోలీసులు అందించిన ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో డాక్టర్ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోగా, అంతకు ముందు ఆయన భార్య ఉష(38), ఇద్దరు పిల్లలు శైలజ(9), శ్రీహన్(8), తల్లి రమణమ్మ (65)లను హత్యచేయడంతో మరణించారు.ఆత్మహత్యకు ముందు డాక్టర్ శ్రీనివాస్ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం వారి పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా, బాల్కనీలో డాక్టర్ శ్రీనివాస్ ఉరివేసుకుని కనిపించారు. భయబ్రాంతులకు గురైన ఆమె వెంటనో కేకలు వేస్తూ చుట్టు పక్కల వారిని పిలిచింది. అనంతరం పోలీసులకు కూడా సమాచారం అందించారు. డాక్టర్ శ్రీనివాస్ విజయవాడ ఇటీవల భారీ స్దాయిలో ఆస్పత్రి పెట్టారు.ఇందు కోసం భారీగా అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు.అందుకు తగినట్లుగా ఆదాయం లేకపోవడంతో ఆస్పత్రి అమ్మేసారు.ఇంకా అప్పులు,ఇతరి ఇబ్బందులు ఉండటంతో ఆయన కుటుంబం అంతటిని హతమార్చి,తాను ఆత్మహత్య చేసుకున్నారు.అయితే ఈ కేసుపై పోలీసులు అనుమానస్పద మృతుల పరిధిలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జమ్మూలోని రాంబస్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం వల్ల మంగళవారం జమ్మూ-శ్రీనగర్ జాయతీయ రహదారిని మూసివేడయంతో బస్టాండ్‌లోనే ఉండిపోయిన ప్రయాణికులు

## నేటి నుంచి 3రోజులు వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

>> గ్రామ వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వడం వలన వారిని పంపిణీకి దూరంగా పెట్టాలని న్యాయస్దానాన్ని ఆశ్రయించారు.ఎన్నిల సంఘానికి ఫిర్యాదు చేసారు.దీంతో గ్రామవాలంటీర్లుకు సచివాలయాల వద్ద పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారు.చివరి క్షణంలో ఇంటి వద్దకు గ్రామ సచివాలయ సిబ్బందిని ఇంటికి పంపించి పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయంచారు,ఈ క్రమంలో 34 మంది వృద్దులు పెన్షన్లు తీసుకునేందుకు సచివాలయాలకు వస్తూ మరణించినట్లు కథనాలు వచ్చాయి.దాంతో ఈ నెల పెన్షనులకు ఖాతాలు ఉన్నవారికి డీబీటీ ద్వారా, లేని వారికి ఇంటి వద్ద అందిస్తున్నారు.

# కత్తులతో తల్లీకూతుళ్ల పరస్పర దాడి

## కుమార్తె మృతి, తల్లికి తీవ్రగాయాలు

**బెంగళూరు, ఏప్రిల్ 30:** కర్ణాటకలోని బనశంకరి పోలీస్ పరిధిలోని శాస్త్రినగర్‌లో తల్లీకూతుళ్లమధ్యజరిగిన వివాదంలో ఒకరినొకరు కత్తులతో పొడుచుకోవడంతో కుమార్తె అక్కడికక్కడే చనిపోయింది. 60 ఏళ్ల మహిళ అమె 19 ఏళ్లకుమార్తె ఘర్షణపడి తీవ్రస్థాయికి వెళ్లారు. మృతురాలు సాహిత్య పియుసి పూర్తిచేసింది. ఇరువురుకత్తులు తీసుకుని ఒకరినొకరు పొడుచుకున్నట్లు స్థానికులు చెప్పారు. తల్లి కుమార్తెను మెడపైఊ మూడుసార్లు, పొట్టలోను పొడిస్తే కుమార్తె ఆమె తల్లిని నాలుగుసార్లు పొడిచింది. వీరిద్దరి ఘర్షణను తెలుసుకున్న ఇరుగుపొరుగు వారు ఇంట్లోకి వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. ఇద్దరూ కూడా విపరీతమైన రక్తస్రావం కావడంతో అచేతనంగా పడి ఉన్నారు. పోలీసులు ఇరువురినీ స్థానికాసుపత్రికి తరలించారు. కుమార్తె సాహిత్యను చనిపోయినతర్వాత ఆసుపత్రికి తెచ్చారని వైద్యులు నిర్ధారించారు. తల్లిపేరును వెల్లడించలేదు. ఆమెకు తీవ్ర గాయాలయ్యాయని చికిత్స జరుగుతున్నదని తెలిపారు. తల్లికోలుకున్న తర్వాత మాత్రమే ఈ కత్తిపోట్లకు కారణం తెలుస్తుందని ఆమె వాంగ్మూలం సేకరిస్తామని పోలీసులు తెలిపారు. కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
సప్తమి ఉ.5.46, అష్టమి తె.4.02,
శ్రవణం, రా.3.10
వర్జ్యం ఉ.7.59-9.31
దు.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వ్యాపార రంగాలలో అభి వృద్ధిని సాధిస్తారు. విదేశాలకు వెళ్ళాలన్న ఆలోచన చేస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యలను అధిగమించగలుగుతారు. ఉద్యోగం పట్ల అంకిత భావంతో మెలుగుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడ తాయి. ఆర్థిక పరిస్థితి మామూలు ఉంటుంది.

**కర్కాటకం :**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా. అధిగమించగలుగుతారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో పురోగతిని సాధిస్తారు. మీలోని నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**తుల :** సామాజికంగా ఉన్నత స్థానం లోని వారితో పరిచయాలు ఏర్పడ తాయి. దైవ సందర్శనం చేస్తారు.

**వృశ్చికం:** వ్యాపారస్తులు రహస్య కార్యాచరణను రూపొందించు కుంటారు. పనిభారం పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘసేవా కార్యక్రమా లలో పాల్గొంటారు. భాగస్వామితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు పరి ష్కరించు కుంటారు.

**మకరం :** దూరప్రాంతం నుండి అను కూలమైన సమాచారాన్ని అందు కుంటారు. ఒక అవకాశాన్ని వదులు కుంటారు.

**కుంభం :** ఆత్మీయ వర్గం పురోగతి బాగుంది. పొదుపు ప్రయత్నాలు ఆచరణలో కొంతవరకు అవుతుంది.

**మీనం :** ఉద్యోగస్తులకు బదిలీల సూచన. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జనాన్ని మేల్కొలిపిన మహనీయుడు శ్రీశ్రీ: చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సాటి మనిషి కష్టాన్ని దోచుకునే దోపిడీదారులు, ప్రజల స్వేచ్ఛను హరించే నియంతలులేని శాంతియుత సమసమాజాన్ని సృష్టించుకోటానికి పోరాడక తప్పదంటూ జనాన్ని మేల్కొలిపిన మహామనిషి శ్రీశ్రీ అని కొనియాడారు.. అక్షర ఆయుధాలను అందించిన మహానుభావుడు శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆ మహాకవి సాహితీ సేవలను, సామాజిక స్ఫూర్తిని స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు.

## సునీత, బిటెక్ రవిల వ్యాజ్యాల నుంచి తప్పకున్న హైకోర్టు మరో ధర్మాసనం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు(పీడీజె) ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె నర్రెడ్డిడ సునీత, పులివెందుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి దాఖలు చేసిన వ్యాజ్యాల దాఖలు చేసిన వ్యాజ్యాలపై విచారణ నుంచి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ జె.సుమతిలతో కూడిన ధర్మాసనం తప్పుకుంది. మరో బెంచ్ ముందుకు విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ వ్యాజ్యాల విచారణ నుంచి ఇప్పటికే జస్టిస్ ఏవీ శేషసాయి నేతృత్వంలోని ధర్మాసనం తప్పుకుంది. వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని,

న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న ఏ కేసుల గురించి మాట్లాడొద్దంటూ కడప హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో తరచు సందర్భంగా వివేకానంద రెడ్డి హత్య కేసులో అంశాలను సునీత, బిటెక్ రవి, మరి కొంత మంది ప్రస్తావించడాన్ని తప్పుపడుతూ కడప కోర్టులో పిటిషన్ దాఖలైంది.

## నా బిసిలు .. అంటూనే దాడులా?

**- జగన్ పాలనలో అరాచకాలు**

**- బిసి సంక్షేమ సంఘం ఆగ్రహం**



మీడియాతో కుమ్మర క్రాంతి కుమార్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒక నియంత పాలన సాగుతోందని అనటానికి పుంగనూరులో రామచంద్రయ్య యాదవ్‌పై జరిగిన దాడి సంఘటన ప్రత్యక్ష నిదర్శనమని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరక్రాంతి కుమార్ ధ్వజమెత్తారు. మంగళవారం గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ అరాచక పాలనను అంతం చేయటానికి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమికి తమ సంఘం మద్దతు తెలుపు తోందని అన్నారు. రామచంద్రయ్య యాదవ్‌పై పుంగనూరునియోజకవర్గంలో పలుమార్లు దాడులు జరిగాయని ఎన్నికల కమిషన్ ఈ అంశంపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఎవరు ఏ ఉద్యమంచేపట్టినా, ప్రభుత్వం వారిని అణగదొక్కటమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటిమాటికీ జగన్‌రెడ్డి నా బీసీలు..అంటూనే వారిపై దాడులు జరుగుతున్నా సిఎం ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వైఎస్సార్సీ ఫ్యాక్షనిజంతో పల్నాడులో హత్యలు జరిగిన సంఘటనలు న్నాయని తెలిపారు.. ప్రజాస్వామ్యంలో అరాచకాలను నిలదీసిన ప్రతిఒక్కరిపై హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని

## తిరుపతి ఐఐటి, ఐసర్‌లో జర్మన్ ఇన్‌స్టిట్యూట్‌ల భాగస్వామ్యం



సమావేశంలో పాల్గొన్న భారత్ జర్మనీ బృందాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రాలలో వెలసిన ఐఐటి,ఐసర్ విద్యాసంస్థలతో జర్మన్ ఇన్‌స్టిట్యూట్‌ల మధ్య భావిభాగస్వామ్యానికి మంగళవారం పునాది పడింది. ఇది మెరుగైన విద్యాసంబంధ సహకారాన్ని పెంపొందించటానికి పునాది వేస్తుందని వక్తలు వివరించారు. రెండు దేశాల మధ్య విద్యాసంబంధ ప్రకృతి దృశ్యాన్నిను సంపన్నం చేసే అకడమిక్ అన్వేషణలు మరియు క్రాస్ కల్చరల్ ఎక్స్చేంజీల కొత్త శకాన్ని తెలియజేసిందని వివరించారు.

**మద్రాసు ఐఐటి స్థాపనలో జర్మనీ సహకారం కీలకం:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలో తిరుపతి ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను కేంద్రం ఏర్పాటు చేసిందని ఐఐటి డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ వివరించారు. ఐదేళ్ళ కాలంలో తిరుపతి ఐఐటి ఎన్నో సంచలనాలు సృష్టించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిల వరుసలో తిరుపతి చేరనున్నట్లు వివరించారు. జర్మని భారత్ దేశం మధ్య బలమైన సహకారానికి అవకాశాలున్నాయని వివరించారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలను గుర్తు చేస్తూ మద్రాసులో ఐఐటిని స్థాపించటంలో జర్మని నుంచి లభించిన సహకారాన్ని సభకు సత్యనారాయణ వివరించారు. మాగ్డే బర్గ్‌లో ఇంటెల్ యొక్క 'సిలికాన్ ఇంజెక్షన్' స్థాపన కారణంగా రెండు దేశాల విద్యార్థులు మరియు పరిశోధకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు దేశాల అవసరాలను పరిష్కరించే క్లిష్టమైన,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పని చేయాలని ఆయన తన అభిప్రాయంగా వివరించారు.

**జర్మని ప్రతినిధులకు ఘనస్వాగతం:** సినర్జిని జరుపుకోవటానికి ప్రముఖ జర్మన్‌ఇన్‌స్టిట్యూట్‌ల నుంచి వచ్చిన విశిష్ట ప్రతినిధుల బృందానికి తిరుపతి ఐఐటి ప్రతినిధి వర్గం ఘనస్వాగతం పలికింది. తిరుపతి ఐఐటి,ఐసర్ కు చెందిన రెక్టార్ ప్రొఫేసర్ డాక్టర్ ఇంగ్, జెన్స్ స్ట్రాకేల్‌జన్, అలాగే హైడెల్ బర్గ్ యూనివర్శిటి,యూనివర్శిటి ఆఫ్ కోలోన్,,ఫ్రియూనివర్శిటి బెర్లిన్‌కు చెందిన ప్రతిష్టాత్మక జర్మన్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు,పరిశ్రమ-విద్యాసంస్థల ద్వారా ద్వైపాక్షిక విద్యా మరియు ఆర్అండ్‌డి సహకారాన్ని పెంపొందించటానికి ఇండో జర్మన్ సైన్స్అండ్ టెక్నాలజి కో ఆపరేషన్ చొరవలో భాగంగా బెర్లిన్‌లోని భారత రాయబారి కార్యలయం ఈ పర్యటనను సమన్వయం చేసినట్లు ప్రతినిధుల బృందం వివరించింది. ఈ సమావేశానికి ఆరయబారి హరిష్ పర్వతనేని సారథ్యం వహించారు. ఆయనతో పాటు సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ రామానుజబెనర్జి ఉన్నారు. వారు తిరుపతి ఐఐటికి వచ్చిన సందర్భంగా వారికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ సారథ్యంలో ఘనస్వాగతం పలికారు.

**సహకారాలపై ఉన్నత స్థాయి చర్చలు:** జర్మని ప్రతినిధి బృందం తిరుపతి ఐఐటికి వచ్చిన సందర్భంగా రెండు దేశాల మధ్య పలు విద్యా సంబంధమైన చర్చలు జరిగాయి. పోజిషినింగ్ అండ్ ప్రెసిషన్ టెక్నాలజీపై టెక్నాలజీ ఇన్నొవేషన్‌హబ్ మరియు ఆధునాతన తయారి మరియు ఇవి టెక్నాలజీపై విప్రో-సీమెన్స్ ఐఐటితిరుపతి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల విస్తృత పర్యటనలతో ఈ ప్రయాణం ప్రారంభం అయ్యింది. విద్యార్థుల చైతన్యం, ఉమ్మడి పరిశోధన ప్రయత్నాలు,డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు మరియు ఫ్యాకల్టీ ఎక్స్చేంజీలు వంటి అంశాలతో కూడిన వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించటానికి రెండు ప్రతినిధి బృందాల సభ్యులు విస్తృతస్థాయిలో చర్చించుకున్నారు. సెమికండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ ఎస్‌టిఇఎం మరియు సోషల్ సైన్స్‌తో సహ రెండు దేశాలకు వ్యూహాత్మక ప్రాముఖ్యత కల్గిన ఫోకస్ ప్రాంతాలు చర్చల్లో భాగంగా ఉన్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ తిరుపతి ఐఐటి, ఐసర్ సందర్శనకు వచ్చిన బృందానికిఅత్యద్భుతంగా

స్వాగతించి విజయవంతం చేయటంలో సమగ్ర పాత్ర పోషించిన వారి సహకారానికి అభినందించారు.

## మంగళగిరిని గోల్డెన్‌హబ్‌గా తయారుచేస్తాం

**- చేనేత, స్వర్ణకారులను ఆదుకుంటాం, ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రోత్సాహకాలు అందిస్తాం: నారా బ్రాహ్మణి**



**మంగళగిరి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** 2014-2019మధ్య చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్ళే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని,గడిచిన ఐదేళ్ళుగా వ్యాపారాల్లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేనేత వ్యాపారులు,స్వర్ణకారులు నారా బ్రాహ్మణీ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి మంగళగిరిలోని పలు కాలనీల్లో పర్యటించారు.షరాఫ్‌బజార్‌లో బంగారుషాపులు,ఆభరణాల తయారీ యూనిట్‌ను పరిశీలించారు.వ్యాపారాలు సాగుతున్న తీరు,బంగారం తయారీ విధానం గురించి షాపుల యజమానులను అడిగి తెలుసుకున్నారు.ఓ జ్యూయలరీ షాపులో స్వయంగా జుమ్కీలు కొనుగోలు చేశారు.లోకేష్‌ను గెలిపించడం ద్వారా మంగళగిరిని గోల్డెన్‌హబ్‌గా తయారు చేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.

**- చేనేతకు కేరాఫ్ మంగళగిరి :** మంగళగిరిలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారని బ్రాహ్మణీ అన్నారు.పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయంగా పరిశీలించారు.అనంతరం మంగళగిరి పట్టుచీరలను కొనుగోలు చేశారు.ఎన్నికల తర్వాత లోకేష్‌తో కలసి మంగళగిరిలో పర్యటిస్తామని చెప్పారు.

**- పచ్చళ్ల తయారీ కేంద్ర పరిశీలన:** మంగళగిరి పట్టణంలో విజయ పచ్చళ్ళ తయారీ కేంద్రాన్ని నారా బ్రాహ్మణీ పరిశీలించారు.వర్కర్లతో కలసి ఆవకాయ పచ్చడిని కలిపారు.నిర్వాహకులు తయారు చేసిన కొత్త అవకాడ పచ్చడిని రుచి చూశారు.పచ్చడి తింటుంటే చిన్నప్పుడు అమ్మపెట్టిన ఆవకాయ గుర్తొస్తుందన్నారు.చిరు వ్యాపారులు తమ కాళ్ళపై తాము నిలబడి ఉపాది పొందేలా అన్ని రకాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని చెప్పారు.అనంతరం చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు.చెరకురసం తాగారు,తనకు సొంతిల్లు లేదని,లోకేష్ కి చెప్పి ఇప్పించాలని ఆ మహిళా కోరగా,తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణీ భరోసా ఇచ్చారు.

## మహిళా మండలి వైఎస్సార్‌కు కంచుకోట

**ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి**

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్తంభాలు వలె నిలబెడుతున్న మహిళా మండలి పార్టీకి విజయసారధులని రాజంపేట వైఎస్సార్ పార్టీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అవ్వాతాతలకు ఒకటో తేదీన పెన్షన్ అందకుండా తమ అనుచర గ్రహాన్ని రెచ్చ కొట్టి మోసం చేశారు. అదేవిధంగా మోసకారి చంద్రబాబును నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే అని ఎంపీ అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న సన్న, చిన్న కారు రైతులు నవ్వుతూ బ్రతకాలన్నా హంద్రీనీవా కాలువను పూర్తిచేసి అడవిపల్లె ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో ఉన్న చెరువులను నీటితో నింపి ప్రభుత్వ ఫలాలను అందిస్తేనే రైతులు సంతోషంగా ఉంటారని, వారి సంతోషం కోసం ఎన్నికలు పూర్తైన అనంతరం మొట్టమొదటిగా హంద్రీ నీవా కాలువలను పూర్తిచేసి పేదల ముఖాలలో వెలుగులు నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కషిచేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా వద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందించాలంటే మరోసారి వై ఎస్సార్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి , మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్ వైఎస్సా ర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### వేంకటేశ్వరస్వామి అనుగ్రహంతోనే 'గోవిందకోటి'

**- పదిలక్షలసార్లు రాసిన తొలి భక్తురాలు కీర్తన**



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో బాటు తమ పెద్దలు, ఊరివాళ్ళు చిన్నతనంలో రామకోటి రాయడం స్ఫూర్తిగా తీసుకుని "గోవిందకోటి" రాశానని విద్యార్థిని కీర్తన విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ కల్పించిన ఈ గోవిందకోటిరాసే అవకాశం తనకు కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. 2023వ సంవత్సరంలో నవరాత్రుల నుండి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గోవిందకోటి భక్తిశ్రద్ధలతో రాయడం ప్రారంభించినట్లు చెప్పారు. చిన్నతనం నుండే శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు ఉన్నాయని, స్వామివారి అనుగ్రహంతోనే తాను తక్కువ సమయంలో 10లక్షల మార్లు గోవిందకోటి రాయగలిగానన్నారు. గోవిందకోటి రాస్తున్న సమయంలో తాను సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఉన్న అనుభూతి కలిగిందని తెలిపారు. టిటిడి చేపట్టిన గోవిందకోటిని మొట్టమొదటి సారిగా బెంగుళూరుకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కీర్తన 10,01,116 సార్లు రాసింది. విద్యార్థులు,చిన్నపిల్లలు, యువతీయువకులలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు గోవిందకోటి రాసే బృహత్తర కార్యక్రమాన్ని టిటిడి కల్పించడం, 10లక్షలురాసిన వారికి మాత్రమే బ్రేక్ దర్శనం, కోటిసార్లు రాసిన వారికి వారి కుటుంబంతో శ్రీవారి బ్రేక్ దర్శనం కల్పించాలని సంకల్పించిన విషయం విదితమే. కీర్తన 10లక్షలు సార్లు రాయడంతో ఆమె మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని రాసిన గోవిందకోటిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ శ్రీహరికి అందజేసింది. దీంతో ఆమెకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించి స్వామివారి దర్శనం చేయించారు.

### మేనెల 3నుండి భాష్యకార్ల ఉత్సవం



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజులు జన్మించిన వైశాఖమాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మేనెల 12వతేదీ భాష్యకార్ల సాత్తుమొర తిరుమలలో నిర్వహిస్తారు. మేనెల 3వతేదీ నుండి 21వరకు భాష్యకార్ల ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవం సందర్భంగా 19రోజులపాటు ఉభయం సమర్పణ జరగనుంది. భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరోతిరుచ్చిపై ఆలయ వీధుల్లో ఊరేగిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షణ చేస్తారు. 19రోజులు రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలో భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు. ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు చేపడతారు.

### శ్రీవారిని దర్శించుకున్న ఉషావెంకయ్య



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని మంగళవారం ఉదయం మాజీ ఉప రాష్ట్రపతి సతీమణి ఉషావెంకయ్యనాయుడు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకున్న ఆమెకు టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చంద్రబాబు, ఆయన అనుచరుల కారణంగానే పెన్షనర్లకు అవస్థలు

**- కూటమి మేనిఫెస్టోతో ప్రజలను చంద్రబాబు, పవన్ దగా చేయాలని చూస్తున్నారు**

**వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి**

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు, ఆయన అనుచరుల కారణంగానే పెన్షనర్లకు ఈ అవస్థలు అని వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రాయకృష్ణా రెడ్డి ఆరోపించారు. పలు అమలుగాని వాగ్దానాలతో కూడిన మేనిఫెస్టోతో మరో సారి చంద్రబాబు. పవన్ కల్యాణ్‌లు ప్రజలను దగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కొత్త పేర్లుపెట్టి ఓటర్లు ఆకట్టుకోవాలని ఆరాటపడుతున్నారన్నారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఇస్తున్న పెన్షన్ విధానానికి చంద్రబాబు అండ్ టీం అడ్డుతగలడంపై ఫైర్ అయ్యారు. 2014-2019 మధ్య ఏం జరిగిందనేది ప్రజలు మరిచిపోలేదని చంద్రబాబు పాలనను గుర్తు చేశారు. పెన్షనర్ల ఉసురు చంద్రబాబుకు తప్పదని హెచ్చరించారు. అధికారులపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షనర్లకు డబ్బులు అందకూడదనే చంద్రబాబు కుట్ర చేశారని ఆరోపించారు. సీఎం జగన్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు నానా హైరానా పడ్డారని తెలిపారు. వాలంటార్ల సేవలను అడ్డుకుంది చంద్రబాబే అని ధ్వజమెత్తారు. తన పాలనలో ఏనాడు పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు పెట్టే అలవాటు చంద్రబాబు, పవన్కు మాత్రమే ఉందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కూటమి డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. సీఎం జగన్ చుక్కల భూముల సమస్యను పరిష్కరించారని చెప్పారు సజ్జల రామకృష్ణా రెడ్డి, ప్రభుత్వం మీద



వ్యవస్థల మీద చంద్రబాబు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బ్లూ కలర్ ఎక్కడ కనిపించినా చంద్రబాబుకు పీడకలలు వస్తాయని చురకలు అంటించారు. చంద్రబాబు బాధ్యత కల్గిన వ్యక్తిగా వ్యవహరించడం లేదన్నారు. ఈ దేశంలో ఉండే అర్హతను చంద్రబాబు కోల్పోయారన్నారు. గతంలో పెన్షన్ల పంపిణీ ఆపేందుకు చేసిందంతా చేసి ఇప్పుడు ఏం తెలియనట్లు సీఎం జగన్ పై అధికారులపై దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు.

## సంక్షేమ పథకాల అమలు జగన్‌తోనే సాధ్యం

**సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి**



**వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా, లబ్ధి పొందేలా సంక్షేమ పథకాల అమలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి, శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డితో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. మరోపక్క శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మైనింగ్ డైరెక్టరు సల్మా, షాదీఖానా ఛైర్మన్ షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్, ఎంపీటీసీ భారతి, కోఆప్షన్ సభ్యులు హసానయ్య, మాజీ ఉప సర్పంచి మునీర్, కార్యకర్తలు చాను, షామీర్‌బాషా, జిలాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## హుండీల ద్వారా దుర్గమ్మకు రు.1 కోటి 91లక్షలు కానుకలు



జార్ఖండ్ కళాకారుల నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన హుండి లెక్కింపుల్లో భక్తులు దుర్గమ్మకు కానుకలుగా రు.1,91,27,261లు లభించాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 370 గ్రాములు, వెండి 3కెజిల 850 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 516 డాలర్లు, ఒమన్ 100 బైసా, యుకె 20 పౌండ్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్లు, ఆస్ట్రేలియా 100 డాలర్లు, 5 యూరోలు, సింగపూర్ 2 డాలర్లు, యుఎఇ 25 దిర్హమ్స్, కువైట్ 1 దినార్, కతార్ 24 రియాల్స్, కొరియా 1000 వాన్‌లు, ఈ లెక్కింపుల్లో భక్తులుసమర్పించారన్నారు. ఈ హుండీ ద్వారా రు.44,831లు లభించాయని ఇఒ తెలిపారు. దుర్గమ్మను తమ నృత్య కౌశలంతో ఆరాధించిన జార్ఖండ్ కళాకారుల ప్రతిభ వీక్షకులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన శ్రీ శారద నృత్య కళాపీఠం వారి ఆధ్వర్యంలో జార్ఖండ్‌కు చెందిన ప్రముఖ నృత్యకారుడు తరిత్ సర్కార్ ప్రదర్శించిన కథక్ నృత్యం, పశ్చిమబెంగాల్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు హేమంత్ విశ్వకర్మ ప్రదర్శించిన మణిపురి నృత్యమువీక్షకులను అబ్బురపరచింది. శ్రీ శారదా నృత్యపీఠంకు చెందిన పిల్లలు భరతనాట్యంతో అలరించారు.

## ఎస్ఇబి ఆధ్వర్యంలో కలకడ మండలంలో కేసులు నమోదు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కలకడ మండలంలో పీలేరు ఎస్ఈబీ వారికి అందిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం కలకడ మండలం ముడియంవారిపల్లె వద్ద తనికీ చేస్తుండగా సైఫుల్లా వద్ద 40 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. అలాగే కదిరాయ చెరువు వద్ద తనిఖీచేస్తుండగా సుధాకర్ వద్ద 30 డ్యూటీపెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఈబీ సీఐ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద, గిరిబాబు, సుధాకర్, సురేష్, రమేష్, జయభాను, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## జగన్ మేనిఫెస్టో గాలిలో మంత్రం .. ఉమ్మడి మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి : ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** సిఎం జగన్ మేనిఫెస్టో గాలిలో మంత్రం వేసినట్లు వేశారని, అదే ఎన్డీయే మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి కలుగుతుందని ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్, బిజెపి ముఖ్యనేత సిద్ధార్థసింగ్‌లు విడుదల చేసిన సూపర్‌సిక్స్,షణ్ముఖ వ్యూహం పథకాలను ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేస్తామన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోకు అన్ని రైతులు, యువత, మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. మహాశక్తి పథకం, మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు ఉచితంగా చేస్తామన్నారు. అలాగే తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి పిల్లాడికి ఏటా 15వేలు అందిస్తామన్నారు. సిఎం జగన్ పథకాల్లో కోత విధించారన్నారు. రైతులకు ఏటా అన్నదాత కింద ఇరవై వేలసాయం, యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. అలాగే జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయినీరు అందిస్తామన్నారు. అలాగే ఏటా మెగా డిఎస్సీ, జనవరిలో జాబ్ కేలండర్లు విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. బిసిలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 33శాతానికి పెంచడం జరుగు తుందన్నారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందన్నారు. నా బిసి, నా ఎస్సీలు, నా మైనార్టీలు అనే సిఎం జగన్ బిసిలకు న్యాయం చేయలేదన్నారు. బిసిలకు గతంలో తెదేపా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు రద్దు చేశారన్నారు. మరలా ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయడంతో పాటు బిసిలకు ఆదరణ పథకం పునరుద్ధరించడం జరుగుతుందన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

వార్త

ఇతరుల తప్పులు కార్ల హెడ్‌లైట్ వంటివి. మీ తప్పుల కంటే కూడా అవి చాలా ఎక్కువగా తళతళమని మెరుస్తుంటాయి.

-హెచ్. కోచెన్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?

మానవ జాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమే కానీ, పోరాటం లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాలు దేశవ్యాప్తంగా ఎన్నో కోట్ల కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయి. మరెన్నో లక్షల కుటుంబాలు శిథిలమైపోతున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా నియంత్రించేందుకు ప్రయత్నాలు చేయడం లేదు. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంత కాలం దగా చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు వేదించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు, నేతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి, వారి బాగోగులను పట్టించుకొని మాట నిలబెట్టుకున్నవారు, ప్రజల ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారు. మద్యం విషయంలో ఆదాయం పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న మద్యం ప్రధానంగా చీప్ లిక్కర్‌ను పరిశీలిస్తే వైద్యరంగ నిపుణులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చీప్ లిక్కర్‌తో ఎందరో ప్రాణాలు పోతున్నాయి. మద్యం సరే, సారాను నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లో చూసినా ఈ నిషేధం ఏ మాత్రం అమలు అవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమో కానీ, సారా దొరకని గ్రామం లేదు. నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ సారా అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోలేకనే చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోకానీ, పొరుగునున్న రాష్ట్రాల్లో కానీ అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురవుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడిన వారిలో అధికశాతం మద్యంమత్తులో ఉన్నవారేనని పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటన్నింటిని విస్మరించి ప్రజాక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటున్న నేతలే మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాదికి దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకుపైగా వస్తుందని అంచనా వేస్తున్నారు. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసం పెంచిపోషిస్తున్న పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటి కంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింప చేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. పొగ తాగేవారే కాదు వారు తాగి వదిలిన పొగను పీల్చి చుట్టుపక్కల ఉన్న వారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీ సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీ అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగతాగడం ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్న మాట వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిపుత్రులకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దేశంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు. అందుకే అది ఆచరణ కావడం లేదు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అక్రమ నిర్మాణాలను ఆపాలి

తెలంగాణ రాష్ట్రంలో చెరువులు, కుంటలలో అక్రమ నిర్మాణాలు ఆపాలి అని హైకోర్టుతో చెప్పించుకునే పరిస్థితి రావడం వివరించాల్సిన విషయమే. అంతేకాదు కాకతీయులు తెలంగాణకు ఇచ్చిన అరుదు అయిన అమూల్యమైన సంపద చెరువులు, కుంటలు. ఈ చెరువులు కుంటల ద్వారా దాదాపు 150 నుండి200 టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉన్నదని ప్రభుత్వ లెక్కలు చెపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంత ఉదాసీనంగా వ్యవహరించడం మంచిది కాదు. మళ్లీ వర్షాకాలం రాగానే అక్రమ కట్టడాలు అన్ని చెరువులు, కుంటలుగా మారిపోతాయి. అంతేకాదు పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### పిల్లల్లో పఠనాసక్తిని పెంచాలి

ఇటీవల ప్రభుత్వ విద్యాశాఖ కొన్ని తరగతుల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిందని సెలవుల్లో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఆలోచించారు. అయితే కొన్ని ఏళ్ల నుండి పిల్లలకు వేసవి సెలవులు ఆలోచించి ముందు జాగ్రత్తగాపెట్టారు. ఆ ఎండతాకిడికి పెద్దవారేబయటకు పోవడానికి భయపడుతున్నారు. పిల్లలను బయటకు పంపకుండా ఇంటివద్దనే వారి జిజ్ఞాసను పెంచే కార్యక్రమాలు జరపాలి. వ్యాకరణం, బాలసాహిత్యం, సైన్స్ ప్రయోగాలు నేర్పించాలి. క్రమశిక్షణ అలవాటు చేయాలి. విద్యాభివృద్ధిలో మెరుగుదల దశలవారీగా తల్లిదండ్రులు కృషి చేయాలి. చదువు మీద దీక్ష పెరిగేలా చూడాలి.

-బొల్లోజు మేఘూనాథము, విశాఖపట్నం

### పగటి కలలు

ఆగిన కారు ఇక ముందుకి కదలదని అందులో కూర్చుని తామెక్కడకీ వెళ్లలేమని భావించిన తాజాగా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే, ఎంపిలు, మాజీలు, ఛోటామోటా నాయకులు కారు దిగి వెళ్లిపోయారు. వారిలో కొందరుచేయి అందుకున్నారు. మరికొందరు పువ్వుని పట్టుకుని దాని పరిమళాన్ని ఆస్వాదిస్తున్నారు. వీరిలానే ఇంకా చాలామంది కారు దిగి చెయ్యి అందుకోవడానికి పువుపరిమళం ఆస్వాదించడానికి రెడీగా ఉన్నారు. ఈ కారణంతో కారులో ప్రయాణించే వారి సంఖ్య తగ్గుతోంది. చివరికి కూర్చునే వారు ఒక్కరు కూడా లేక కారు ఖాళీ అయినా ఆశ్చర్యం లేదు.

-మిథునం, హైదరాబాద్

### ఇంటివద్దనే పింఛన్లు అందించాలి

లబ్ధిదారులకు సామాజికపింఛన్లు బ్యాంకుల్లో జమచేస్తామనడం పండుటాకులను ఇబ్బందులకు గురిచేసేదిగా ఉంది. పల్లెల్లో బ్యాంకులుండవు. పింఛను పొందాలంటే కిలోమీటర్ల దూరం పయనించాలి. మానసిక వ్యథతోపాటు ఖర్చుతో కూడుకున్నది. ఎండలు, వడగాడ్పులతో యువకులే బయటకురాలేని పరిస్థితి. నెలమొదట్లో ప్రభుత్వ అసంఘటిత రంగసంస్థల, ఇతర ఉద్యోగులజీతాలు, ప్రభుత్వ పెన్షనర్లతో బ్యాంకులన్నీరద్దీగా ఉంటాయి. వయోభారం, పూటలకొద్దీ ఎదురుచూడగల ఓపికలేకపోవడం, వేలిముద్రల వారికి ఎటిఎం కార్డులు లేకపోవడం, అమాయకత్వం మూలంగా కొందరి సొమ్ము చోరికి గురయ్యే ప్రమాదముంది. వలంటరీ వ్యవస్థ లేని రాష్ట్రాల్లో కూడా సక్రమంగా పింఛన్లు చెల్లిస్తున్న సంగతి గమనంలోకి తీసుకోవాలి. ప్రతి గ్రామంలోసచివాలయ ఉద్యోగులు ఉన్నందున వారితోనే పింఛన్ల పంపిణీ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఎన్నికల వాగ్దానాలు

ఎన్నికల రాజకీయాల్లో ఉచితపథకాలు ఒక అంతర్భాగమైపోయాయి. తాయిలాలు ఇస్తామని రాజకీయ నాయకులు హామీలు గుప్పిస్తూ, రాష్ట్రాలను అప్పుల ఊబిలో నెట్టేస్తున్నారు. ప్రజలు కూడా తాయిలాలకు అలవాటైపోయి, నాయకులను గుడ్డిగా నమ్ముతున్నారు. దేశభవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఉచిత పథకాల స్థానంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అదుపులో ఉంచగలిగితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. తాయిలాల స్థానంలో గ్యాస్ ధరలు, పెట్రో ధరలు, నిత్యావసర ధరలు తగ్గిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుంది. ప్రభుత్వాల దగ్గర నిధులుంటే ఉచిత పథకాలు అమలు చేయవచ్చు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అనుమతి లేని ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి

తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరంలో మండల కేంద్రాలలో విద్యాశాఖ అనుమతి లేకుండా నడుస్తున్న ట్యుటోరియల్స్ ను రద్దుచేయాలి. నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలి. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. నిర్వాహకులు కనీసం ఉపాధ్యాయశిక్షణ కూడా లేకుండా ట్యుటోరియల్స్ నడిపిస్తున్నారు. ఫీజుల కోసంకనీస వసతుల్లేకుండాతమ సొంతఇంటిలో విద్యాసంస్థలను నడిపిస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కార్మికవర్గ ఐక్యతే 'మే డే' కర్తవ్యం

*వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వరంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత,సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం.*

**జి.కిషోర్ కుమార్**

అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా 20గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8గం.ల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరకంగా శ్రామిక వర్గం చర్యలకు పూనుకొన్నాయి. 8గంటల పనిదినం కోసం 1886మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మిక వర్గం పిలుపు నిచ్చింది. మే 3వ తేదీన 'మేకారి మక్ హార్వేస్టర్ వర్క్' వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడిక్కడే మరణించారు. ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన 'హేమార్కెట్ స్క్వేర్'లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్ది సేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్దఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కులకోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడిదారీ వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది. అనంతరం జరిగిన బూటకపు విచారణలో 'హేమార్కెట్ స్క్వేర్'లో ప్రసంగించిన కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్క్వాట్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం కార్మిక నాయకులు స్పైస్ కార్మికవర్గ చైతన్యాన్ని గూర్చిహెచ్చరిస్తూ 'మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీనస్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కానిఅక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతరజ్వాల. దీనిని మీరుఆపలేరు' అని స్పైస్ పేర్కొన్నారు. 1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889జులైలో 2వ అంతర్జాతీయ కార్మిక సంస్థ, 1890 మే'1'తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా 'మేడే' పాటించాలని పిలుపు నిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వేకార్మికులు8గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రండ్ ప్రభుత్వం 'మేడే'ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు, ఐఎమ్‌ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మిక చట్టాలలో మార్పులు విఆర్‌ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల, ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధరకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహారణ వంటిఅంశాలు కార్మిక వర్గాన్ని తీవ్రపోరాటాలవైపు నెట్టుతున్నాయి. లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్పుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవి గాను ఉండి కార్మికవర్గ భవిష్యత్తును




సవాలుచేస్తున్నవి. దేశ కార్మికవర్గంలో 60%గాఉన్న వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పులపేరుతో ప్రభుత్వం పెద్దఎత్తున రైతులప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమంచింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల వ్యవసాయ రంగం దయనీయ పరిస్థితులను దేశప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగంఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ కార్మికవర్గంలో అధికశాతంగా వున్న అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించటం వలన దేశీయ పరిశ్రమ దివాలాతీస్తోంది. చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి. అన్ని రకాల సీలిం గులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసు కురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక పక్క ప్రభుత్వం పిఎఫ్‌పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతనపెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాల పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మికవ్యతిరేక నిర్ణయాలను, సవాళ్లను ఎదుర్కొనే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖులవటం నేటి మన 'మేడే'ప్రధాన కర్తవ్యం. ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్‌ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. కార్మిక చట్టాలనులేబర్ కోడ్‌లుగా మార్పుచేయటంతోపాటు వాటినిదేశవ్యాప్తంగా అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో 'హైర్ అండ్ ఫైర్', కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యాటకులకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయపరిస్థితికి దేశం దిగజారింది. ప్రణాళిక సంఘాన్ని రద్దు చేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్లరద్దు, జిఎస్‌టి, న్యాయ వ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్‌ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి. దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతోపాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధతరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశసమైఖ్యత, సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం. ●

# ఉష్ణోగ్రత పెరుగుదలతో జనం ఉక్కిరిబిక్కిరి

**మోటె చిరంజీవి**

భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధరకాల జీవులు, అవి ఏర్పరుచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణంపై పనిచేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీకూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలా లోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. వేడి, పొడి కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా తీర ప్రాంత వరదలు, ఎడారి కారణంగా వాతావరణంలో మార్పులవల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరుచుగా సముద్రపు వేడి తరంగాలు, పీహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ద్రవీకరణ చెందడం, ఇవన్నీకూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజుల్లో మనదేశం తీవ్రమైన వడగాడ్పులతో ఇబ్బంది పడుతుందని, వాతావరణ మార్పులపై వాతావరణ శాఖ నివేదిక గత సంవత్సరం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారత దేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మే నెలలో అయితే ఎండలు తీవ్రస్థాయిలోకి చేరి వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే వడగాలులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి డిహైడ్రేషన్‌కులోనై, నీరసంగా, బలహీనంగా కనిపిస్తున్నారు.





1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాడ్పులు వీచాయని భారతపర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాడ్పుల తీవ్రత 15శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈవిధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వీటిప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాలరేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహారధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చినష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదలకోసం అనేకచర్యలుచేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి, రిఫ్రిజరేటర్లు వాడడం వల్ల మొబైల్‌లు వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై, ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. వేసవికాలంలో ఉష్ణతాపాన్ని, వడగాలులను అధిగమించాలంటే వాతావరణం చల్లగా ఉన్నప్పుడు మాత్రమే బయటికి వెళ్లాలి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు వెళ్లకూడదు. బయటికి వెళ్లేటప్పుడు గొడుగుపట్టుకొని మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలాంటప్పుడే వడగాలుల నుండి మనల్ని మనం రక్షించుకోగలం. నీటిని నాలుగు నుండి ఐదు లీటర్ల వరకు తాగాలి. ఎండతాకిడికి ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్‌ను సంప్రదించి పలు జాగ్రత్తలు పాటించాలి. ●

# కూటమిపై మైనారిటీ రిజర్వేషన్ల పోటు

**కైలసాని శివప్రసాద్**

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్ల అంశం గుదిబండగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారతీయ జనతాపార్టీ జాతీయ అగ్రనేతలైన ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్‌గోయల్ లాంటి వారు తాము మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఇటీవల పలు సందర్భాల్లో కుండబద్దలు కొట్టారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు దోచిపెట్టాలని చూస్తోందని ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలను, అప్పట్లో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్లను ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఉటంకించడం గమనార్హం. అదే విధంగా బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా, ఆంధ్రప్రదేశ్‌లో పీయూష్ గోయల్‌లు వ్యాఖ్యానించారు. ముస్లింలలో పేదవారుగా ఉన్న వారందరిని ఆదుకోవాలని, అటువంటి పేద ముస్లింలకు దేశ సంపదపై మొదటి హక్కు ఉంటుందని 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలు చేశారు. మన్మోహన్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యల తరువాత దేశంలో 2014, 2019లో పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మోడీతోపాటు ఏ ఇతర బిజెపి జాతీయ నాయకుడూ మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించిన దాఖలాలు లేవు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనేతలంతా మూకుమ్మడిగా పదిహేను సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రస్తావించడం పరిశీలిస్తే భారతీయ జనతాపార్టీ బలహీనపడిందనే అనుమానాలు ప్రజలలో తలెత్తుతున్నాయి. అదే సమయంలో బిజెపి మత రాజకీయాలకు మళ్లీ తెరదీసిందనే అనుమానాలు కూడా ప్రజలకు కలుగుతుండడం గమనార్హం. ఉత్తరాదిన మత రాజకీయాలకు ప్రాముఖ్యత ఉంటుందని గతంలో అనేక పర్యాయాలు రుజువు అయ్యాయి. కానీ దక్షిణాదిన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత రాజకీయాలకు తావులేదు అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుల రాజకీయాలకు పెట్టింది పేరు. అయినా మత రాజకీయాలకు పెద్దపీట వేసే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుంటుందంటే దానికి అనేక కారణాలు ఉన్నా




యి. భవిష్యత్తు రాజకీయ పరిణామాల దృష్ట్యా కేంద్రంలో అండ కొరకే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకుందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధిక భాగం కార్యకర్తలు, నాయకులలో బిజెపితో పొత్తు పెట్టుకోవడంపై అసంతృప్తిగా ఉన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవతీసుకుని వెంటపడి బిజెపితో పొత్తుపెట్టుకోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అసంతృప్తిని మనసులోనే పెట్టుకుని కుమిలిపోతున్నారు. బిజెపికి ఆరు పార్లమెంటు స్థానాలు కేటాయించడాన్ని కూడా టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. రాజధాని లేకుండా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలబడ్డ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా, రైల్వే జోన్ లాంటి అనేక ముఖ్యమైన విభజన హామీలు పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడాఅమలు చేయకపోవడం, 32 మంది ప్రాణాలు కోల్పోవడంతో వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడంలాంటి విషయాల వలన రాష్ట్ర ప్రజలలో బిజెపిపట్ల ఏర్పడిన వ్యతిరేకతే దానికి ప్రధాన కారణం. అదే సమయంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ముస్లింలవిషయంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరి తెలుగుదేశం పార్టీకి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థి పార్టీ అయిన వై.సి.పికి ఈ పరిణామం కలసివచ్చే అంశంగా మారింది. రాష్ట్రంలో ముస్లింలు పది శాతంపైగా ఉన్నారు. వారిలో అధికభాగం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీవైపుఉన్నారు. ముస్లింలను రాష్ట్రంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఓటు బ్యాంకుగా చెప్పవచ్చు. తెలుగుదేశం, జనసేన పార్టీలలో ముస్లింలు కొద్దిశాతం మాత్రమే ఉన్నారు. బిజెపి తాము అధికారంలోకివస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెపుతుండడంతో టిడిపి, జనసేన పార్టీలలో ప్రస్తుతం ఉన్నముస్లింలు కూడా కూటమికి ఓట్లు వేసే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా వైసిపిలోఉండి ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్న ముస్లింలు కూడా ప్రస్తుత పరిస్థితులలో ఆపార్టీ వదలి టిడిపికి వచ్చే అవకాశం లేదు. ప్రధాని నరేంద్రమోడీ మే 3,4 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి పలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించనున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం రిజర్వేషన్ల విషయం ప్రస్తావించినా, ప్రస్తావించకపోయినా కూటమికి ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదు. ఇప్పటికే కూటమికి ముస్లింల విషయంలో జరగాల్సిననష్టం జరిగిపోయింది. యస్.డి.ఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపికి దశ, దిశ నిర్దేశించే ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాల వ్యాఖ్యల ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తారని ముస్లిం ప్రజలలోకి బలంగా వెళ్లింది. ఈ సమస్యను తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు ఎలా అధిగమిస్తారో అంతుచిక్కని అంశం. ●

# బంగారం అమ్మి ఇల్లు కొంటే పన్నుల్లేవ్..

## అమల్లోకి వచ్చిన ఐటి చట్టంలో సవరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పూర్వీకులనుంచి వారసత్వంగా అందుకున్న బంగారు ఆభరణాలను అమ్మగా వచ్చిన లాభాలు దీర్ఘకాల మూలధన లాభాలేనని ఆదాయపు పన్ను అప్పిలేట్‌ట్రిబ్యునల్ స్పష్టంచేసింది. ఒక కేసులో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ఎఫ్‌ను ఉదహరిస్తూ అప్పిలేట్‌ట్రిబ్యునల్ బెంగళూరు బెంచ్ తీర్పు వెలువరించింది. ఈ సెక్షన్ కింద పన్ను మినహాయింపు కోరుతూ ఓ వ్యక్తి క్లెయిమ్ దాఖలు చేసుకోగా ఐటి సమీక్షాధికారి తిరస్కరించారు. దీనితో బాధితుడు అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు. దీనిపై బెంగళూరు బెంచ్ విచారణ జరిపింది. వారసత్వంగా అందుకున్న నగలను అమ్మి ఇంటిని కొనుగోలుచేస్తే ఆ నగల అమ్మకం ద్వారావచ్చిన మొత్తానికి దీర్ఘకాల మూలధన లాభాలకింద పన్నుమినహాయింపు వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఆదాయపు పన్ను చట్టం 1961 సెక్షన్ 54 ఎఫ్ ప్రకారం దీర్ఘకాల మూలధన ఆస్తులు షేర్లు, బాండ్లు, ఆభరణాలు, బంగారం అమ్మగా వచ్చిన ఆదాయానికి పన్ను మినహాయింపు వర్తిస్తుంది. అయితే వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇంటి కొనుగోలుకు వినియోగించకపోతే మాత్రమే ఈసెక్షన్ వర్తిస్తుంది. అదేవిధంగా పూర్వీకులనుంచి ఇంటినివారసత్వంగా పొందితే దానిని దీర్ఘకాల మూలధన ఆస్థిగా కూడా పరిగణించరు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సెక్షన్ 54 ఎఫ్ కింద ఈ మినహాయింపు వర్తిస్తుంది. దీర్ఘకాల ఆస్తుల విక్రయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇల్లుకొనుగోలుకు మాత్రమే వినియోగించాలి. ఒకవేళ పన్నుచెల్లింపు దారుడిపేరిట అప్పటికే మరొక ఇల్లు ఉంటే ఈ మినహాయింపు వర్తించదు. వారసత్వ నగలను అమ్మగా వచ్చినమొత్తం ఇంటికొనుగోలుకు ఖర్చుచేసిన మొత్తం సమానమైతే పన్ను ఉండదు. 2024 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వచ్చినసవరణ ప్రకారం గరిష్టంగా రూ.10 కోట్లవరకూ పన్ను మినహాయింపు ఉంటుంది. ఒకవేళ వారసత్వంగా అందుకున్న బంగారాన్ని అమ్మితే వచ్చిన మొత్తం 10 కోట్లు దాటినాఇంటికొనుగోలుకు అయిన మొత్తంకన్నా ఎక్కువగా ఉన్నా ఆ మిగిలిన మొత్తంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బంగారం అమ్మిన వెంటనే కొనేందుకు నచ్చిన ఇల్లు దొరక్కపోవడం, ఈలోగా ఐటిఆర్ గడువు సమీపిస్తే బంగారం అమ్మగా వచ్చినమొత్తాన్ని ఆదాయంగా చూపించి నిబంధనలమేరకు పన్ను చెల్లించాల్సి ఉందే.

ఇలాంటి సందర్భాల్లో పన్ను మినహాయింపునకు వీలుకల్పించేదే క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్‌స్కీం. పూర్వీకుల బంగారం అమ్మగా వచ్చినసొమ్మును తాత్కాలికంగా ఈ ఖాతాలో డిపాజిట్‌చేస్తే ఆ ఏడాదికి పన్ను మినహాయింపు పొందవచ్చు. తర్వాత ఏడాది ఐటిఆర్ గడబువు సమీపించేలోగా ఇంటిని కొనుగోలుచేయవచ్చు.

## కొవిషీల్డ్‌తో సైడ్‌ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కరోనా మహమ్మారి అధికంగా విజృంభించిన సమయంలో బ్రిటిష్ ఫార్మా దిగ్గజం ఆస్ట్రాజెనెకా కూడా కొవిడ్ వ్యాక్సిన్ అందించింది. అయితే ఆ వ్యాక్సిన్ దుష్ప్రభావానికి కారణమవుతుం దని ఇటవల అంగీకరించింది. ఆస్ట్రాజెనెకా అందించిన కొవిషీల్డ్ కొన్ని సందర్భాల్లో బ్లాట్‌క్లాట్స్, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్‌కు దారితీసే అవకాశం ఉందని వ్యాక్సిన్ తయారీదారులు వెల్లడించింది. ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొవిషీల్డ్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాచే ఉత్పత్తి చేసింది. దీనిని దేశంలో విస్తృతంగా ఉపయోగించారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ అనేక సందర్భాల్లో మరణానికి లేదా తీవ్ర గాయాలకు కారణమైందని 51 మంది బాధితులు 100 మిలియన్ పౌండ్ల వరకు నష్టపరిహారాన్ని కోరుతూ యుకె హైకోర్టులో ఇప్పటికే పిటిషన్ వేశారు. జామీ స్కాట్ 2021 ఏప్రిల్‌లో న్యాయ పోరాటం ప్రారంభించారు. ఆ తరువాత చా లామంది దీనిపై కేసులు వేయడం మొదలుపెట్టారు. ప్రారంభంలో ఆస్ట్రాజెనెకా కంపెనీ క్లెయిమ్‌లను వ్యతిరేకించింది. అయితే ఇటీవల కొవిషీల్డ్ అరుదైన సందర్భాల్లో టిటిఎస్ రక్తం గడ్డకట్టడం, బ్లడ్ ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువవుతుందని అంగీకరించింది.

# రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దుచేసే కుట్ర ఎన్డీయేదే!

## భింద్ ర్యాలీలో రాహుల్ గాంధీ ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** రాజ్యాంగ మార్పులు, రిజర్వే షన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ తనదైన శైలిలో విమర్శలు దాడిచేసారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లోజరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని దాన్ని రదు చేస్తామని అమిత్‌షా సహా బిజెపి అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం లోని దేశంలోని పేద ప్రజల ఆత్మ అని రాహుల్ అన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏశక్తి దాన్ని మార్చలేదని కానీ బిజెపి నేతలు మాత్రం కలలు కంటున్నారని అన్నారు. బాబాసాహెబ్‌తోపాటుబ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారుచేసారని గుర్తుచేసారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడి తీరుతామని స్పష్టంచేసారు. కాగా మోడీప్రభుత్వం మూడోసారి అధికారపగ్గాలుచేపడితే బిజెపి దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంచేస్తోందని కాంగ్రెస్ సహా విపక్షాలు కాషాయపార్టీపై ఆరోపణలు చేసున్నాయి. అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తేలేదని ప్రధానిమోడీ సహా బిజెపి అగ్రనేతలు పదేపదే చెపుతున్నారుచరాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లను రద్దుచేయాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కోరుకున్నా అది సాధ్యం కాదని ప్రధానిమోడీ అన్నారు. కాంగ్రెస్ విపక్ష ఇండియా కూటమి కుట్రలను ఛేదిం చేందుకే ఎన్డీయే కూటమికి 400కిపైగా సీట్లుకట్టబెట్టాలని ప్రజలనుకోరుతున్నట్లు మోడీ అన్నారు.

# పాక్‌కు బాలాకోట్ దాడుల సమాచారం ముందే ఇచ్చాం: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2019 నాటి పాకిస్తాన్ బాలాకోట్‌పై జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ విషయాన్ని దాడి తర్వాత ఆ దేశానికి తెలిపామని అన్నారు. మంగళవారం కర్ణాటకలోని బాలాకోట్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడారు. వెనుక నుంచి దాడులు చేయడాన్ని మోడీ నమ్మడు. దేనినైనా ధైర్యంగా ముఖాముఖి చేస్తాడు. బాలాకోట్‌పై సర్జికల్ స్ట్రైక్ చేసిన తర్వాత మీడియాకు సమాచారం అందించాలని భద్రతా బలగాలు చెప్పాయి. ఈ విషయాన్ని అదే రాత్రి పాకిస్తాన్‌కు టెలిఫోన్ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాం. కానీ పాక్ టెలిఫోన్ కాల్‌కు స్పందించలేదు. తర్వాతే ఈ దాడుల విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మోడీ ఎటువంటి విషయాన్ని దాచిపెట్టడు. ప్రతి విషయాన్ని బహిరంగంగా వెల్లడిస్తాడు అని ప్రధాని మోడీ తెలిపారు. దేశంలో అమాయక ప్రజలకు బలి తీసుకోవాలనుకునేవారిని మోడీ హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని అన్నారు. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో సర్జికల్ స్ట్రైక్స్ జరిపినప్పుడు, చాలా మంది కర్ణాటకలోని బాలాకోట్ అనుకున్నారు. అందుకే వెంటనే తాము సర్జికల్ స్ట్రైక్స్ సంబంధించి మీడియాకు సమాచారం ఇచ్చాం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక పుల్వామాలో జైష్ ఎ మొహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన దాడులకు ప్రతీకారంగా భారత బలగాలు పాక్‌లోని బాలాకోట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే.

### కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదు: ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవా

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ విపక్షాలపై మాటల దాడి పెంచారు. మంగళవారం మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారం సభలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదని ఎద్దేవా చేశారు. విదర్భ ప్రాంతంలో రైతుల దుస్థితికి ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దేశం కాంగ్రెస్ పార్టీకి 60యేళ్లు చాన్స్ ఇచ్చింది. ఈ 60 ఏళ్లలో ఎన్నో దేశాల రూపురేఖలు మారిపోయాయి. ఇక్కడ మాత్రం కాంగ్రెస్ కనీసం పొలాలకు నీళ్లు ఇవ్వలేకపోయింది. ఈ ప్రాంతం నుంచి ఒక పెద్ద లీడర్ 15 సంవత్సరాల క్రితం సిఎంగా చేశారు. కరువు ప్రాంతాలకు నీళ్లిస్తానని చెప్పి పదవిలోకి వచ్చాడు. కానీ ఆయన చెప్పినవేవీ జరగలేదు. ఇప్పుడు ఆయనను శిక్షించాల్సిన సమయం వచ్చింది అని మాజీ సిఎం సుశీల్‌కుమార్‌సిండేను ఉద్దేశించి ప్రధాని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికల్లో సుశీల్‌కుమార్ షిండే కుమార్తె ప్రణతి షిండే సోలాపూర్ నుంచి కాంగ్రెస్ ఎంపి బరిలో ఉన్నారు.

# నార్త్‌కరోలినాలో కాల్పులు నలుగురు పోలీసులు దుర్మరణం



**నార్త్‌కరోలినా(యుఎస్), ఏప్రిల్ 30:** నార్త్‌కరోలినా రాష్ట్రంలో కాల్పుల కలకలంచెలరేగింది. చార్లోట్‌లోని గాల్‌వే డ్రైవ్ వద్దనివసిస్తున్న ఓపాత నేరస్తుడు అక్రమంగా మారణాయుధాన్ని కలిగి ఉండటంతో అరెస్టు వారంట్ జారీచేసేందుకు వెళ్లిన పోలీసులపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు పోలీసులు దుర్మరణం చెందగా మరో నలుగురు పోలీసులు గాయపడ్డారు. హుటాహుటిన రంగంలోకి దిగిన శ్వాట్ టీమ్‌లు ఎదురుకాల్పులు జరిపి నిందితుడిని మట్టుబెట్టాయి. అలాగే మరో ఇద్దరు అనుమానితులను అరెస్టుచేసాయి. ఈ విషయాన్ని చార్లోట్ మెక్లెన్‌బర్గ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సోషల్‌మీడియా ఖతాలోప్రకటించింది. మృతుల్లో ముగ్గురు యుఎస్ మార్షల్స్ టాస్క్‌ఫోర్స్‌కు చెందినవారని చార్లోట్‌మెక్లెన్‌బర్గ్ పోలీస్ ఛీఫ్ జానీ జెన్నింగ్స్ తెలిపారు. మరొకరు తమ డిపార్టుమెంట్‌కు చెందిన వారని చెప్పారు. చార్లోట్ నగరానికి పోలీస్ శాఖకు ఇది అత్యంత విషాదకరమైన రోజని మరన సమాజాన్ని సురక్షితంగా ఉంచేందుకు పనిచేస్తున్న కొందరు హీరోలు విధినిర్వహణలో భాగంగా కోల్పోయామని జెన్నింగ్ ఆవేదన వ్యక్తంచేసాడు.

మరోవైపు కాల్పుల ఘటన గురించి ఉన్నతాధికారులు అధ్యక్షుడు జోబైడెన్‌కు సమాచారం ఇచ్చారు. దీనితో ఆయన నార్త్‌క రోలినా గవర్నర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

# ఫ్రాన్స్ వర్సిటీకి పాకిన పాలస్తీనా అనుకూల నిరసనలు

## టెంట్ల నుంచి విద్యార్థులను ఈడ్చిపారేసిన పోలీసులు



**పారిస్, ఏప్రిల్ 30:** పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలో ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. తరగతుల బహిష్కరణతో పాటు విద్యార్థుల నిరసనలు, అరెస్టులతో వర్సిటీ లన్నీ అట్టుడుకుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ నిరసనలు ఫ్రాన్స్ యూనివర్సీటలకు కూడా పాకాయి. సోమవారం పారిస్‌లోని ప్రతిష్ఠాత్మక సోర్బోన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసనలకు దిగారు. వర్సిటీ ప్రాంగణంలో టెంట్లు ఏర్పాటున చేసి పాలస్తీనాకు అనుకూలంగా నిరసన తెలుపుతున్నారు. అధికారులు నిరసన తెలుపుతున్న విద్యార్థులను విశ్వవిద్యాలయం బహిష్కరించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. విద్యార్థులను టెంట్ల నుంచి పోలీసులు ఈడ్చిపడేసి వాటిని అక్కడి నుంచి తొలగించారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

**అట్టుడుకుతున్న వర్సిటీలు.. 900 మంది అరెస్టు**

మరోవైపు విద్యార్థుల అరెస్టులు, తరగతుల బహిష్కరణతో గత కొన్ని రోజులుగా అమెరికా వర్సిటీలు అట్టుకుడుతున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. ఇక న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఈ నెల 18న జరిగిన సామూహిక అరెస్టుల తర్వాత అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో సుమారు 900 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు యుఎస్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా ప్రముఖ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిరసనకారులు పాలస్తీనా జెండాను ఎగురవేయడం కలకలం సృష్టించింది.

**వైట్‌హౌస్‌ను తాకిన నిరసన సెగలు**

మరోవైపు ఈ నిరసనల సెగలు అమెరికా అధ్యక్షుడి నివాస భవనమైన వైట్‌హౌస్‌ను కూడా తాకాయి. బైడెన్ వైట్‌హౌస్‌లో ఇచ్చే ఎన్నికల యేడాది విందుకు హాజరైన వేలాది జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను నిరసనకారులు విమర్శించారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు.

# ఎన్నికలకుముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టుచేసారు?

## ఇడిని నేరుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టుచేసారని ఈడీని సుప్రీంకోర్టునేరుగా ప్రశ్నించింది. ఈడీ తనను అరెస్టుచేయడాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంలో కేజ్రీవాల్‌పిటిషన్ దాఖలుచేయడంతో ఈపిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. విచారణసందర్భంగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా మాట్లాడుతూ జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ లేకుండానే మీరు క్రిమినల్ ప్రొసీడింగ్‌ను ప్రారంభించవచ్చా అని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్‌పాలసీలో ఇంతవరకూ ఒక్క అటాచ్‌మెంట్ చర్యకూడా తీసుకోలేదని, ఒకవేళ జప్తు జరిగితే కేసుతో కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధం ఏమిటో చూపించాలని జస్టిస్ ఖన్నా అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని అడిగారు. ఈ కేసులో ఇంతవరకూ కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధాన్ని ఈడీ వెలికి తీయలేకపోవడం విచిత్రంగా ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు.

# కరోనా జన్యు గుట్టువిప్పిన శాస్త్రసవేత్తకు చైనా వేధింపులు

**షాంఘై, ఏప్రిల్ 30:** చైనాలో వెలుగుచూసి ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ సీక్వెన్స్‌ను తొలిసారి ప్రచురించిన శాస్త్రవేత్త ఇప్పుడు అష్టకష్టాలు పడుతున్నాడు. కొంతకాలంగా ఆ దేశాధికారుల నుంచి వేధింపులన ఎదుర్కొంటున్నాడు. తాజాగా ఆయన పనిచేస్తున్న ల్యాబ్ నుంచి వెళ్లిపోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దాంతో చేసేది లేక అదే ల్యాబ్ ఎదుట ఆయన నిరసనకు దిగాడు. తనతోపాటు తన బృందాన్ని కూడా ప్రయోగశాల నుంచి బయట వెళ్లాలని అధికారులు ఆదేశించారని పేర్కొంటూ వైరాలజిస్టు జాంగ్ యోంగ్‌జెన్ ఓ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. వర్షం కురుస్తున్నప్పటికీ ఆదివారం నుంచి ల్యాబ్ వెలుపలే కూర్చొని నిరసన చేపట్టినట్లు అందులో పేర్కొన్నాడు. అనంతరం ఆ పోస్టును ఆయన తొలగించినప్పటికీ.. కార్యాలయం బయటే ఆందోళన కొనసాగిస్తున్నట్లు తెలిసింది. దీనిపై స్పందించాలని మీడిగా కోరగా.. మాట్లాడేందుకు అనువైన పరిస్థితులు లేవని బదులిచ్చాడు.

జనవరి 2020లో కొవిడ్-19కు కారణమైన వైరస్ సీక్వెన్స్‌ను ప్రచురించిన మొదటి చైనా శాస్త్రవేత్తగా జాంగ్ నిలిచారు. నాటి నుంచి ఆయనపై వేధింపులు మొదలైనటున్ల సమాచారం.

డిమోషన్లతోపాటు పలు కార్యక్రమాల్లో బహిష్కరణలు వంటివి ఎదుర్కొంటున్న క్రమంలోనే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు కరోనా వైరస్‌పై పరిశోధనలు చేసే శాస్త్రవేత్తల మీద ఒత్తిడి పెంచడంతోపాటు వారిని నియంత్రించేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి సంబంధించి చర్యలను పరిశీలించే వారిని కూడ చాలాకాలంగా బీజింగ్‌లోని జిన్‌పింగ్ సర్కారు ఇబ్బందులు పెడుతోంది.

# ట్రక్కు కారు ఢీ, చిన్నారి సహా ఆరుగురు మృతి

**భాగల్పూర్, ఏప్రిల్ 30:** ట్రక్కు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. వీరిలో ఒకచిన్నారి కూడా ఉంది. భారీ లోడుతో ఉన్న ట్రక్కు అదుపుతప్పి బోల్తావేయడం అటుగా వస్తున్న ఎస్‌యువిపై పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. 80వ జాతీయ రహదారిపై జరిగిన ఈప్రమాదస్థలికి పోలీసులు వెనువెంటనే చేరుకున్నారు. ఆమాపూర్‌గ్రామం వద్ద జరిగిన ఈప్రమాదంలో ఎస్‌యువి నుజ్జునుజ్జయింది. ఎస్‌యువిలోప్రయాణిస్తున్న వారు ఒక పెళ్లి విందుకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. ముంగేర్‌లోని ధాపారినుంచి ఖహల్‌గాంవ్‌లోని శ్రీమత్‌పూర్‌గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదంజరిగి మృత్యులోకానికి వెళ్లిపోయారు. ఇనుపరాడ్లతో వేగంగా వెళుతున్న ట్రక్కు రోడ్డుపైనే తిరబడి కారుపైపడిపోయింది. ఇందుకు కారణం ట్రక్కు టైరుపేలిపోవడమేనని పోలీసులు చెపుతున్నారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం న్యూఢిల్లీలో నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి బన్సూరి స్వరాజ్

## 400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల్లో 400 పైగా సీట్ల లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ సాధించి తీరుతుందని, కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ పొత్తు ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ధి పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షతకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పస లేదని, తాము అమేథీ, రాయబరేలిలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి పాపులారిటీకి తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయిని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత్ సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంత ర్జాతీయలో భాగమని, అవి యధాతథంగా కొనసాగుతాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందిరికీ తెలిసిందేనని అన్నారు. 'రిజర్వే షన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయి' అని ఆయన స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ సింగ్ తాజా లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నెల 29న ఆయన నామినేషన్ వేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా రాజ్‌నాథ్ నామినేషన్ కార్యక్రమం పాల్గొన్నారు. లోక్‌సభ 5వ విడద ఎన్నికల్లో భాగంగా 20న లక్నోలో పోలింగ్ జరుగనుంది. ఒకప్పుడు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి ప్రాతినిథ్యం వహించిన లక్నోనియోజకవర్గంలో రాజ్‌నాథ్ వరుసగా మూడోసారి గెలుపును ఆశిస్తున్నారు. లక్నో నుంచి ఆయనపై సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు.

## ఓటర్ల సంఖ్యను పెంచడానికి కొత్త వ్యూహం



**భోపాల్, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల రెండు దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇది వరకు నమోదైన విధంగా తక్కువ ఓటింగ్ శాతాన్ని ఓటింగ్ శాతాన్ని పరిష్కరించడానికి లేదా ఓటింగ్ శాతాన్ని పెంచుకోవడానికి భోపాల్ అధికారుల ఓ కొత్త వ్యూహాన్ని రూపొందించారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించిన ఓటర్లను ఆకర్షించడానికి లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు కంకణం కట్టుకున్నారు. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 13 ఎంపీస్థానాలకు ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. మిగిలిన స్థానాలకు మూడు, నాలుగవ దశల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశల్లో ఓటర్లను ఎక్కువ సంఖ్యలో ఆకర్షించడానికి పోలింగ్ రోజు ప్రతి రెండుగంటలకు ఒక లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు సంకల్పించారు. లక్కీడ్రా డైమండ్ రింగ్స్, రిఫ్రజిరేటర్‌లు, టెలివిజన్ వంటి ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్ అంతటా 8.5శాతం ఓటింగ్ తగ్గింది. 2019ఎన్నికలలో కూడా ఓటింగ్ శాతం 65.7%మాత్రమే. ఈసారి మాత్రం ఓటు హక్కును తప్పకుండా అందరూ ఉపయోగించుకోవాలని అనే నేపథ్యంలో ఈ లక్కీడ్రా విధానం ప్రవేశపెట్టారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ ఈ లక్కీడ్రా గురించి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు ప్రతి బ్రూట్ వద్ద ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 3గం.లకు, సాయంత్రం 6గం.కు లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తాము. ఎన్నికలు పూర్తయిన ఒకటి లేదా రెండు రోజుల్లో వారికి గిఫ్ట్ ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటరులో చైతన్యాన్ని తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్షమని కౌశలేంద్ర పేర్కొన్నారు. భోపాల్ పార్లమెంటరీ నియోజకవర్గం 2,097పోలింగ్ బూతులను కలిగి ఉంది. పోలింగ్ రోజున ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఒక వాలంటీర్‌ను నియమిస్తారు. ఓటు వేసిన తరువాత ఓటరు పేరు, మొబైల్ నెంబర్ రాసి వారి దగ్గర ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత జరిగే లక్కీడ్రాలో విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది.

## హింజలిలో నామినేషన్ దాఖలు చేసిన నవీన్ పట్నాయక్




**భువనేశ్వర్, ఏప్రిల్ 30:** ఒడిషా సీఓఎం, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ గంజా జిల్లా హింజలి అసెంబ్లీ స్థానం నుంచి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనవెంట పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. కంతబంజి, హింజలి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సీంఎ నవీన్ పట్నాయక్ అసెంబ్లీ బరిలో నిలిచారు. లోక్‌సభ ఎన్నికలతోపాటు13 నుంచి జూన్ 1వరకు ఒడిశా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక ఒడిసాలో ప్రధానంగా బీజేపీ, బీజేడీ మధ్య పోటీ నెలకొనగా కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక బీజేపీ, బీజేడీ మధ్య కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆరోపించారు. ఈ రెండు పార్టీలు వివాహ బంధంతో ఒక్కటయ్యాయని పైకి మాత్రం ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తాయిని ఎద్దేవా చేశారు. మోడీ, నవీన్‌పట్నాయక్ కద్దిమంది సంపన్నుల బాగుకోసం పనిచేస్తారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే రాజీనామా, బిజెపిలో చేరిక

**భోపాల్, ఏప్రిల్ 30:** ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు వరుసవెంబడి షాక్‌లు తగులుతున్నాయి. ఇండోర్ అభ్యర్థి పోటీనుంచి ఉపసంహరించుకున్న షాక్‌నుంచి తేరుకోకముందే పార్టీసీనియర్ ఎమ్మెల్యే రామ్‌నివాస్‌రావత్ రాజీనామాచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి వెంటనే బిజెపిలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు సీనియర్ నేత రామ్‌నివాస్‌రావత్ దూరం కావడం కాంగ్రెస్ పార్టీకి గట్టిషాక్ అనే చెప్పాలి. రామ్‌నివాస్ షియోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్నికల సమయంలో అటు గుజరాత్‌లోను, ఇటు మధ్యప్రదేశ్‌లోను కాంగ్రెస్‌కకు ఎదురవుతున్న వరుస షాక్‌లు పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌పై ప్రభావంచూపిస్తాయని పరిశీలకులఅంచనా. పార్టీ నేతలు సైతం ఇలాంటి నాయకులను టికెట్లకోసం ఎంపికచేయవద్దని, కష్టపడి అంకితభావంతో పార్టీలో ఉన్న వారిని ఇప్పటికైనా గుర్తించాలని హైకమాండ్‌కు విజ్ఞప్తులు చేస్తున్నారు.

## అభ్యంతరకర విడియోల ఘటన.. ఎంపీ ప్రజ్వల్‌పై సస్పెన్షన్ వేటు



**బెంగళూరు, ఏప్రిల్ 30:** కర్ణాటక రాజకీయాల్లో అభ్యంతరకర వీడియోలపై దూమారం రేగడంతో ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై వేటుపడింది. హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపైవచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇదిలా ఉంటే. ఈ పరిణామానికిముందు ప్రజ్వల్ బాబామ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతోమాట్లాడారు. ఈ వివాదం వెనుక కర్ణాట ఉపముఖ్యమంత్రి డేకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియో్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా? అవి అతడివేన్న ఆధారం ఏంటి? అయినా సరే నైతికతక ఆధారంగా చర్యలు ఉంటాయి అని వ్యాఖ్యానించారు.



# కేంద్రంలో మోడీ చేతిలో- ఇంట్లో భార్య చేతిలో రిమోట్ కంట్రోల్ నువ్వే..!

చిన్నాన్న మరణానికి కారకులకు సీటు కేటాయించినందుకే తాను పోటీలో వున్నాను.

సిబిఐ చార్జిషీట్ లో తండ్రి వైఎస్సార్ పేరును చేర్పించింది కాంగ్రెస్ కాదు

కేసుల నుంచి బయటపడడంకోసమే తండ్రి పేరును ఛార్జిషీట్ లో జగనే చేర్పించారు.

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

రావులపాలెం, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త) :



8 లో

# ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాం - జనసేన అభ్యర్థి బత్తుల.

**సీతానగరం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలోనూ, రాజానగరం నియోజకవర్గంలోనూ కూటమి విజయం ద్వారా ప్ర కృష్ణ అన్నారు. మండలంలో రఘుదేవపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల తరువాత మూడు పార్టీల కూటమి ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నామని, ప్రజల సంక్షేమమే పరమావధిగా ఎన్నికల మానిఫెస్టో తయారు చేసి మూడు పార్టీల నాయకులు విడుదల చేశామని అన్నారు. ప్రతీ సామాజిక వర్గానికి మేలు జరిగేలా సంక్షేమ సుపరిపాలన భాజపా తెదేపా జనసేన కూటమి వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజలు ప్రజా వ్యతిరేక ప్రభుత్వం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న సందర్భంలో సుస్థిర ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇటీవల వైకాపా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఉపయోగపడేది ఏమీ లేదని ఆ విషయం ఆ పార్టీ అభ్యర్థులకు కూడా తెలిసి అయోమయంలో పడ్డారని అన్నారు. కావున ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించే సందర్భంలో కూటమి అభ్యర్థులైన గాజు గ్లాస్ గుర్తుపై బత్తుల బలరామ కృష్ణకు అసెంబ్లీకి, కమలం గుర్తుపై దగ్గుబాటి పురంధేశ్వరికి కమలం గుర్తుపై పార్లమెంట్ అభ్యర్థి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాండ్రు శ్రీనివాసరావు, చుండ్రు సత్యప్రసాద్, మట్ట వెంకటేశ్వరరావు, మద్దాల ఏసు పాదం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక బిడ్డకు అమ్మఒడి ఇస్తే మిగిలిన బిడ్డలను చదువుకు దూరం చేయాలా?

- అంబాజీపేటలో షర్మిళ ఎన్నికల ప్రచారసభ..
- ప్రత్యేకహోదా సాధించేంతవరకు వదిలే ప్రసక్తేలేదు..
- రాష్ట్రంలో ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోంది..
- మెగా డీఎస్సీ స్థానంలో దగా డీఎస్సీ..
- ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ ఏది?
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ..

8 లో





# ప్రచారంలో దూసుకుపోతున్న వరుపుల సత్య ప్రభ

## - కుమార్తె సత్య మాధురి, ఆడపడుచు కల్పన - అడగడుగునా జననీరాజనాలు

**రౌతులపూడి, ఏప్రిల్ 30( ప్రభాతవార్త ):**

ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వరుపుల సత్య ప్రభ రాజా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అడ్డగడుగునాజన నీరాజనాలు అందిస్తున్నారు. ఆమె గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు ముందుండినడిపిస్తున్నారు. గతంలో దివంగత నేత వరుపుల రాజా చేసిన సేవలను ప్రతి ఒక్కరం పొందామని, ఆయన సేవలకు మార్గదర్శకుడు అని పేర్కొంటూ సత్య ప్రభకు జేజేలు కొడుతున్నారు. ఆమె గెలుపు కోసం కుమార్తె సత్య మాధురి, కుమారుడు సాయి దర్శిత్, ఆడపడుచు కల్పన ప్రచారంలో దూసుకెళ్తున్నారు. వారిని గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు ముందుండి నడిపిస్తున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ అమ్మను ఆదరించాలని కుమారుడు, కుమార్తెకోరుతున్నారు. ఏ ఒక్కరి సేవను మరువబోమని వారు వెల్లడిస్తున్నారు. మంగళవారం మండలంలోని బలరాంపురం, ఎస్ అగ్రహారంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఉమ్మడి మేనిఫెస్టో ను విడుదల చేశారన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందించాలనే ధ్యేయంతో మరింత మెరుగ్గా మేనిఫెస్టో రూపొందించడం ఎన్డీఏ కూటమికి దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్డీఏ కూటమిని బలపరచాలని ఆమె చేతులెత్తి ఓటర్లను అభ్యర్థించారు. రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే నని పేర్కొన్నారు. మే 13న జరుగుతున్న పోలింగ్లో ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ గుర్తు, ఎంపీ అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. దివంగత నేత రాజా ఆశయాలతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. సత్య ప్రభకు మద్దతుగాకుమార్తె సత్యమాధురి లింగంపర్తి లో, ఆడపడుచు కల్పన చిన్న శంకర్ల పూడిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వారికి



మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఓటర్లను ఆకర్షించుకుంటున్న తీరుతో మహిళలు, వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సత్య ప్రభ కు ఓటు వేసి విజయనందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ పైల సీత, ఎంపీటీసీ సోమ రౌతురవి, మండల నాయకులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు చైతన్య గీతం ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయండి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

జిల్లాలో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ మరియు ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో భాగంగా ఓటరు చైతన్య గీతం విష్కరణ సభ బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా స్వీప్ నోడల్ అధికారి పీ.విజయ్ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే1వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక వివేకానంద పార్క్ పక్కన ఉన్న రాజా ట్యాంకు గల కన్వెన్షన్ హాల్ లో ఓటుహక్కు వినియోగంపై ఓటర్లలో చైతన్యం, అవగాహన కలిగించే నిమిత్తం వివిధ కార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా స్వీప్ అంబాసిడర్ గా నియమితులైన ప్రసిద్ధ గాయకులు, జీసరిగప విజేత యశస్వి కొండేపూడి రూపొందించిన ఓటరు చైతన్య గీతం గౌరవ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం యశస్వి కొండేపూడి ఆధ్వర్యంలో ప్రత్యేక సంగీత విభావరి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా వాసులు కాకినాడ పట్టణ ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# శక్తి వంచన లేకుండా పని చేద్దాం..

## నరసింహం ను ఎమ్మెల్యేగా... సునీల్ ను ఎంపీగా గెలిపిద్దాం..

## -నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు







**గండేపల్లి ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):**

ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా ఇంటింటా ప్రచారం నిర్వహించి జగ్గంపేట నియోజకవర్గానికి కంచుకోటైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం ను కాకినాడ పార్లమెంటరీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ను గెలిపించుకుంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు ముక్తకంఠంతో పలికారు. జగ్గంపేట నియోజకవర్గంలో గండేపల్లి,జగ్గంపేట, కిర్లంపూడి,గోకవరం మండలాలలో జగనన్న మ్యానిఫెస్టో ఇంటింటా పొందినపత్రాలను పంపిణీ చేస్తూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు. మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం గండేపల్లి మండలం లోని సూరంపాలెం,కె.నాయక పల్లి,పి. నాయకం పల్లి యల్లమిల్లి,ఎర్రంపాలెం గ్రామాలలో ప్రచార రథం పై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ నరసింహ కు హారతులు ఇస్తూ మహిళలు బ్రహ్మరథం పట్టారు. గోకవరం మండలంలో నరసింహ కోడలు శ్రీనిధి, కుమార్తె ప్రసూన ఇంటింటా ప్రచారం నిర్వహించి అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే నరసింహను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అప్పుడే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కిర్లంపూడి లో నరసింహ తనయుడు తోట రాంజీ ఇంటింటా ప్రచారం నిర్వహించడంతో యువకులు ఉవ్వెత్తున తరలివచ్చి సంఘీభావం తెలపడంతో పాటు పలువురు టిడిపి జనసేన కు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్ల ప్రచారంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం నెలకొంది. దీంతో నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవం నెలకొనడం తో పాటు మరోసారి జగ్గంపేట కోటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం తథ్యమని, జగ్గంపేటలో తోట నరసింహం ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు హ్యాట్రిక్ సాధించి జగనన్న ప్రభుత్వం ఏర్పడటంతో పాటు మరోసారి జగ్గంపేటలో నరసింహ మంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వైసిపితో బినామీల కే గాజు గ్లాస్ గుర్తు

## -ముద్రగడను పట్టించుకునే అంత తీరికలేదు

## -జగ్గంపేట మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడుఉ తుమ్మల బాబు

**జగ్గంపేట/గండేపల్లి ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)**

వైసీపీ బినామీలకే గాజు గ్లాసు గుర్తు ఇచ్చారని జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు అన్నారు.మంగళవారం జగ్గంపేట ప్రెస్ క్లబ్ లో జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, ప్రత్తిపాడు ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాటే శిరోధార్యంగా తామంతా టిడిపి కూటమికి మద్దతు ఇచ్చామన్నారు.జగ్గంపేట ఇన్చార్జిగా పనిచేసిన సూర్యచంద్ర పవన్ కళ్యాణ్ ని కాదని ఇండిపెండెంట్ గా పోటీ చేస్తూ గాజు గ్లాస్ గుర్తు వచ్చిందని సంబర పడిపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.దమ్ముంటే గాజు గ్లాస్ గుర్తు కాకుండా వేరే గుర్తుపై పోటీ చేసి గెలిచి అప్పుడు తన సత్తా ఏంటో చూపించు కోవాలన్నారు.పార్టీకి పార్టీ నిర్ణయానికి విలువ ఇచ్చిన వారే నిజమైన పార్టీ కార్యకర్త అన్నారు.సూర్యచంద్రను జనసేన నుంచి తొలగించగా తుమ్మలపల్లి రమేష్ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్నారన్నారు. సూర్యచంద్ర పేరు ఎత్తడానికి కూడా పవన్ కళ్యాణ్ కు ఇష్టం లేదన్నారు. సూర్యచంద్రను పవన్ కళ్యాణ్ చాలా నమ్మారని ఆయన పార్టీకి ద్రోహం చేశారన్నారు.గాజు గ్లాసు గుర్తు అనేది రాష్ట్రం మొత్తం అందరికీ తెలుసు అని అది జనసేన గుర్తు అన్నారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల నుంచి గాజు గ్లాస్ గుర్తు పలువురు స్వతంత్ర అభ్యర్థులకు కూడా కేటాయించారన్నారు. రాబోయే కూటమి ప్రభుత్వానికి భయపడి కుట్ర చేసి అన్యాయంగా జనసేనకు సంబంధించిన గాజు గ్లాస్ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడం చాలా దారుణమన్నారు. జనసేనకు మద్దతు తెలుపుతున్న వారికి మాత్రమే గాజు గ్లాసు గుర్తుపై ఓటేస్తారని మీడియా ముఖంగా తెలుపుతున్నామన్నారు. జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కు సైకిల్ గుర్తుపై,కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగిళ్ల ఉదయ శ్రీనివాస్ గుర్తు గాజు గ్లాసు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.సానుభూతి పరులు కన్నా పనిచేసే నాయకుల్ని ఎన్నుకోవాలన్నారు. జగ్గంపేట ప్రజలు మొదటి ఓటు గాజు గ్లాస్ గుర్తుపైన రెండో ఓటు సైకిల్ గుర్తుపైన వేసి కూటమిని గెలిపించాలన్నారు. పవన్ కళ్యాణ్ ను ఓడించకపోతే తన పేరు ముద్రగడ పద్మనాభం రెడ్డి అని మార్చుకుంటానన్న దానికి తుమ్మల బాబు స్పందిస్తూ మతాలు మార్చుకోవడం అనేది భారతదేశంలో ఉంది గాని కులాలు మార్చుకోవడానికి ఎక్కడా అవకాశం లేదన్నారు. హిందువు క్రిస్టియన్ గా మారొచ్చు క్రిస్టియన్ హిందువుగా మారొచ్చు కానీ కులాలు



మారడం ఎలాగో ఆయనకే తెలియాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతం కులాలను కలపడమేనన్నారు. అన్ని కులాల వారు అన్నదమ్ముల్లా ఉండాలనేదే జనసేన సిద్ధాంతమన్నారు.సాధారణంగా 60 సంవత్సరాల దాటిన తర్వాత పెద్దవారిలో చిన్న పిల్లల చేష్టలు ఉంటాయని అక్కడక్కడ చెప్పుకోవడం విన్నాం కానీ ఇప్పుడు ముద్రగడ మాట్లాడుతుంటే చిన్నపిల్లల తత్వం కనిపిస్తుందన్నారు. ముద్రగడ కోసం పెద్దగా ఆలోచించే పనిలేదని, ఆయన మాటలు పట్టించుకోనే అంత సమయం తమకు లేదని తాము పూర్తి స్థాయి దృష్టంతా పార్టీ ప్రచారం మీదే పెట్టామని తుమ్మల బాబు పేర్కొన్నారు.జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ తాను ఇంచార్జి పదవి చేపట్టిన తర్వాత దాదాపు 30 గ్రామాలకు పైగా పర్యటించి అనేకమందిని జనసేనలో చేర్పించానన్నారు. గాజు గ్లాస్ గుర్తు అనేది జనసేన పార్టీకి చెందిందేనని ఎవరో సానుభూతిపరులు గాజు గ్లాసు గుర్తులు చూపించి తనకు ఓటేయాలనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. దమ్ముంటే గాజు గ్లాస్ గుర్తును పక్కనపెట్టి వేరే గుర్తుతో గెలిచి చూపించాలన్నారు. పత్తిపాడు ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ వైసీపీ మద్దతు వల్లే సూర్యచంద్ర కు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారని విమర్శించారు.

# పవన్ కళ్యాణ్ ను పిఠాపురంలో ఓడిపోవడం తథ్యం

-లేకుంటే పేరు మార్చుకుంటా

-తుని రైలు సంఘటనకు చంద్రబాబే కారణం

-మాజీ మంత్రి ముద్రగడ సవాల్

**కిర్లంపూడి/గండేపల్లి ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):**

పిఠాపురం లో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని లేకుంటే తన పేరును మార్చుకుంటానని,

రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదని,

తుని రైలు సంఘటనకు చంద్రబాబే కారణమమంటూ మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం సవాల్ విసిరారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

విషయము మీద అవగాహన లేక తెలుసుకోవడానికి ఖాళీ లేక పవన్ కళ్యాణ్ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు.

తుని రైలు దహనం జరిగినప్పుడు నీ పక్కన ఉన్న నెహ్రూ వైసీపీ లోనే ఉన్నారని తెలుసుకోవాలన్నారు.

తుని రైలు సంఘటన కి చంద్రబాబే కారణమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని,

నన్ను తీహార్ జైలు కి పంపించాలని చంద్రబాబు ప్రయత్నం చేసారన్నారు.నేను చవటను దద్దమ్మ ను కాపు లు కోసం నువ్వు ఎందుకు రోడ్డు ఎక్కలేదు పవన్ కళ్యాణ్ నా పై తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడునోటికి ఏది వస్తే అది మాట్లాడటం సభ్యత కాదన్నారు.వైసీపీ కాపు ఎమ్మెల్యేలు ను తిట్టడానికి పవన్ కి హక్కేంటి అని ముద్రగడ ప్రశ్నించారు.కాపు ఉద్యమానికి ఎప్పుడు మద్దతు ఎందుకు ఇవ్వలేదనిపవన్ ని ముద్రగడ ప్రశ్నించారు.పవన్ ను పిఠాపురం లో నేను ఓడించకపోతే నా పేరు పద్మనాభం కాదు పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటాను అని సవాల్ విసిరారు.ఎమ్మెల్యే పదవి కోసం హైదరాబాద్ నుంచి పిఠాపురం ఎందుకు పారిపోయి వచ్చాడు.

అసలు పవన్ కళ్యాణ్ అడ్రెస్ ఏంటి ఎక్కడ పుట్టాడు.తెలంగాణ లో మీరు పెట్టిన అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచారు కదాసినిమా లలో నటించండి రాజకీయాలలో కాదు అంటూ వ్యంగ్యంగా విమర్శించారు.నీ పార్టీ త్వరలో ప్యాకప్ అవుతుందని పిఠాపురం లో నిన్ను తన్ని




తరిమేస్తారనిసినిమా వాళ్ళు ఎప్పుడైనా ప్రజలు ను అక్కున చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఉప్మా,కాపీ అని నన్ను పవన్ అవమానిస్తున్నాడు గౌరవం చేయడం మా అలవాటు సిగ్గు లేదా అలా అనడానికి నీ ఇంట్లో ఎప్పుడైనా ఎవరికి అయినా కనీసం కాపీ ఇచ్చారా అని ప్రశ్నించారు. 1978లో చంద్రబాబు నేను ఒకేసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్ళాం.78లో చంద్రబాబు శిధిలమైన పెంకుటిల్లుకు మరమ్మతులు చేయించడానికి కూడా మీకు డబ్బులు లేవని కదా ఆ సంగతి మర్చిపోయారా

అప్పుడున్న పరిస్థితి ఏమిటి

ఇప్పుడున్న పరిస్థితి మీకు అప్పుడున్న ఆస్తులు ఎంత ఇప్పుడున్న ఆస్తులు ఎంత వివరాలు తెలియజేయగలరని ముద్రగడ చంద్రబాబుకు సవాల్ విసిరారు.ఈ మీడియా సమావేశంలో ముద్రగడ తనయుడు ముద్రగడ గిరిబాబు, గౌతు స్వామి,గణేశుల లచ్చబాబు,గోపు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

**శంఖవరం ఏప్రిల్ 30 ప్రభాత వార్త**

శంఖవరం మండలంలోని గొంది కొత్తపల్లి గ్రామంలో గ్రామ దేవతగా వెలుగొందుచున్న శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుండి అమ్మవారికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలను చెల్లించుకున్నారు. అమ్మ వారిని తొలుత శంఖవరం ఎంపీపి పర్వత రాజబాబు, జానకిదేవి దంపతులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు సూరిబాబు దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభ అమ్మ వారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. గంగాలమ్మ అమ్మ వారిని జి కొత్తపల్లితో పాటు, పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ, ప్రసాదాలు వితరణ గావించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈగల విజయదుర్గ, మాజీ జెడ్పిటిసి ఈగల అప్పారావు, పర్వత వివేక్, వైసిపి శ్రేణులు, టిడిపి నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, ఈగల దేవుళ్ళు, రాజబాబు, ఓలేటి లక్ష్మీనారాయణ, బద్ధి రామారావు, ఉల్లి వీరభద్రరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బిఎల్వోలు ఇంటింటికి తిరిగి వాటర్ స్లిప్పులు అందజేయాలి

## : జాయింట్ కలెక్టర్ భరత్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

రాజమండ్రి రూరల్ నియోజక వర్గానికి చెందిన 2,72,826 మంది ఓటర్లకు ఓటరు గుర్తింపు స్లిప్స్ ను పంపిణీ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్, రాజమండ్రీ రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలియ చేశారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీ ఎల్ వో లకి ఓటర్ స్లిప్స్ నీ అందచేశారు. ఈ సందర్భంగా ఆర్వో తేజ్ భరత్ మాట్లాడుతూ, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వారు ఓటు హక్కును కలిగి ఉన్నారని నిర్ధారణ, పోలింగ్ కేంద్రాల వివరాలు తెలియ చెయ్యడం , అందుకు నిర్దారణ ప్రక్రియ లో ఓటరు స్లీప్ జారీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రూరల్ నియోజక వర్గంలో 2,72, 826 మంది ఓటర్లు కు ఓటరు గుర్తింపు స్లిప్స్ అందజేసేందుకు 267 మంది బి ఎల్ వో లు ఇంటింటికీ తిరిగి వారికీ ఓటర్ స్లిప్స్ అందచేసి, సంతకాలు తీసుకోవాలన్నారు. మే 13 వ తేదీన తప్పకుండా పోలింగ్ కేంద్రానికి వొచ్చి ఓటు హక్కును వెయ్యాలనీ చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఓటరు స్లీప్ ద్వారా ఓటు హక్కును వేసేందుకు అవకాశం లేదనీ, ఎపిక్ కార్డు లేదా ఎన్నికల కమిషన్ గుర్తించిన ఫోటో ఆధారిత గుర్తింపు కార్డు తప్పని సరి అని తెలియ చేశారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఐ. సాయి బాబా, కొండయ్య, వై వి కే అప్పారావు, బి. రమాదేవి, బి ఎల్ వో లు పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 30ప్రభాతవార్త :**

పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు గణేష్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి, వాకతిప్ప గ్రామాల్లో ఉన్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిర్దేశించిన వసతులు విద్యుత్తు, త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ర్యాంపులు, వీల్ చైర్స్ వంటి అన్ని వసతులు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో నారాయణ ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు.

**మామిడికుదురు.ఏప్రిల్ 30 ప్రభాతవార్త.**

భట్నవిల్లి లో ఆదివారం రాత్రి జరిగిన ఆటో ప్రమాదంలో నగరం గ్రామానికి చెందిన యువకులు మృతి చెందారు.ఆ యువకుల కుటుంబ సభ్యులను మాలమహానాడు నాయకులు, దళిత నాయకులు పరామర్శించి తమ ప్రఘాడ సానుభూతిని తెలిపారు.మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజ్, దళిత ఐక్య సంఘాల కన్వీనర్ జాలెం సుబ్బారావు మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.యువకులైన కొల్లాబత్తుల జతిన్,సాపే నవీన్ లు ఆకస్మికంగా మృతి చెందడం కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు.యువకుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరారు.



# మండలంలో 10,221 మందికి పింఛన్లు పంపిణీ.

**మామిడికుదురు.ఏప్రిల్ 30 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండల పరిధిలోని 18 గ్రామాలకు చెందిన10,221 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల93 లక్షల91వేలను పంపిణీ చేసేందుకు కార్యాచరణ చేపట్టామని ఎంపీడీఓ ఎస్.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ పై సమీక్షించారు.7,313 మందికి రూ.2 కోట్ల19 లక్షల45 వేలు డీబీటీ ద్వారా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేస్తామని,మిగిలిన 2,906 మందికి రూ.74 లక్షల 46 వేలు సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు అందిస్తారని ఎంపిడిఓ పేర్కొన్నారు.



# గోదావరిలో దూకిన బీటెక్ విద్యార్థిని.

**మామిడికుదురు.ఏప్రిల్ 30 ప్రభాతవార్త.**

బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి బ్రిడ్జి పై నుంచి గోదావరిలోకి దూకి ఓ విద్యార్థిని మంగళవారం ఆత్మహత్యకు యత్నించింది.పెదపట్నం గ్రామానికి చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని బ్రిడ్జి పై నుంచి గోదావరిలో దూకగా అది గమనించిన స్థానిక మత్యకారులు ఆమెను రక్షించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.అనంతరం యువతిని చికిత్స నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నగరం ఎస్.ఐ. పి.సురేష్ ఈ ఘటన పై విచారణ చేపట్టారు.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత ,

## పరిశీలకులు బాల సుబ్రహ్మణ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని , ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని అనుసరించి చేపట్టే కార్యక్రమాలను ముందస్తుగా రాజకీయ పార్టీల సమాచారం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ , తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీ లత, పార్లమెంట్ జనరల్ సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యయపరిశీలకులు, జాయింట్ కలెక్టర్ తేజభరత్, ఎన్నికల పరిశీలకులు సమక్షంలో రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల విధి విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల పోటీలో నిలిచే అభ్యర్థులు ఖరారు అవ్వడం జరిగిందనీ , తదుపరి ప్రక్రియ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఏప్రియల్ 25 వరకూ ఉన్న ఓటర్ల సంఖ్య పై జాబితా ప్రకటించడం జరిగిందనీ, వాటినీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ప్రతి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మిగిలిన అభ్యర్థులకు చెల్లింపు ఆధారంగా ఓటర్ల జాబితా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్చి 16 నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రావడం జరిగిందన్నారు. ఆయా పార్టీ అభ్యర్థులు చేసే ఎన్నికల ప్రచార ఖర్చులను పార్టీల ఖాతాలకు చూపడం జరిగిందన్నారు. ఏప్రియల్ 18 నుంచి అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుంచి ఖర్చులను ఆయా అభ్యర్థుల ఖాతాలకు చూపడం జరుగుతుందని తెలియ చేశారు. అభ్యర్థుల ఖర్చుల పై జిల్లాలో ఫ్లయింగ్ స్కాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రచారం లో చెసే ఖర్చులను షాడో బృందాలు, ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమనిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకుని సమావేశాలు, ర్యాలీలు తీసుకుని నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ జి. జి నరసింహులు రాజమండ్రి పార్లమెంటు, రాజమండ్రి రూరల్ పోటీలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంలో మోడీ చేతిలో- ఇంట్లో భార్య చేతిలో

మొదటిపేజీ తరువాయి

# రిమోట్ కంట్రోల్ నువ్వే..!

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రధాని మోడీ చేతిలోనూ, ఇంట్లో భార్య చేతిలోనూ రిమోట్ కంట్రోల్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవాచేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సి.ఆర్.సి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అని, రాజశేఖరరెడ్డి పేరును సీబీఐ చార్జిషీట్ లో చేర్పించింది కాంగ్రెస్ పార్టీయే అని ఒక ఇంగ్లీషు ఛానెల్ లో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ చార్జిషీట్ లో చేర్చింది కాంగ్రెస్ పార్టీయే అని జగన్ చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. నిజానికి రాజశేఖరరెడ్డి పేరు ఎఫ్ఐఆర్ లో కూడా లేకపోతే జగన్ మోహన్ రెడ్డి ఈ కేసుల నుంచి బయటపడడం అసాధ్యం అని ప్రస్తుతం ఏఐజీగా ఉన్న పొన్నవోలు సుధాకర్ రెడ్డి సిబిఐ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో అదే పనిగా పిటిషన్లు వేసారని, దీంతో సిబిఐ రాజశేఖరరెడ్డి పేరును చార్జిషీట్ లో చేర్చిందని, కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు గమనించాలని కోరారు. తన మనిషి అయిన పొన్నవోలు సుధాకర్ రెడ్డితో జగన్ ఈ పని చేయించారని, దానికి ప్రతిఫలంగా కేవలం ఆరు రోజుల్లోనే ఆయనకు ఏఐజీగా పదవి కట్టబెట్టారని ఆరోపించారు. కొడుకై ఉండి తన స్వార్థం కోసం జగన్ తన తండ్రి రాజశేఖరరెడ్డి పేరునే సిబిఐ చార్జిషీట్ లో చేర్పించారని, ఇది ఎంత దుర్మార్గమో, ఎంత సిగ్గుచేటో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇంత దుర్మార్గమైన చర్యకు పాల్పడడమే కాకుండా ఆ బురదను వేరే వారిపై చల్లాలనుకోవడం దారుణం అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి జగన్ కడప ఎంపీ సీటు ఇచ్చిన కారణంగానే తాను కడప బరిలో పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. పెదనాన్న, చిన్నాన్నల బిడ్డలలో ఎవరో ఒకరికి సీటు ఇచ్చి ఉంటే తాను కడపలో పోటీ చేసేదాన్ని కాదన్నారు. సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డిని ఘోరంగా గొడ్డలితో నరికి చంపేస్తే సాక్షి పేపర్, టీవీల్లో హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పారో జగన్ మోహన్ రెడ్డి ఇంకా సమాధానం చెప్పలేదన్నారు. వివేకానంద రెడ్డి చనిపోక ముందు రాజశేఖరరెడ్డి మరణంపై సిబిఐ ఎంక్వైరీ కోరిన జగన్ అధికారంలోకి వచ్చాక ఎంక్వైరీ వద్దని చెప్పారని, మీరేది దాచుకోకపోతే, మీ దగ్గర రహస్యాలు లేకపోతే, మీరు భయపడకపోతే ఎంక్వైరీ ఎందుకు వద్దన్నారో కడప ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి సాక్ష్యాలు తుడిచేస్తుంటే అవినాష్ రెడ్డి అమాయకంగా నిలబడి చూసాడని తన సొంత మేనమామ రవీంద్రనాథ్ రెడ్డే చెప్పారని, అలాంటి మనిషిని గత ఐదేళ్లుగా జగన్ తన అధికారాన్ని కంచెగా వేసి ఎందుకు కాపాడకుంటూ వచ్చారో సమాధానం చెప్పాలన్నారు. గత ఐదేళ్లుగా కాపాడడం ఒక ఎత్తయితే, నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి ఈ ఎన్నికల్లో మళ్ళీ సీటు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కడపలో జరుగుతున్న ఎన్నికలు ఒక పక్క ధర్మానికి, డబ్బుకి, మరో పక్క న్యాయానికి, నేరానికి జరుగుతున్న ఎన్నికలు అన్నారు. తాను ఈ ఎన్నికల్లో ఓడిపోతే నేరం గెలిచినట్టే అన్నారు.

**కేంద్రంలో మోడీ - ఇంట్లో భార్య చేతిలో రిమోట్ కంట్రోలర్ జగన్ ..?**

గత ఐదేళ్లుగా జగన్ కేంద్రంలో మోడీ చేతిలో, రాష్ట్రంలో తన ఇంట్లో వారి చేతిలో రిమోట్ కంట్రోల్ గా ఉన్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ అయినా, ఇంట్లో ఉన్న వారైనా రెండు పేర్లు బి తోనే ప్రారంభం అవుతాయని పరోక్షంగా జగన్ సతీమణి భారతిని ప్రస్తావించారు.

**వైఎస్సార్ మృతికి కారకులుగా ఉన్నవారికి రాజ్యసభ**

మోడీ గంగవరం పోర్టును అదానీకీ ఇచ్చేయమంటే ఇచ్చేసింది జగన్ కాదా అని ప్రశ్నించారు. రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో రిలయన్స్ హస్తం ఉందని జగన్ చెప్పడం వల్ల ఆందోళనలు చేసిన వారు ఈరోజుకి కేసుల్లో ఇరుక్కుని ఉన్నారని, అలాంటి రిలయన్స్ కి మోడీ బటన్ నొక్కితే రాజ్యసభ సీటు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రతి చట్టానికి, బిల్లుకు జగన్ మద్దతు పలికి రిమోట్ కంట్రోల్ గా ఉన్నారన్నారు. ఆఖరికి మణిపూర్ ఘటనలో నో కాన్ఫిడెన్స్ మోషన్ కు కూడా జగన్ మోడీకి రిమోట్ కంట్రోల్ గానే ఉన్నారన్నారు. జగన్ రాజశేఖరరెడ్డి వారసుడా, లేక మోడీ వారసుడా అని ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ వంటి వారే జగన్ ను మోడీ దత్తపుత్రుడు అన్నారని గుర్తు చేశారు. నిజంగానే వ్యవహరిస్తారు.

**బిజెపిని వ్యతిరేఖి వైఎస్ రాజశేఖరరెడ్డి - బీజేపీ చేతిలో రిమోట్ వైఎస్ జగన్**

బీజేపీ మతతత్వ పార్టీ అని, మతం పేరుతో చిచ్చు పెట్టి చలి కాచుకోవడం బీజేపీకి అలవాటని, ఒక మతాన్ని అవమానించడం, మరో మతాన్ని రెచ్చగొట్టడం బీజేపీ చేసే రాజకీయం అన్నారు. అందుకే రాజశేఖరరెడ్డి జీవితాంతం బీజేపీకి, ఆ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకిగా ఉన్నారన్నారు. గతంలో గోద్రా ఘటనలో రాజశేఖరరెడ్డి బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. అయితే ఇటీవల మణిపూర్ లో క్రైస్తవుల పట్ల ఘోరంగా వ్యవహరించి, ఒక మహిళను నగ్నంగా ఊరేగిస్తే ఒక క్రైస్తవుడై ఉండి సిఎం జగన్ ఈ ఘటనలో కూడా మోడీకే మద్దతుగా నిలిచి దత్త పుత్రుడు అని నిరూపించుకున్నారని అన్నారు. ప్రజలు మోసపోవద్దని, విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి రౌతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపతిరాజు సేవలు ప్రశంసనీయం..

**అంబాజీపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త..**

అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో సూపర్వైజర్ గా పనిచేసిన కోసూరి లక్ష్మీపతిరాజు సేవలు ప్రశంసనీయమని జిల్లా మార్కెటింగ్ అధికారిని కె. విశాలాక్షి, ఏఎంసి చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, మాజీ చైర్మన్ అరిగెల బలరామమూర్తిలు అన్నారు. లక్ష్మీపతిరాజు ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక ఏఎంసిలో మంగళవారం సాయంత్రం ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.రమేష్ అధ్యక్షత సన్మాన సభ జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడారు రావులపాలెం,అంబాజీపేట మార్కెట్ కమిటీలలో ఆయన 34 ఏళ్ల పాటు విధులు నిర్వర్తించారని చెప్పారు. అనంతరం ఆయనను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అమలాపురం మార్కెట్ కమిటీ కార్యదర్శి వి. రామకృష్ణ,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మార్కెట్ కమిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## వైసిపి అభ్యర్థి వరుపుల

**శంఖవరం.ఏప్రిల్ 30 ప్రభాతవార్త.**

సంక్షేమ పథకాల ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోరారు.నియోజక వర్గం లోని అన్నవరం గ్రామంలో ,సుబ్బారావు సతీమణి వెంకట లక్ష్మి తో కలిపి మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి విజయానికి అందరం కష్టపడి పనిచేద్దామన్నారు. పేదల అభ్యున్నతి కోసం, అవసరాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మించి, ఎన్నో రెట్లు అధికంగా సంక్షేమ పథకాలను అమలు చేసారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోని ముఖ్యమంత్రులందరి కంటే జగనన్న ముందంజలో ఉన్నారన్నారు. నిరంతరం సంక్షేమ పథకాల కొనసాగింపుకు మరలా జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిన విధంగా జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లు వ్యవస్థను, సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేసి అందరికీ ఆదర్శ పాయుడిగా నిల్చరని పేర్కొన్నారు. ప్రచారంలో పాల్గొనేందుకు విచ్చేసిన వరుపుల సుబ్బారావుకు అడుగడుగునా ఘన స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు



# ఒక బిడ్డకు అమ్మఒడి ఇస్తే మిగిలిన బిడ్డలను చదువుకు దూరం చేయాలా?

మొదటిపేజీ తరువాయి

**అంబాజీపేట,ఏప్రిల్ 30, ప్రభాతవార్త..**

విద్యా ప్రోత్సాహంలో బాగంగా ప్రతీ ఇంటిలో ఎంతమంది విద్యార్థులంటే అంతమందికి అమ్మఒడి పథకాన్ని వర్తింపచేస్తామని 2019ఎన్నికల సమయంలో వైఎస్సాసీపీ అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం చేపట్టాక విస్మరించారని ఏపీసీసీఅధ్యక్షురాలు వైఎస్.షర్మిల వైసీపీ ప్రభుత్వంను ఘాటుగా విమర్శించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో వైఎస్.షర్మిల పాల్గొన్నారు. స్థానిక నాలుగురోడ్ల సెంటర్లో ప్రత్యేక వాహనంపై నుండి పి.గన్నవరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురంపార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్ లతో కలిసి ప్రజలనుద్దేశించి షర్మిల ప్రసంగించారు. అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలోడబ్బులు వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఒక ఇంటిలో ఒక బిడ్డకే పథకం వర్తింపజేస్తే మిగిలిన బిడ్డలనుచదువులకు దూరం చెయ్యాలాని ప్రశ్నించారు. మిగిలిన బిడ్డలను జగన్కు దత్తత ఇస్తే ఆయనే చదివిస్తారని హేళనచేసారు. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గామార్చేసారని, 2024 ఎన్నికల నాటికి రాష్ట్రంలో మద్యంను పూర్తిగా నిషేదిస్తామని, అలాకాని పక్షంలో ఓట్లు అడిగేప్రసక్తేలేదని ప్రకటించిన సీఎం జగన్మోహన్రెడ్డిని ప్రజలే ప్రశ్నించాలన్నారు. కల్తీ మద్యంతో ఎంతోమంది అనారోగ్యంపాలవుతున్నారన్నారు. నూతన రాష్ట్రం ఏర్పడి పదేళ్ళుగా గడిచినా చంద్రబాబునాయుడు, జగన్మోహన్రెడ్డిలు చెరో ఐదేళ్ళ పాలనలోప్రత్యేకహోదా కోసం పాటుపడలేదన్నారు. రాష్ట్రంలో విచిత్రమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోందని,చంద్రబాబు, జగన్ లు మోడీతో అంటకాగుతున్నారని షర్మిల విమర్శించారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కనుసన్నల్లో టీడీపీ,వైసీపీలు పని చేస్తున్నాయని, వీటిలో ఎవరికిఓటు వేసినా బీజేపీకే వేసినట్లన్నారు. బీజేపీతో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని ఏర్పాటు జరగవని, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించేంతవరకు వదిలే ప్రసక్తేలేదని షర్మిల అన్నారు. 23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెగా డీఎస్సీ వేస్తామని, నాలుగున్నరేళ్ళు ఊరించి 6 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు దగా డీఎస్సీ వేసారని వైసీపీ ప్రభుత్వంపై షర్మిల ఆరోపణలు గుప్పించారు.రాజన్నరాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారిఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంచేపడితే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు, పంటలకు కొత్త మద్దతు ధర, వ్యవసాయ పెట్టుబడిపై 50 శాతం లాభంతో కూడిన మద్దతు ధరను అందిస్తామని షర్మిల తెలిపారు. ఉపాధి హామీ పథకంను కాంగ్రెస్ పార్టీయే ప్రారంబించిందని, ఉపాధి కూలీలకు రోజువారివేతనం రూ.400లు వచ్చేలా కృషి, రూ.5 లక్షలతో పక్కా ఇళ్ళు నిర్మాణం, ప్రతీ కుటుంబానికి నెలకు రూ.8,333లతో ఏడాదికి ఒక1లక్ష, ఐదేళ్ళకు రూ.5 లక్షలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దళితులపై దాడులు, హత్యలు చేసినవారిని, చిన్నాన్నను హత్యచేసినవారిని జగన్మోహన్రెడ్డి అక్కున చేర్చుకున్నారని ఆరోపించారు. ఇసుక, మట్టి, గనులు దోసుకునేవారికి అండగా నిలుస్తున్నారనిఆరోపించారు. వైఎస్. రాజశేఖర్రెడ్డి ప్రభుత్వంలో ఫీజు రీఎంబర్స్ మెంట్, పేదలకు పక్కా ఇళ్ళు, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలను అమలుచేసిప్రజల ఆదరణను అందుకున్నారన్నారు. రాజన్న పాలన అందించేందుకు రాజన్న బిడ్డ షర్మిల మీముందుకు వచ్చిందని, కాంగ్రెస్ పార్టీనిఆదరించాలని కోరారు. పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్ లను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండపేట, అమలాపురం, ముమ్మిడివరం, రాజోలు, కొత్తపేట, రామచంద్రాపురం ఎమ్మెల్యే అభ్యర్థులు కామన ప్రభాకరరావు, అయితాత్తులసుభాషిని, పాలెపు ధర్మారావు, సరెళ్ళ ప్రశన్నకుమార్, రౌతు ఈశ్వరరావు, కోట శ్రీనివాసరావు, నాయకులు గిడుగు రుద్రరాజు,ఎండీ. ఆరీఫ్, నెల్లివెంకటరమణ, చిట్టాల రామజోగేశ్వరరావు, అప్పన శ్రీరామకృష్ణ, శాస్త్రి, ములపర్తి మోహన్రావు, ఎండి ఉస్మాయిల్, ఆదుర్తి నారాయణమూర్తి, నాగవరపు నాగరాజు, నేతల నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, వాసర్ల మరిడి,అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి

**రౌతులపూడి,ఏప్రిల్ 30( ప్రభాతవార్త):**

ప్రత్తిపాడు నియోజవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వరుపుల సత్యప్రభ, కాకినాడ నియోజకవర్గం అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ను గెలిపించాలని జిల్లా జనసేన ప్రచార కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చల్లూరు, దభాది, సార్లంక,ఉ ప్పం పాలెం, బలరాంపురం గ్రామాల్లో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు మేనిఫెస్టో కరపత్రంతోపాటు, గుర్తులను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యవర్గ సభ్యుడు పక్కుర్తి సతీష్, మండల ఉపాధ్యక్షుడు నిర్జా నాగు, తంటపురెడ్డి ప్రసాద్, షేక్ సలీం, పాల్గొన్నారు



# కొత్తపేటలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి ఎదురుగాలి

**రావులపాలెం, ఏప్రిల్ 30 ( ప్రభాతవార్త) :**

ఇంకో పదిరోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కి ఓటమి భయం వెంటాడుతున్నట్లు కనిపిస్తోంది. మరోపక్క సొంత పార్టీలోనే అసంతృప్తి వాదుల సంఖ్య రోజురోజుకూ పెరుగడంతో పాటుగా, స్వపక్షంలో విపక్షం అన్న మాదిరిగా జగ్గిరెడ్డి తీరు బాగాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదినుండి ఆయన వెంట నడచిన జనం ఈ సారి ఎమ్మెల్యే కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడు పర్యాయాలు ప్రజాభిమానంతో విజయావకాశాలు అందిపుచ్చుకున్న ఆయన, ఈ సారి ఎన్నికల్లో విజయావకాశాలకు ప్రభుత్వ పథకాలే శరణ్యం అన్నట్లు వ్యవహరించడంతో ఆయన నిబద్ధత కోల్పోయారా అన్నట్లు కనబడుతోంది. ఐతే ఈ అర కొర ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతృప్తిగా లేరు అనే వాదనలు కూడా వెల్లువెత్తడంతో, సుమారు మూడు నెలలుగా ఎన్నికల కోసం ఆయన చేయిస్తున్న గ్రౌండ్ వర్క్ మినీ సాఫ్ట్వేర్ కేంద్రాలను తలపిస్తున్నాయి. ఎలక్షన్ వర్క్ చేసేందుకు సుమార 150 మంది యువతను నియమించినట్లు సమాచారం. అలాగే ఎప్పుడూ లేనివిధంగా దశల వారీగా నియోజకవర్గ ప్రజలందరికీ కుల, మత, ఉద్యోగ, నిరుద్యోగ, వాణిజ్య, వ్యాపార, కార్మిక, మహిళ, యువత ఇలా పలు విధాలుగా విభజించి వారికి సమావేశాలు, విందులు ఏర్పాటుచేసి, బహుమతులు అందించడం, అనంతరం వారిని ఓట్లు అభ్యర్థించడం పరిపాటిగా మారింది. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అనుచరులే అక్రమ ఇసుక, మట్టి, గంజాయి, అక్రమ మద్యం, భూ కబ్జాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఎప్పుడూ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కుటుంబానికి వెన్ను దన్నుగా నిలుస్తూ వచ్చిన దళిత సామాజిక వర్గీయులు ఈ సారి వెనక్కు తగ్గడం ఆయనకు కాస్త ఇబ్బంది కలిగించే విషయమేనని స్వయంగా ఎమ్మెల్యే సహచరులు అంటున్నారు. ఈ ఐదేళ్లు ప్రజాప్రయోజనాలు పక్కనపెట్టి ధనార్జనకోసమే పరితపించారనే బహిరంగ విమర్శలు వినిపించాయి. ఐతే ఈ సారి కూడా ఎలాగైనా గెలుపొందాలనే ఉద్దేశ్యంతో తన అనుచరగణంతో ప్రస్తుతం ఓట్లు కొనే పనిలో నిమగ్నమై ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్ని ఆరోపణల నేపథ్యంలో ఈ సారి ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఏంచేస్తారో వేచిచూడాల్సిందే.



# పవన్ కళ్యాణ్ పర్యటన ట్రాఫిక్ మళ్లింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మండపేట లో మే 1 న పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రేపు మండపేట లో ట్రాఫిక్ ను మళ్లిస్తున్నట్లు టౌన్ సిఐ అఖిల్ జమ మీడియా కు తెలిపారు.బుధవారం ఉదయం 9 గంటల నుండి ఈ మళ్లింపు వుంటుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మండపేట రాక సందర్భంగా మండపేట టౌన్ లోనికి ఏ విధమైన భారీ వాహనాలు రావద్దని కోరారు. బైపాస్ రోడ్ లో వెళ్లాలని పేర్కొన్నారు .కపిలేశ్వపురం నుండి వచ్చే వాహనాలు మారేడుపాక నుండి రాజారత్నం మీదుగా బైపాస్ కు వెళ్ళాలని పేర్కొన్నారు .ఆలమూరు వైపు నుండి వచ్చే వాహనాలు బైపాస్ మీదు గా వెళ్ళాలని పేర్కొన్నారు .మండపేట బ్రిడ్జి నుండి వచ్చే వాహనాలు మండపేట బైపాస్ పై వెళ్ళాలని సి ఐ తెలిపారు.



# బేటి బచావో.. బేటి పడావో..

**జగ్గంపేట/గండేపల్లి ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):**

జగ్గ%శీ%పేట మండలంలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆదేశాల ప్రకారం ఐసిడిఎస్,ఐసిపిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎమ్ పూర్ణిమ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాలల అక్రమ రవాణా, బాలలపై వేధింపులు, పిసిపిఎన్డిటి ఆక్ట్ కోసం అవగాహన కల్పించుట అని తెలియజేస్తూ అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరం నిండకుండా వివాహం చేసినట్లయితే బాల్య వివాహ నిషేధిత చట్టం ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందని తెలియజేశారు. మంచి స్పర్శలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్, డిసిపియు కౌన్సిలర్ దుర్గారాణి, దుర్గ భవాని,ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత , జగ్గంపేట జి ఎం ఎస్ కే అలివేలు మంగ తయారు, జగ్గంపేట స్థానిక పోలీస్ స్టేషన్ నుండి కానిస్టేబుల్ హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడి వర్కర్స్ తో పాటుగా మహిళలు, కిషోర్ బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వైఎస్సార్సీకి అమ్ముడుపోయిన నేతల్ని ప్రజలు విశ్వసించరు

### -'జనసేన'ను వీడినవారు వైఎస్సార్సీ కోవర్టుల్లా పనిచేశారు -పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.గౌతంరాజ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం వైకాపా గూటికి చేరి, జనసేన పార్టీని విమర్శించే నాయకుల్ని ప్రజలు విశ్వసించటం లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.గౌతంరాజ్ అన్నారు.. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరామని మాట్లాడి ఉన్నత పదవులు పొందిన పి.విజయ్‌బాబు వైకాపా కోవర్టులా వ్యవహరించారన్నారు. జనసేన అధ్యక్షుడు ఆయనకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించి పార్టీలో సముచిత స్థానమిచ్చారని, వైకాపా నుంచి భారీ ప్యాకేజ్ తీసుకున్న కొందరు నేతలు జనసేనపై అవాకులు, చవాకులు పేలటం మానుకోవాలన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేసింది ప్రజలకు తెలుసు అని అన్నారు.

అంబేద్కర్ భావజాలంతో స్థాపించిన జనసేన పార్టీ దళితులకు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు పార్టీని వీడినా జనసేన పార్టీపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు.

## నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఎన్యూమరేషన్

### మత్స్యశాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి

**సచివాలయం. ఏప్రిల్ 30. ప్రభాతవార్త.** చేపల వేట నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు జీవన భృతి చెల్లించుటకు మే 2వ తేది నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు మత్స్యశాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సముద్రజలాల్లో 61 రోజుల పాటు చేపల వేట నిషేధించినందున మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్న కారణంగా ప్రతి సంవత్సరం చెల్లిస్తున్న విధంగా ఈ సంవత్సరం కూడా జీవనభృతిని చెల్లించనున్నట్లు తెలిపారు. జీవనభృతి చెల్లించుటకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అనుమతిని కూడా తీసుకున్నామన్నారు. మే 2వ తేది నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. మత్స్య కారులందరూ సహకరించవలసినదిగా మత్స్య శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో సత్తాచాటుకున్న ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డిలు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పీలేరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కలికిరిలో మొట్టమొదటిసారి బహిరంగ సభ ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ఆహ్వానించడమే కాకుండా సభను విజయవంతం చేసి ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిలు తమ సత్తా చాటుకున్నారు. అసలే సూర్యుడు భగభగ మండు తుంటే 45 డిగ్రీల ఎండలో ఎండను సైతం లెక్కచేయకుండా పీలేరు నియోజక వర్గంలోని ఆరు మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిమంది సభకు హాజరై విజయవంత మయ్యేందుకు కషిచేసిన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీ మిథున్‌రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. గతంలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ప్రతి గడపను తొక్కడమే కాకుండా ఓటర్లను పలకరించి వారిని ఆకర్షించడంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ముందుకు వెళుతున్నట్లు సంకేతాలు తెలియజేసినట్లు పలువురు వారిని అభినందించారు. ఏది ఏమైనప్పటికి అతి తక్కువ సమయంలో కలికిరిలో జరిగే సీఎం సభను విజయవంతం చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హాజరవడం పట్ల ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ

### - నేటి నుంచి ఎన్నికల ప్రచారం



**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ మంగళవారం రాత్రి ఇంద్ర కీలాద్రిపై కనక దుర్గ మ్మను దర్శించుకున్నారు. బుధవారం నుంచి ఆయన టిడిపి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించనున్నారు. కాగా బుధవారం ఉదయం నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు నివాళి అర్పించిన అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. తొలుత గుడివాడలో రోడ్‌షో, పెడన, పామర్రులో నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

## శనీశ్వర, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మించిన ప్రసాద్ చదలవాడి

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 27, ప్రభాత'వార్త' :** విజయవాడలోని సీతమ్మవారి పాదాల వద్ద పవిత్ర కృష్ణానది పుష్కరఘాట్‌వద్ద వేంచేసియున్న శ్రీ శనీశ్వర స్వామి మరియు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివార్ల దేవాలయాన్ని ఆగమోక్తంగా పున:ప్రారంభించారు. ఈ ఆలయాన్ని పునర్నిర్మించిన సాయి సిల్క్ కళామందిర్ లిమిటెడ్ ఎండి ప్రసాద్ చదలవాడి ఆయన సతీమణి చదలవాడి వెంకట ఝూన్సీ రాణి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట ఇతర పూజా కార్యక్రమాలను శ్రీ సచ్చిదానంద సరస్వతి మార్గనిర్దేశనంలో జరిపారు. పూజా కార్యక్రమాల అనంతరం దర్శనం కోసం భక్తులను అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన ఎస్ఎస్‌కెఐ డైరెక్టర్లతో పాటు ప్రమోటర్లను ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదాలందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చదలవాడి మాట్లాడుతూ విజయవాడతో పాటు ఏపి, తెలంగాణ కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తృత శ్రేణిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.



పెనుగంచిప్రోలులో కొత్త యువ ఓటర్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం అత్యంత కీలకం

### - కొత్త ఓటర్ల అవగాహన ర్యాలీలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి

**జగ్గయ్యపేట_పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ శక్తివంతమైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు మేజర్ పంచాయితీలో మంగళవారం నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుండి పోలీస్‌స్టేషన్ వరకు కొత్త యువ ఓటర్లతో ర్యాలీ జరిపి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా నరేందర్ సింగ్ బాలీ మాట్లాడుతూ అధిక ఓటింగ్ శాతం నమోదు చేయటం ద్వారా ఆదర్శంగా నిలవాలన్నారు. ఓటు ప్రాముఖ్యత, ఓటర్ల బాధ్యత, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీచేశారు. కార్యక్రమంఒ యువ ఓటర్లు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామవాసులను అలరించాయి. కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి యు శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ హఠాన్మరణం దిగ్భ్రాంతి కల్గించింది: పవన్‌కళ్యాణ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీపై అమితమైన అభిమానంతో అమెరికా నుంచి వచ్చి ఎన్నికల ప్రచారంలో భాగస్వాములైన కటకం విజయ్‌కుమార్ హఠాన్మరణం దిగ్భ్రాంతి కల్గించిందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాని తెలిపారు. అమెరికాలో వ్యాపార రంగంలో ఉన్న విజయ్‌కుమార్ , అక్కడి జనసేన ప్రవాసాంధ్ర విభాగంలో క్రియాశీలకంగా ఉన్నారని పేర్కొన్నారు.. పార్టీ గెలుపుకోసం నెల రోజుల నుంచి మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ప్రచారం చేస్తున్నారని, ఆయన గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి బాధపడ్డానని పవన్ పేర్కొన్నారు. విజయ్‌కుమార్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

## బిసివై పార్టీ ప్రచార వాహానాలను ధ్వంసం చేసిన కేసులో ఏడుగురు అరెస్టు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పీలేరు-మదనపల్లె జాతీయ రహదారిపై మండలంలోని వేపులబైలు పంచాయతీ జంగంపల్లె సమీపంలో జరిగిన బీసీవై పార్టీ ప్రచార రథాల ధ్వంసం చేసిన ఘటనలో ఏడు మందిని అరెస్టు చేసినట్లు రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్‌బాషా తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేవంలో ఆయన మాట్లాడారు. పై ఘటనలో రెండు వాహనాలు ధ్వంసం రెండు వాహనాలు దహనం అయినట్లు తెలిపారు. మండల అభివద్ధి అధికారి , ఎంసీసీటీం లీడర్ ఉపేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ప్రాథమిక సమాచారం మేరకు ఏడుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారిని విచారించగా వారందరూ వైసీపీ సానుభూతి పరులని డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. ఈదాడులలో మరికొంతమంది ఉన్నట్లు భావించి వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. అరెస్టు అయినవారు సురేష్‌కుమార్‌రెడ్డి సునీల్ కుమార్‌రెడ్డి, దీపు, ఖలీల్, మదు, సాయి, వెంకటరమణలుగా తెలిపారు.

## చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రలో భాగంగానే షర్మిల విమర్శలు చేస్తోంది: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో పక్షం రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో తాను అభిమన్యుడిలా పద్మవ్యూహంలో చిక్కుని పోతాననే భ్రమలో విపక్షాలున్నాయని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఒక జాతీయ ఛానల్, పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో తాను ఎన్నికల్లో అర్జునుడినని, ప్రజా పార్థసారథుల సారథ్యంలో తన అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. తనపై కుట్రల్లో భాగంగా చంద్రబాబు,తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చెల్లెలు వైఎస్ షర్మిలపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు.తనపై అక్రమ కేసులు పెట్టిన వాళ్ళలో చంద్రబాబు,కాంగ్రెస్ పార్టీ ఉన్నాయన్నారు. అదే పార్టీలో తన చెల్లెలు చేరడం,పోటీ చేయడం తనకు బాధ కలిగించిందన్నారు. షర్మిల పోటీ చేసినా డిపాజిట్లు కుడా దక్కవని షర్మిల ఎలాగు ఓటమి చెందడం ఖ్యాయం అన్నారు.తన చెల్లి



కాంగ్రెస్‌లో ఉన్నప్పటికి దాని వెనుక ఉన్నది చంద్రబాబు అన్నారు. ఐఎన్‌సీ,బిజెపి అనే రిమోట్‌ను చంద్రబాబు తన చేతుల్లో పెట్టుకుని ఏపీ నడిపిస్తున్నారన్నారు. తన సొదరి షర్మిలను అడ్డం పెట్టుకొని చంద్రబాబు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు.సీఎం జగన్ ఈ మధ్య షర్మిల నేరుగా విమర్శిస్తున్నారు.జగన్ వలనే అక్రమాస్తుల కేసుల్లో తన తండ్రి పేరును చేర్చారని ఆమె ఆరోపించారు.

## ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే జగన్‌కే ఓటు వేయాలి

### ప్రభుత్వ పథకాలు రద్దుకావాలంటే మోసకారి బాబుకే వేయాలి :కలికిరి సభలో సిఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశానికి హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు

**పీలేరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు పేద ప్రజల కోసం రద్దుకాకుండా ఎప్పటిలాగే కొనసాగాలంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని అదేవిధంగా పథకాలు రద్దుచేసి ప్రజలను మోసం చేయాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కలికిరి పట్టణంలో బస్సు యాత్రలో భాగంగా పట్టణంలో ఊరేగింపుగా వచ్చిన అనంతరం నాలుగురోడ్ల కూడలిలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలతో కలిసి ఆయన ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాలలో గెలిపిస్తే 56 నెలలుగా కొనసాగిన ప్రభుత్వ పథకాలు మరో ఐదేళ్ల పాటు విజయవంతంగా కొనసాగుతాయని అదేవిధంగా మోసగారి చంద్రబాబును నమ్మి పొరబాటున ఓటువేస్తే అఘాతంలోకి తొక్కుతారని, ప్రభుత్వ పథకాలు రద్దుకావమే కాకుండా ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని సీఎం అన్నారు. గతంలో గడిచిన 56 నెలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం 31 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని అవ్వా తాతలకు ప్రతి నెల ఆదివారమైనా కూడా ఒకటోతేదీనే పెన్షన్ పంపిణీ చేశామని , ఈబీసీ నేస్తం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామని, ఆయన అన్నారు.అదే విధంగా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గతంలో ప్రకటించిన విధానం ప్రకారం నవరత్నాలు పూర్తిగా అమలు చేశామని, మహిళలకు రక్షణ కల్పించామని, పేద కుటంబాలకు గూడు కల్పించడమే కాకుండా సన్న చిన్నకారు వ్యాపారస్తులకు ఆర్థిక సాయం అందించామని జీవన విధానంలో మెరుగుపరచడానికి రజక, వివిధ వత్తుల వారికి వడ్డీలేని రుణాలు అందించామని, ఆటోవారికి సైతం ప్రతి సంవత్సరం రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని ఆయన సభలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి మహిళకు ఆర్థిక సాయం అందించి వారి జీవనశైలిలో మార్పులు తెచ్చి కుటుంబ పోషణ కోసం వడ్డీలేని డ్వాక్రా రుణాలు అందజేసి అర్హత ఉన్న ప్రతి మహిళకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి మహిళల అభివద్ధే వైసీపీ కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా 56 నెలలు పనిచేసిన ఘనత కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీదేనని సీఎం అన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిను, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు నియోజకవర్గం లోని ఆరు మండలాల వైఎస్సార్‌పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని మోడీ, అమిత్‌షాలకు నోటీసులివ్వాలి

### బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడానికి బదులుగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాలకు ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలను ఇప్పటికే జైలులో పెట్టారని, కొత్తగా సీఎం రేవంత్‌రెడ్డిని జైలులో పెట్టేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోందని నారాయణ మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మగ్దూం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణతోపాటు నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నర్సింహ పాల్గొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా విజృంభించే వారిని ఏదోపద్ధతిలో ఇబ్బందికి గురిచేస్తూ వారిని ఇరికించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడాన్ని నారాయణ ఖండించారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలించేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా కేంద్ర పరిధిలో ఉండే ఢిల్లీ పోలీసులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారన్నారు.

# జగన్ రాకతో స్వాతంత్ర్యం కోల్పోయిన ప్రజలు

### - వివేకా హత్యకేసులో ప్రశ్నలు తప్ప సమాధానాలు లేవు - శివశంకర్‌రెడ్డి అరెస్టు తరువాతనే తప్పుడు కేసులు నమోదు - పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన డాక్టర్ సునీత

**పులివెందుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడంతో పులివెందులలోను, కడప జిల్లాలోని ప్రజలు స్వాతంత్ర్యం కోల్పోయారని, అండగా ఉండాల్సిన అన్నని దూరం పెట్టాడని, వివేకా హత్యకేసులో ప్రశ్నలు తప్ప సమాధానాలు దొరకడం లేదని, మేము తప్పు చేసి ఉంటే అధికారం ఉండి తొమ్మిది నెలల్లోనే ఎందుకు కేసు దర్యాప్తు చేయలేకపోయారని మాజీమంత్రివైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతరెడ్డి ప్రశ్నించారు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి అరెస్టు తరువాతనే వివిధ సందర్భాల్లో తప్పుడు కేసులు పెట్టారన్నారు. పులివెందుల పట్టనంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివేకా హత్య సంఘటనలపైన తలెత్తిన పలు అనుమానాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే అన్ని అపద్దాలే తప్ప ఒక్కటి కూడా నిజం ఉండదన్నారు. వివేకానందరెడ్డి 2019 మార్చి 15న హత్యకు గురయ్యారని, ఈ విషయాన్ని సాక్షి ఛానల్‌లో వివేకా గుండెపోటుతో మృతిచెందాడని స్క్రోలింగ్ పెట్టారని ఆమె అన్నారు. అదే సమయంలో హైదరాబాదులోని లోటస్‌పాండ్‌లో అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకులు, ఐఎఎస్ అధికారి అజయ్‌కల్లాం, తదితరులతో 2019 మార్చి 15న తెల్లవారుజామున సమావేశాన్ని నిర్వహిస్తుండగా 5.30గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి జగన్ దగ్గరకు వచ్చి సార్ భారతమ్మ పిలుస్తుందని చెప్పడంతో జగన్‌రెడ్డి ఇంటిలోకి వెళ్లగానే మీ చిన్నాన్న గుండెపోటుతో చనిపోయాడని భారతమ్మ జగన్‌కు చెప్పడంతో వెంటనే జగన్‌రెడ్డి ఆ సమావేశాన్ని రద్దు చేశాడన్నారు. అప్పటి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి 6.26గంటలకు వివేకా నివాసానికి చేరుకున్నారన్నారు.

అప్పటికే వివేకం సార్ ఇంటి వద్ద సుమారు 100మంది ప్రజలు ఉన్నారని చెప్పారు. కానీ అక్కడ ఒక పది మంది కూడా లేరన్నారు. ఇంటిలోకి ఎవరినీ అనుమతించకుండా రక్తపు మరకలను అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తుడిసి వేశారన్నారు. నవీన్ అనే వ్యక్తిని వైఎస్ అవినాష్ ఫోన్ చేసి కొన్ని నిమిషాలు మాట్లాడారని, ఏమి మాట్లాడారో తెలియాల్సి ఉందన్నారు. వివేకా హత్యలో పాల్గొన్న నిందితులకు ఫోన్ చేయడంతో పాటు అవినాష్ నివాసంలో ఉన్న వారితో కలిసి సమావేశాన్ని నిర్వహించారన్నారు.

ఆ తరువాత జరిగిన అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆమె వివరించారు. గతంలో దివంగత నేతలు వైఎస్ రాజారెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల దగ్గరకు వచ్చి పులివెందుల ప్రజలు మాకు అన్యాయం జరిగిందని చెప్పిన వెంటనే వారు న్యాయం చేసే వారన్నారు. కానీ ప్రస్తుతం జగన్‌రెడ్డిని కలవాలంటే ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు.

మరోసారి నిందితులకు ఓటు వేయవద్దని, కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిళారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రేపో, మాపో పదవి కోల్పోయే ఫ్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి ఉన్నాడని, వారి భయాలకు ఎవరు భయపడకుండా ప్రజలు న్యాయానికి ఓట్లు వేయాలని ఆమె కోరారు.

## వందే భారత్ రైలులో రూ.50 లక్షల నగదు పట్టివేత

**నెల్లూరు క్రైమ్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.50 లక్షలు నగదును నెల్లూరు ఆర్ పి ఎఫ్ పోలీసులు పట్టుకున్నారు.హైదరాబాదు నుండి నెల్లూరు వస్తున్న వందే భారత్ రైలులో ఇద్దరు వ్యక్తులు రూ.50 లక్షలు నగదు తరలిస్తున్నారనే సమాచారంతో ఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీ చేయగా పవన్,కుమార్ అనే వారి వద్ద నగదును పట్టుకున్నారు.పట్టుకున్న నగదును స్థానిక సి ఆర్ పి పోలీసులకు అందజేశారు.ఎటువంటి రసీదులు లేకపోవడంతో ఆ నగదును ఆదేపన్ను శాఖ అధికారులకు వారు అప్పచెప్పారు.అయితే ఈ విషయాన్ని స్థానిక సి ఆర్ పి పోలీసులు గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది.నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఒకరు హైదరబాద్ కు చెందిన వారు గాక మరొకరు నెల్లూరుకు చెందిన వారిగా పోలీసులు టుర్తించారు.వీళ్ళిద్దరూ జిల్లాలోని ప్రాంతానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే మనుషులుగా భావిస్తున్నారు.

## సిబిఐ ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరును చేర్పించింది కాంగ్రెస్ కాదు!

### - కేసుల నుంచి బయట పడటం కోసమే తండ్రి పేరును ఛార్జిషీట్‌లో జగన్ చేర్పించారు :ఏపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**_ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రధాని మోడీ చేతిలోనూ, ఇంట్లో భార్య చేతిలోనూ రిమోట్ కంట్రోల్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సి.ఆర్.సి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అని, రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్పించింది కాంగ్రెస్ పార్టీయే అని ఒక ఇంగ్లీషు ఛానెల్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్ పార్టీయే అని జగన్ చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. నిజానికి రాజశేఖరరెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే జగన్ మోహనరెడ్డి ఈ కేసుల నుంచి బయట పడటం అసాధ్యం అని ప్రస్తుతం ఏఐజీగా ఉన్న పొన్నవోలు సుధాకర్‌రెడ్డి సిబిఐ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో అదే పనిగా ఫిటిషన్లు వేశారన్నారు. దీంతో సిబిఐ రాజశేఖరరెడ్డి పేరును ఛార్జిషీట్‌లో చేర్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు గమనించాలని కోరారు. తన మనిషి అయిన పొన్నవోలు సుధాకర్ రెడ్డితో జగన్ ఈ పని చేయించారన్నారు. దానికి ప్రతిఫలంగా కేవలం ఆరు రోజుల్లోనే ఆయనకు ఏఐజిగా పదవి కట్టబెట్టారని ఆరోపించారు. కొడుకై ఉండి తన స్వార్థం కోసం జగన్ తన తండ్రి రాజశేఖరరెడ్డి పేరునే ఛార్జిషీట్‌లో చేర్పించారన్నారు. ఇది ఎంత దుర్మార్గమో, ఎంత సిగ్గుచేటో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇంత దుర్మార్గమైన చర్యకు పాల్పడటమే కాకుండా ఆ బురదను వేరే వారిపై చల్లాలను కోవడం దారుణం అన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్‌రెడ్డి జగన్ కడప ఎంపీ సీటు ఇచ్చిన కారణంగా తాను కడప బరిలో పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. పెదనాన్న, చిన్నాన్నల బిడ్డలలో ఎవరో ఒకరికి సీటు ఇచ్చి ఉంటే తాను కడపలో పోటీ చేసేదాన్ని కాదన్నారు. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని ఘోరంగా గొడ్డలితో నరికి చంపేస్తే సాక్షి పేపర్, టీవీల్లో హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పారో జగన్ మోహనరెడ్డి ఇంకా సమాధానం చెప్పలేదన్నారు.

## ప్రజలకు బంగారు భవిష్యత్తు ఇచ్చేవాడే ప్రజా నాయకుడు: చంద్రబాబు



**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రజా నాయకుడు అంటే సింహాన్ని,పులి అని చెప్పుకునే వాడు కాదని మీ పిల్లలకు బంగారు భవిష్యత్ ఇచ్చే వాడు నాయకుడని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు,కార్యకర్తలకు హామి ఇస్తున్నారని,తప్పుడు కేసులు పెట్టిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవిస్తురని,వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామన్నారు.ఇన్నాళ్లు తన మంచి తనాన్నే చూసారని ఇకపై తన కటినత్వాన్ని కుడా రాబోయే రోజుల్లో చూడబోతున్నారు, ప్రజా గళం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో ఎన్టీఆర్ కూడలిలో దెందులూరు టిడిపి కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.చంద్రబాబు మాట్లడులూ దెందులూరు వచ్చే ముందు జనసేన అధినేత పవన్‌కళా ్యణ్,బిజెపి నాయకులు సిద్దార్థ్‌సింగ్ తో కలసి కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసామని,కూటమి మ్యానిఫెస్టో అదిరిపోయిందని అన్నారు.మా కూటమి మ్యానిఫెస్టో ముందు సైకో మ్యానిఫెస్టో అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేసారు.యువతను గంజాయికి బానిస చేసే వాడు నాయకుడు కాదాన్నరు వ్యవసాయంలో పంటలు పండిస్తే గిట్టు బాటు ధర ఇవ్వలేదని అన్నారు చింతమనేని ప్రభాకర్‌పూ 43కేసులు పెట్టారని,కానీ ప్రజలు కూటమి వైపే ఉన్నారని అనా న్నరు.తండ్రి లేని బిడ్డను అని ఓట్లు అడిగి ఈ రోజు ప్రజలపై కోలుకోలేని విధంగా నాశనం చేసారని అన్నారు.నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణలను తీస్తున్నారని అన్నారు వైసిపి మ్యానిఫెస్టోలో కనీసం మద్యనిషేదం గురించి ఊస్తే లేదని అన్నారు.జె బ్రాండ్‌లతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు.నా ప్రజలకు నేరుగా బటన్ నొక్కి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,వారికి 10రూ.లు ఇచ్చి మరొక చేతితో 100 రూ.లు లాక్కొంటుందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడైన అభివృది కనబడుతుందని అన్నారు.భవన కార్మికులకుల జివితాలను నాశనం చేసారు.ఏ ఎక్క రంగాన్నికుడా ఈ ప్రభుత్వం అండగా నిలబడలేదని అన్నారు.వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ప్రజల జీవితాలను నాశనం చేసిందని అన్నారు.ప్రజారాజధాని అమరావతిని నాశనం చేసారని.సొంత కుటుంబానికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రనికి ఏం న్యాయం చేస్తాడని అన్నారు.పాదయాత్రలో అధికారంలోకి రాగనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని 9 సార్లు విద్యుత్ రెట్లు పెంచారని అన్నారు.ఆక్వా రంగానికి విద్యుత్ ధరలు తగ్గిస్తామని పూర్తిగా ఆక్వారంగాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.రాబోవు ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పూట్టా మహేష్‌యాదవ్.దెందులూరు అభ్యర్థి చింతమేనేని ప్రభకార్‌కు ఓటు వేసి గేలిపించి ప్రజలు కూటమికి అండగా నిలువలని అన్నారు.

# మనుస్మృతి రాజ్యాంగం కోసం ఆర్ఎస్ఎస్ తపన




గాంధీభవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి శాశ్వతసభ్యుడు గురుదీప్‌సింగ్ సప్పల్

## అందుకే రద్దు కోసం బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎత్తులు

## అగ్నిపథ్‌తో ఆర్మీ నిర్వీర్యానికి కుట్రలు

## కులగణనకు మోడీ, అమిత్‌షా వ్యతిరేకం

## సిడబ్ల్యుసి శాశ్వతసభ్యుడు గురుదీప్‌సింగ్ సప్పల్

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఆర్ఎస్ఎస్ బిజెపి రాజ్యాంగం హిందు వ్యతిరేకంగా ఉందని దానిని మార్పుచేసేందుకు ఎత్తులు వేస్తున్నదని సిడబ్ల్యుసి శాశ్వత సభ్యుడు గురుదీప్ సప్పల్ ఆరోపించారు. గాంధీభవన్‌లో మంగళవారం మీడియా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులఘనన చేపట్టి రిజర్వేషన్ పెంచుతామని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు పెంచాలంటే కులాల లెక్కలు తప్పకుండా కావాలని కోర్ట్ ఆఫ్ కమిషన్ నియమించాలని ఉన్నతన్యాయస్థానం చెప్పింది కానీ మోడీ పదేళ్లుగా కుట్రపూరితంగా కులగణన చేయడం లేదని ఆయన ఆరోపించారు. బిజెపి మోడీ అమిత్‌షా కులగణనకు వ్యతిరేకులని నిందించారు. ఆర్ఎస్ఎస్ మనుస్మృతిని రాజ్యాంగంగా చేయాలనే తపనతో ఉందని ఆరోపంచారు. బిజెపికి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని గురుదీప్ సప్పల్ జోస్యం చెప్పారు. బిజెపి ఆర్ఎస్ఎస్ ఎజెండా రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగంలో అందరు స మానం అని ఉండటంతో ఆర్ఎస్ఎస్‌కు ఇది నచ్చడం లేదని ఆయన తెలిపారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్మీని మోడీ నిర్వీర్యం చేశారు. అగ్నిపథ్ పేరుతో యువకుల జీవితాల్లో అనిశ్చితి పెంచారు. దేశంలో 30లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. పదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేదు అని ఆయన అన్నారు. అందరికి సమాన అవకాశాలు కల్పించాలని ప్రజలందరికి హక్కులు కల్పించాలని రాజ్యాంగంలో ఉండటమే వారికి నచ్చడంలేదని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ శక్తులను బలోపేతం చేశారు కానీ పబ్లిక్ రంగ సంస్థలు నిర్వీర్యం చేశారని గురుదీప్ సప్పల్ అన్నారు.

# స్కాంలపై నడిచే పార్టీ కాంగ్రెస్

## బిజెపిఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ స్కాంల మీద నడిచే పార్టీ అని బిజెపిఎల్పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పథకాల పైన నడిచే పార్టీ బిజెపి అన్నారు. బైంసాలో జరిగిన కుభీర్, బైంసా మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు పథకాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఏ పథకం అయినా అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. ప్రజలకు మోసం చేసిన గద్దె నెక్కిన నాయకుడు రేవంత్‌రెడ్డి అన్నారు.

ఎన్నికలలో ప్రజలకు పథకాలు ఇస్తామని ఓట్లు దండుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసి రైతులకు అండగా ఉంటామన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండే పార్టీ బిజెపి పార్టీ అన్నారు. కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడటం చారిత్రక అవసరం అన్నారు. రిజర్వేషన్‌ల విషయంలో కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ మహిళా రిజర్వేషన్‌తో పాటు ఉన్నత వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికోసం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషను అమలు పరిచిన ఘన చరిత్ర బిజెపిదే అన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియోను మార్ఫింగ్ చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో, అబ్యహస్తంలో విద్యా జ్యోతుల పథకం కింద ఇంటర్ పాసైన ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులకు రూ.15వేలు, పదవ తరగతి విద్యార్థులుకు రూ.10వేలు ఇస్తామని చెప్పారని, తక్షణమే వారికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలలో డిగ్రీకి రూ.25వేలు, పిజికి రూ.లక్ష రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ పరీక్షలలో నిర్మల్ జిల్లా అత్యధికంగా 99.05శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలవడం హర్షనీయం అన్నారు.

# కెసిఆర్‌ను చూస్తే గోబెల్ మళ్లీ పుట్టాడనిపిస్తోంది

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఎక్స్ వేదికపై ట్వీట్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీ మూసేస్తున్నట్లు దిక్కుమాలిన, దివాళాకోరు ప్రచారం చేయడం కెసిఆర్ దిగజారుడుతనానికి పరాకాష్ట అని ముఖ్య మంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను చూస్తే గోబెల్ మళ్లీ పుట్టాడనిపిస్తుందని ఆయన అన్నారు. మొన్న సూర్యపేటలో, నిన్న మహబూబ్‌నగర్‌లో, ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే నెలలోనూ యూనివర్సిటీ చీఫ్‌వార్డెన్ వేసవి సెలవులకు సంబంధించి నెలరోజులపాటు హాస్టళ్లు మెస్‌లు మూసివేడయం గురించి ఇటువంటి నోటీసులు జారీచేశారు. 12మే 2023 నుంచి 5 జూన్ 2023 వరకు విద్యుత్ నీటికొరత గురించి ప్రస్తావించారని చరిత్రను గుర్తు చేశారు.

# 'షష్టిపూర్తి కలాల'కు మాతృవందనం

## మాతృమూర్తులను సన్మానించడం వారి ఆశీస్సులు పొందడమే :

## పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య తంగెడ కిషన్‌రావు




మాతృవందన పురస్కార స్వీకర్తలైన షష్టిపూర్తి కలాల మహిళా సాహితీమూర్తులతో దర్యానిరావు, కిషన్‌రావు, రమేష్, హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మహిళా సాహితీమూర్తుల షష్టి పూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలతో సత్కారమంటే వారిని సన్మానించడం కాదు... వారి నుండి ఆశీస్సులు పొందడమేనని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్ రావు అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అయినంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మహిళా సాహిత్యమూర్తుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాల ప్రదాన ఘనసత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షు రాలు ఆచార్య కవిత దర్యానిరావు, ఆచార్య తంగెడ కిషన్ రావు విశిష్ట అతిథులు రాష్ట్రపతి నిలయం మేనేజర్ డా. కె.రజనీప్రియ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, రాణి నల్లమోతు తదితరులతో కలిసి సాహితీమూర్తులైన 43 మంది మహిళామణుల షష్టిపూర్తి కలాలకు మాతృవందనం పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు గొప్ప టానిక్ వంటివి, ఆరోగ్య ప్రదాతలని, అన్నింటికీమించి తెలుగు విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు, సాహిత్యప్రియులందరికీ స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. భట్టు రమేష్ స్వాగతోపన్యాసంలో ఈనాటి 43 మంది మాతృవందనం పురస్కార గ్రహీతలు షష్టిపూర్తి కలాలే కాకుండా వివిధ కళారూపాల్లో నిష్ణాతులు కూడా ఉన్నారని, మహిళామూర్తుల్లోని వివిధ రకాల ప్రతిభా పాటవాలను గుర్తించి పైకితీసుకురావచ్చే ఈ మూడేళ్లలో వంద మందికి మాతృ వందనం పురస్కారాలు అందించడమే నిదర్శనమన్నారు. మామిడి హరికృష్ణ అమ్మలకు మనం ఏమీచేసినా, ఎంతచేసినా తక్కువే అని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అమ్మలకు మించిన గొప్ప ప్రణాళికా రూపకర్తలుండరని, కుటుంబాన్ని ఒడిదుడుకులు లేకుండా సజావుగా నడిపిస్తూ అభ్యుదయ మార్గంలో పయనించేందుకు మూలకారకులు మార్గదర్శకులు వారేనని కొనియాడారు. మాతృవందన పురస్కార స్వీకర్తల్లో డా. పుట్టపర్తి నాగపద్మిని, డా. తిరుమల నీరజ, తెన్నేటి మాణిక్యాంబ, గౌరి తంగబేలు, ఆకెళ్ళ విశాలాక్షి, మాడభూషి లలితాదేవి, అరుణావ్యాస్, డా. రాజేశ్వరి దివాకర్ల, సత్యవాణి, ద్రోణంరాజు సుబ్బలక్ష్మి తదితరులున్నారు.

# కార్మికుల హక్కులు కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## మే డే సందర్భంగా

## మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కార్మికులే ప్రగతి నిర్మాతలనీ, వారి భాగస్వామ్యం లేకుండా ఏ వ్యవస్థ కూడా అభివృద్ధి చెందలేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు మనం చూస్తున్న దేశ రూపురేఖలు తమ రక్తాన్ని స్వేదంగా చిందించిన కార్మికుల ఆనవాళ్లని పేర్కొన్నారు. బుధవారం మేడే సందర్భంగా విడుదల చేసిన మీడియా ప్రకటనలో ఆర్థిక దోపిడీ, అసమానతలను రూపుమాపి సమసమాజ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. అనేక ప్రభుత్వ రంగసంస్థలను స్థాపించి కోట్లాది మందికి ఉపాధిని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కనీస వేతన చట్టం ఉపాధి హామీ పథకాలు కార్మిక సంక్షేమం, వికాసం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి మచ్చు తునకలని పేర్కొన్నారు.

# రాజప్ప ఆత్మహత్యకు ఆర్టీసీ అధికారులు కారణం కాదు

## టిఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరు డిపోలో శ్రామిక్‌గా పనిచేస్తున్న టి.రాజప్ప ఆత్మహత్యపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ స్పష్టం చేశారు. ఆర్టీసీ అధికారుల వేధింపుల వల్లే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడనే వార్తలలో ఏమాత్రం వాస్తవం లేదనీ, ఈ నిరాధారమైన వార్తలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా 2013లో డ్రైవర్‌గా ఆర్టీసీలో చేరిన రాజప్ప ఆరోగ్య సమస్యల కారణంగా అన్‌ఫిట్ అయ్యారనీ, 2018 నుంచి శ్రామిక్‌గా డిపోలో పని చేస్తున్నారని వివరించారు. గత నెలలో అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రాజప్ప 12 రోజులు విధులకు గైర్హాజర్ అయ్యారనీ, అయినా ఆయనకు డ్యూటీ కేటాయించడం జరిగిందన్నారు. గత మూడు రోజులుగా విధులకు హాజరు కావడం లేదనీ, ఈ నేపథ్యంలోనే వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని తన స్వగ్రామం దౌలతాపూర్‌లో సోమవారం రాత్రి రాజప్ప ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందన్నారు. రాజప్ప ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమనీ, కుటుంబ సమస్యల వల్ల ఆత్మహత్యకు పాల్పడితే దానికి సంస్థ అధికారులు బాధ్యులని ఆరోపించడం సరైంది కాదన్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు సాగిస్తున్నారని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు. .

# టిఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

## త్వరలో సిసిఎస్ ఫండ్ చెల్లింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది . ఆర్టీసీ ఉద్యోగులు రుణపరపతి సహకార సంఘం (సీసీఎస్)లో దాచుకున్న పొదుపు సొమ్మును వెనక్కి తీసుకునేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారికి చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించింది. వారం పది రోజుల్లో ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిసింది. టీఎస్ ఆర్టీసీలో ఉద్యోగులు, కార్మికులు కలిసి రుణపరిమితి సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రతీ నెల వేతనంలో నుంచికొంత సొమ్మును సీసీఎస్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు తక్కువ వడ్డీతో రుణం తీసుకుంటారు. సభ్యత్వం రద్దు చేసుకున్నప్పుడు లేదా ఉద్యోగ విరమణ పొందినపుడు వారి సొమ్మంతా వడ్డీతో కలిపి వెనక్కి వస్తుంది. ఈ సొమ్మును ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం వాడేసుకుంది. దీంతో 2020 అక్టోబర్ నుంచి అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. గతంలో సీసీఎస్‌లో 51 వేల మంది సభ్యులుగా ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 31 వేలకు మాత్రమే పరిమితమైంది. అసలు, వడ్డీ కలిపి ఆర్టీసీ యాజమాన్యం తమకు రూ.1130 కోట్లు ఇవ్వాలని సిసిఎస్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో టీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ప్రస్తుతానికి రూ.150 కోట్లు చెల్లించింది. కార్మికుల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 10600 వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో రుణం కోరుతూ వచ్చిన దరఖాస్తులు 6,800 కాగా, ఉద్యోగ విరమణ చెందిన వారివి 1000, సభ్యత్వం రద్దు చేసుకున్న ఉద్యోగుల నుంచి 2800 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

లోన్ అప్లికేషన్ల కోసం రూ.200 కోట్లు, పదవీ విరమణ, సభ్యత్వం రద్దు చేసుకున్న వారికి రూ.90 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. వీటిలో యాజమాన్యం ఇచ్చినవి రూ.150 కోట్లు కాగా, సీసీఎస్ మరో రూ.150 కోట్లను రుణంగా తీసుకుంటోంది. దీంతో దరఖాస్తుదారులకు అవసరమైన నిధులు సర్దుబాటు అవుతున్నాయని సమాచారం.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్‌పై మోడీ ఆరోపణలకు ఆధారాలు చూపాలి

## ఘర్‌వాపసీతో కాంగ్రెస్ సంస్థాగతంగా బలోపేతం

## రేవంత్‌ను తిడితేనే టివిల్లో కనపడతానని హరీశ్ ఆరాటం

## కెసిఆర్ మాటలకు విలువలేదు: జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తాళిబొట్టు తెంచి ముస్లింలకు ఇస్తారని కాంగ్రెస్ మేనిఫెస్టోలో లేని అంశాలు ఉన్నట్లుగా ప్రధానిహోదాలో మోడీ రాజ స్థాన్‌లో ఆరోపణలు చేశారని వాటిపై ఒక్క ఆధారం ఉంటే చూపాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి నిలదీశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆదిలా బాద్ డిసిసి మాజీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ టిఇ సి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గండ్రత్‌సుజాత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి సమక్షంలో చేరారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాంతయ్యతోపాటు 150మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఆదిలాబాద్ సీనియర్ నేతలు గతంలో కంది శ్రీనివాసరెడ్డికి టికెట్ కేటాయించడంతో అలకవహించి పార్టీకి రాజీనామాచేశారు. వారి చేరిక సందర్భంగా టిపిసిసివర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఘర్‌వాపసీ నాయకుల వల్ల ఆదిలాబాద్ నుంచి మొదలు కొని అలంపూర్ వరకు కాంగ్రెస్‌పార్టీ సంస్థాగతంగా సంజీవరెడ్డిలను తిరిగి పార్టీలోకి చేర్చుకున్నారు. వనపర్తి నుంచి పెద్ద ఎత్తున స్టేట్ ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ చిన్నారెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్‌కు చెందిన నాయకలు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. బిజెపి నేతలు అమిత్‌షాకు, మోడీకి ఓడిపోతామనే భయంపట్టుకొందని అందుకే ఢిల్లీనుంచి పోలీసులను గాంధీభవన్‌కు పంపారని ఆరోపించారు. మోడీ అబద్దాలు నిజం అన్నట్లు గోబెల్ ప్రచారం చేస్తున్నారని ఎన్నికల కమీషన్ ఎందుకు ఆయనకు నోటీసులు ఇవ్వడలేదని ఆయన ప్రశ్నించారు.

ఎలక్షన్ కమిషనర్‌ను ఇంటి నౌకర్‌గా బిజెపి బావిస్తుందని ఇది పద్ధతి కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి ఒకటే అని కెసిఆర్ చేసే మాటలకు విలువలేదని బిజెపి కాంగ్రెస్‌తో కలుస్తుందా పుట్టకతోనే శత్రువులం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ రాజకీయం ముందు బిజెపి బచ్చా అని ఆయన ఎగతాళి చేశారు. హరీష్‌రావు రేవంత్‌పై మాట్లాడకపోతే టివిలలో కనపడడు అందుకే మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.



అడ్డగుట్టలో ప్రచారం చేస్తున్న కే ంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# మోడీ సర్కార్‌కు మళ్లీ అధికారం కోసం బిజెపిని గెలిపించాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సికిందరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులతో మంగళవారం కేంద్ర మంత్రి, సికిందరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశంలో కొనసాగుతున్న పారదర్శకమైన, ప్రజాస్వామ్యపాలన గురించి చెప్పారు. న్యాయవాదులు బిజెపికి మద్దతు ఇవ్వాలని సికిందరాబాద్ నుంచి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులను కిషన్‌రెడ్డి సన్మానించారు.

**అడ్డగుట్టలో..**

పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే మళ్లీ ప్రభు త్వం ఏర్పాటు చేయబోతున్నదని, మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అడ్డగుట్టలో పాదయాత్ర జరిపారు. కార్యక్రమంలో గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, మహంకాలి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, నాయకులు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 287 మంది ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు 10/10 జిపిఎ

## మొత్తంగా 8,883 మందికి 10/10

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ స్కూళ్లలో చదివిన పిల్లలు కూడా 10/10 గ్రేడ్ పాయింట్ యావరేజ్(జీపీఏ) సాధించి తాము కూడా ప్రైవేటు స్కూల్ పిల్లలకేం తక్కువ కాదని నిరూపిం చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో చదివిన వారిలో 17మంది.. జిల్లా పరిషత్ స్కూల్‌లో చదివిన పిల్లల్లో 212 మంది, ఎయిడెడ్ స్కూల్స్‌లో చదివిన వారిలో 58మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరైన వారిలో 91.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 8883 మంది 10/10 జీపీఏ సాధించారు., బీసీ గురుకులాల్లో 386 మంది, కేజీబీవీల్లో 32 మంది, మోడల్ స్కూల్స్‌లో 137 మంది, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 89 మంది, మైనారిటీ గురుకులాల్లో 79 మంది, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 201 మంది, గిరిజన గురుకులాల్లో 36 మంది, ప్రైవేటు స్కూల్స్‌లో 7635 మంది 10/10 జీపీఏ సాధించారు. గత యేడాది కంటే ఈ ఏడాది 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు రాష్ట్రంలో పెరిగాయరు. గత ఏడాది 6163 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా.. ఈ ఏడాది 8883 మంది మాత్రే 10 జీపీఏ సాధించారు.

**గత యేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత**

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో 91.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అయితే ఇది 2022-23 విద్యా సంవత్సరంతో పోల్చితే ఎక్కువగా ఉంది. గత ఏడాది 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. అంటే గత ఏడాది కంటే 4.71 శాతం ఉత్తీర్ణత పెరిగింది.

**గత ఐదు సంవత్సరాల్లో ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత శాతం వివరాలు**

| సంవత్సరం | ఉత్తీర్ణతా శాతం |
|---|---|
| 2023-24 | 91.31 |
| 2022-23 | 86.6 |
| 2021-22 | 90 |
| 2020-21 | 100 (పరీక్షలు నిర్వహించలేదు) |
| 2019-20 | 100 (పరీక్షలు రద్దు) |
| 2018-19 | 92.43 |

# ఆహార ధాన్యాల వృద్ధిలో అగ్ర భాగాన తెలంగాణ

## స్టాటిస్టిక్స్ ఆఫ్ రిజర్వ్ బ్యాంక్ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటులో తెలంగాణ అగ్ర భాగాన నిలిచింది. 2014-15తో పోలిస్తే 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణ 11.6 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌లో తాజాగా వెల్లడించింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటులో తెలంగాణ మరే ఇతర రాష్ట్రానికి అందనంత ఎత్తులో ఉన్నట్లు వివరాల్లో పేర్కొంది. విస్తీర్ణం, జనాభా పరంగా పెద్దవైన రాష్ట్రాలు తెలంగాణ వృద్ధి రేటును అందుకోలేక పోయాయి. ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రాలైన పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోనూ ఆహార ధాన్యాల వృద్ధి రేటు తక్కువగానే ఉండటం విశేషం. ఇదే సమయంలో తెలంగాణలో ఆహార ధాన్యాల వృద్ధి రేటు జాతీయ సగటు వృద్ధి రేటు కన్నా రెంటింపు నమోదైంది. జాతీయ సగటు వృద్ధి రేటు 3.288 శాతం కాగా, తెలంగాణ వృద్ధి రేటు అంతకన్నా రెట్టింపు ఎక్కువగా చోటు చేసుకుంది. ఆహార ధాన్యాల వృద్ధి రేటులో వివిధ రాష్ట్రాల వివరాలను పరిశీలిస్తే తెలంగాణలో 2014-15లో 71.14 లక్షల టన్నులు ఉండగా, 2021-22లో అది 1.53 కోట్ల టన్నులకు పెరిగింది. అలాగే పంజాబ్ 2.66 కోట్ల టన్నుల నుండి 2.82 కోట్ల టన్నులకు, ఒడిశా 89.80 లక్షల టన్నుల నుండి 95.23 లక్షల టన్నులు, ఛత్తీస్‌గఢ్ 74.63 లక్షల టన్నుల నుండి 90.23 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్ 1.04 కోట్ల టన్నుల నుండి 1.10 కోట్ల టన్నులు, హర్యానా 1.52 కోట్ల టన్నుల నుండి 1.62 కోట్ల టన్నులు, మధ్యప్రదేశ్ 2.86 కోట్ల టన్నుల నుండి 3.93 కోట్ల టన్నులు, మహారాష్ట్ర 1.13 కోట్ల టన్నుల నుండి 1.66 కోట్ల టన్నులు, ఉత్తరప్రదేశ్ 2014-15లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 5 కోట్ల టన్నులు ఉండగా, 2021-22 ఆర్థిక సంవత్సరంలో అది 5.61 కోట్ల టన్నులకు పెరుగుదల నమోదైంది.

# మాదిగల చిరకాల స్వప్నం నెరవేర్చేది మోడీయే

## 'వర్గీకరణ' కోసం 30 యేళ్లుగా మొరపెట్టుకున్నా ఏ నేత స్పందించలేదు

## ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**వికారాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మాదిగల చిరకాల స్వప్నం నెరవేర్చేది నరేంద్ర మోడీయేనని, ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన మోడీకే మాదిగల మద్దతు అని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చిగుర్లపల్లి మైదానంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బీజేపీకి మద్దతుగా మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. అంతకుముందు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ చేయాలని 30 యేళ్లుగా ఎంతోమంది నేతలకు మొరపెట్టుకున్నానని, ఏ ఒక్కరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 నవంబర్‌లో ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగల బహిరంగ సభ నిర్వహించామని, ఆ సభకు మోడీ హాజరై ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని అక్కన చేర్చుకుని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 30 ఏండ్ల పోరాట ఫలితం దక్కాలంటే మరోసారి నరేంద్రమోడీ ప్రధాని కావాలని, మోడీ ప్రధాని కావాలంటే చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మాదిగలు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను కలిశానని, తలూపి మాట తప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విషయానికి వస్తే..మంత్రి వర్గంలోనే దళిత నాయకులకు అవకాశం ఇవ్వలేరని, ఎస్సీ వర్గీకరణ సమస్యను ఎలా పరిష్కరిస్తారని ఎద్దేవా చేశారు. చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణకు మోడీ మాట ఇచ్చారని, ఇచ్చిన మాట తప్పక నెరవేరుస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ జిల్లా అద్యక్షులు కోకట్ మాధవరెడ్డి, బీజేపీ నాయకులు వడ్ల నందు, నవీన్‌కుమార్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ




# ఆంధ్రప్రదేశ్ ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు

| అసెంబ్లీ నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| **శ్రీకాకుళం జిల్లా** | | | |
| ఇచ్ఛాపురం | పిరియా విజయం | బెందాళం అశోక్ | ఎం.చక్రవర్తి రెడ్డి |
| పలాస | సిదిరి అప్పలరాజు | గౌతు శిరీష | ఎం.త్రినాధ్ బాబు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ | కె.అచ్చెన్నాయుడు | కిల్లి కృపారాణి |
| పాతపట్నం | రెడ్డి శాంతి | మామిడి గోవిందరావు | కె.వెంకట్రావు |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు | గొండు శంకర్ | పి.నాగభూషణ్‌రావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం | కూన రవికుమార్ | ఎస్ అన్నాజీరావు |
| ఎచ్చెర్ల | జి కిరణ్‌కుమార్ | ఎన్ ఈశ్వరరావు(బిజెపి) | కే.మల్లేశ్వరరావు |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ | బి.రమణమూర్తి | ఎం.నరసింహమూర్తి |
| రాజాం | టి.రాకేష్ | కె.మురళీమనోహర్ | రాజవర్ధన్ |
| పాలకొండ | వి.కళాభారతి | ఎన్.జయకృష్ణ(జెఎస్‌పి) | వి.చంటిబాబు |
| **విజయనగరం జిల్లా** | | | |
| కురుపాం | పుష్పవాణిశ్రీ | బి.జగదీశ్వరి | ఎం.రమణ(సిపిఎం) |
| పార్వతీపురం | ఎ.జోగారావు | విజయచంద్ర | బత్తిన మోహన్‌రావు |
| సాలూరు | పి.రాజన్నదొర | జి.సంధ్యారాణి | ఎం.మోహన్‌రావు |
| బొబ్బిలి | చిన అప్పలనాయుడు | రంగారావు | ఎం.పుష్పారావు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ | కిమిడి కళావెంకట్రావు | ఎం.విద్యాసాగర్ |
| గజపతినగరం | బొత్స అప్పలనర్సయ్య | కే.శ్రీనివాస్ | డి.శ్రీనివాస్ |
| నెల్లిమర్ల | బి.అప్పలనాయుడు | నాగమాధవి (జెఎస్‌పి) | రమేష్‌కుమార్ |
| విజయనగరం | కే.వీరభద్రస్వామి | ఎ.విజయలక్ష్మి | ఎస్.సతీష్‌కుమార్ |
| ఎస్ కోట | కె.శ్రీనివాసరావు | కె లలిత కుమారి | గెదెల తిరుపతి |
| **విశాఖపట్నంజిల్లా** | | | |
| భీమిలి | ముత్తంశెట్టిశ్రీనివాసరావు | గంటా శ్రీనివాసరావు | ఎవి ధర్మరాజు |
| విశాఖ ఈస్ట్ | ఎంవివిసత్యనారాయణ | వి.రామకృష్ణబాబు | గుత్తుల శ్రీనివాసరావు |
| విశాఖ సౌత్ | వి.గణేష్‌కుమార్ | వంశీకృష్ణ (జెఎస్‌పి) | వి.సంతోష్ |
| విశాఖ నార్త్ | కేకే రాజు | విష్ణుకుమార్‌రాజు(జెఎస్‌పి) | ఎల్.రామారావు |
| విశాఖ వెస్ట్ | ఆదారి ఆనంద్ | పీజీవిఆర్ నాయుడు | అత్తిలి విమల (సిపిఐ) |
| గాజువాక | గుడివాడ అమర్నాథ్ | పి.శ్రీనివాసరావు | ఎం.జగ్గునాయుడు(సిపిఎం) |
| చోడవరం | కరణం ధర్మశ్రీ | కేఎస్ఎన్ఎస్ రాజు | జగత్ శ్రీనివాస్ |
| మాడుగుల | అనురాధ | బి. సత్యనారాయణమూర్తి | బిబిఎస్ శ్రీనివాసరావు |
| అరకు | మత్స్యలింగం | పొంగిరాజారావు (బిజెపి) | శెట్టి గంగాధరస్వామి |
| పాడేరు | ఎం.విశ్వేశ్వరరావు | గిడ్డి ఈశ్వరి | ఎస్.బుల్లిబాబు |
| అనకాపల్లి | ఎం.భరత్‌కుమార్ | కె.రామకృష్ణ(జెఎస్‌పి) | ఇ.గంగాధరరావు |
| పెందుర్తి | ఎ.అదీప్ రాజు | పంచకర్ల రమేష్ | పి.భగత్ |
| యలమంచిలి | యు.రమణమూర్తిరాజు | విజయ్‌కుమార్(జెఎస్‌పి) | నరసింగరావు |
| పాయకరావుపేట | కే.జోగులు | వి.అనిత | బోని తాతారావు |
| నర్సీపట్నం | పి.ఉమాశంకర్‌గణేష్ | సిహెచ్ అయ్యన్నపాత్రుడు | ఆర్.శ్రీరామమూర్తి |
| **తూర్పుగోదావరి జిల్లా** | | | |
| తుని | దాడిశెట్టి రాజా | యనమల దివ్య | జి.శ్రీనివాసరావు |
| ప్రత్తిపాడు | వరుపుల సుబ్బారావు | వరుపుల రత్నప్రభ | ఎన్‌వివి సత్యనారాయణ |
| పిఠాపురం | వంగా గీత | పవన్ కల్యాణ్ (జనసేన) | ఎం.సత్యానందరావు |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు | పంతం నానాజీ (జెఎస్‌పి) | పిల్లి సత్యలక్ష్మి |
| పెద్దాపురం | దవులూరి దొరబాబు | నిమ్మకాయల చినరాజప్ప | టి.దొరబాబు |
| అనపర్తి | పత్తిసూర్యనారాయణరెడ్డి | ఎన్.రామకృష్ణారెడ్డి(బిజెపి) | శ్రీనివాసరావు |
| కాకినాడ సిటీ | ద్వారంపూడిచంద్రశేఖర్‌రెడ్డి | వి.వెంకటేశ్వరరావు | నూకరాజు |
| రామచంద్రపురం | పిల్లి సూర్యప్రకాశ్ | వాసంశెట్టి సుభాష్ | కోట శ్రీనివాసరావు |
| ముమ్మిడివరం | పి.వెంకటసతీష్ కుమార్ | దాట్ల సుబ్బరాజు | పి.ధర్మారావు |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ | ఎ. ఆనందరావు | ఎ.సుభాషిణి |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు | దేవ వరప్రసాద్(జెఎస్‌పి) | ఎన్.ప్రసన్నకుమార్ |
| పి గన్నవరం | వి.వేణుగోపాల్ | సత్యనారాయణ(జెఎస్‌పి) | కొండేటి చిట్టిబాబు |
| కొత్తపేట | చిర్ల జగ్గారెడ్డి | బండారు సత్యానందరావు | రైతు ఈశ్వరరావు |
| మండపేట | తోట త్రిమూర్తులు | వి.జోగేశ్వరరావు | కే.ప్రభాకర్‌రావు |
| రాజానగరం | జక్కంపూడి రాజా | బి.బలరామకృష్ణ(జెఎస్‌పి) | ఎం.వెంకటశ్రీనివాస్ |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ | ఆదిరెడ్డి వాసు | బోడా వెంకట్ |
| రాజమండ్రి రూరల్ | సిహెచ్ వేణుగోపాల కృష్ణ | గోరంట్ల బుచ్చయ్యచౌదరి | బి.మురళీధర్ |
| రంపచోడవరం | ఎన్.ధనలక్ష్మి | మిరియాల శిరీష | లోతా రామారావు(సిపిఎం) |
| **పశ్చిమగోదావరి జిల్లా** | | | |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు | ముప్పిడి వెంకటేశ్వరరావు | అరుణకుమార్ |
| నిడదవోలు | జి.శ్రీనివాసనాయుడు | కందుల దుర్గేష్(జెఎస్‌పి) | పెద్దిరెడ్డి సుబ్బారావు |
| ఆచంట | సిహెచ్.శ్రీరంగనాధరాజు | పితానిసత్యనారాయణ | ఎన్‌వి సత్యనారాయణ |
| పాలకొల్లు | జి.శ్రీహరి గోపాలరావు | నిమ్మల రామానాయుడు | కే అర్జునరావు |
| నరసాపురం | ఎం.ప్రసాదరావు | బొమ్మిడినాయకర్(జెఎస్‌పి) | కె.ఉదయ భాస్కర్ |
| భీమవరం | గ్రంధి శ్రీనివాస్ | పి.ఆంజనేయులు(జెఎస్‌పి) | ఆంకం సీతారాము |
| ఉండి | నరసింహరాజు | రఘురామ కృష్ణంరాజు | గోపాలకృష్ణమ్ |
| తణుకు | కారుమూరి నాగేశ్వరరావు | ఎ.రాధాకృష్ణ | కదిలి రామారావు |
| తాడేపల్లిగూడెం | కొట్టు సత్యనారాయణ | బి. శ్రీనివాస్(జెఎస్‌పి) | ఎం.శేఖర్ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు | పి.ధర్మరాజు (జెఎస్‌పి) | పి.హరికుమారరాజు |
| దెందులూరు | అబ్బయ్యచౌదరి | చింతమనేని ప్రభాకర్ | ఆలపాటి నరసింహమూర్తి |
| ఏలూరు | ఆళ్ల కృష్ణ శ్రీనివాస్ | బి.రాధాకృష్ణ | బి.వెంకటేశ్వరరావు |
| గోపాలపురం | తానేటి వనిత | మద్దిపాటి వెంకటరాజు | ఎన్.మార్లిన్ లూథర్ |
| పోలవరం | రాజ్యలక్ష్మి | చిర్రి బాలరాజు(జెఎస్‌పి) | దువ్వెల సృజన |
| చింతలపూడి | కంభం విజయరాజు | ఎస్ రోషన్‌కుమార్ | విఆర్ ఎలీజా |
| **కృష్ణాజిల్లా** | | | |
| తిరువూరు | ఎన్.స్వామిదాస్ | కే శ్రీనివాసరావు | తాంతియా కుమార్ |
| నూజివీడు | ఎంవివి అప్పారావు | కొలను పార్థసారథి | మరిదు కృష్ణ |
| గన్నవరం | వల్లభనేని వంశీమోహన్ | యార్లగడ్డ వెంకట్రావు | కే.వెంకటేశ్వరరావు సిపిఎం |
| గుడివాడ | కొడాలి వెంకటేశ్వరరావు | వెనిగండ్ల రాము | వద్దాది గోవిందరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వంరావు | కామినేని శ్రీనివాస్(బిజెపి) | బొడ్డు నోబెల్ |
| పెడన | ఉప్పాల రాము | కాగిత కృష్ణప్రసాద్ | శొంఠి నాగరాజు |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణకుమార్ | కొల్లు రవీంద్ర | అబ్దుల్ మతీన్ |
| అవనిగడ్డ | సింహాద్రి రమేష్‌బాబు | ఎం.బుద్ధప్రసాద్(జెఎస్‌పి) | ఎ.శ్రీరామమూర్తి |
| పామర్రు | కె.అనిల్‌కుమార్ | వర్ల కుమార్‌రాజా | డివై దాస్ |
| పెనుమలూరు | జోగి రమేష్ | బోడె ప్రసాద్ | ఎ.సుబ్రహ్మణ్యం |
| విజయవాడ వెస్ట్ | షేక్ ఆసిఫ్ | సుజనా చౌదరి | జి.కోటేశ్వరరావు |
| విజయవాడ సెంట్రల్ | వెల్లంపల్లి శ్రీనివాస్ | బొండా ఉమ | సిహెచ్ బాబూరావు |
| విజయవాడ ఈస్ట్ | దేవినేని అవినాశ్ | గద్దె రామ్మోహన్‌రావు | పి.నాంచారయ్య |
| మైలవరం | తిరుపతిరావు | వసంత కృష్ణప్రసాద్ | బొర్రా కిరణ్ |
| నందిగామ | ఎం.జగన్మోహన్‌రావు | తంగిరాల సౌమ్య | మందా వజ్రయ్య |
| జగ్గయ్యపేట | సామినేని ఉదయభాను | శ్రీరామ్ రాజగోపాల్ | కర్నాటి అప్పారావు |
| **గుంటూరు జిల్లా** | | | |
| మంగళగిరి | మురుగుడు లావణ్య | నారా లోకేష్ | జొన్నా శివశంకర్ (సిపిఎం) |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ | ధూళిపాళ్ల నరేంద్ర | జక్కా రవీంద్రనాథ్ |
| వేమూరు | వి.అశోక్‌బాబు | నక్కా ఆనంద బాబు | బి.సుబ్బారావు |
| రేపల్లె | ఈపూరు గణేష్ | అనగాని సత్యప్రసాద్ | ఎం.శ్రీనివాసరావు |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ | ఎన్.మనోహర్(జెఎస్‌పి) | చందు సాంభశివుడు |
| బాపట్ల | కోన రఘుపతి | వి.నరేంద్ర వర్మ | గంటా అంజిబాబు |
| ప్రత్తిపాడు | బి.కిరణ్‌కుమార్ | బి.రామాంజనేయులు | కే.వినయ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడుదల రజని | పి.మాధవి | ఆర్ జాన్‌బాబు |
| గుంటూరు ఈస్ట్ | నూర్ ఫాతిమా | మహ్మద్ నజీర్ | షేక్ మస్తాన్ వలీ |
| చిలకలూరిపేట | మనోహర్‌నాయుడు | ప్రత్తిపాటి పుల్లారావు | ఎం.రాధాకృష్ణ |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి | పి.అరవిందబాబు | షేక్ మహబూబ్‌బాష |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు | కన్నా లక్ష్మినారాయణ | చుక్కా చంద్రపాల్ |
| వినుకొండ | బి.బ్రహ్మనాయుడు | జీవీ ఆంజనేయులు | చెన్నా శ్రీనివాసరావు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి | శ్రీనివాసరావు | టి.యలమందారెడ్డి |
| మాచర్ల | పిన్నెల్లి రామకృష్ణారెడ్డి | జూలకంటిబ్రహ్మానందరెడ్డి | వై.రామచంద్రారెడ్డి |
| తాడికొండ | మేకతోటి సుచరిత | తెనాలి శ్రావణ్‌కుమార్ | మంచాల సుశీల్ రాజా |
| **ప్రకాశం జిల్లా** | | | |
| యర్రగొండపాలెం | తాటిపర్తి చంద్రశేఖర్ | జి.ఎరిక్షన్‌బాబు | బూదాల అజిత్‌రావు |
| దర్శి | బి.శివప్రసాద్‌రెడ్డి | గొట్టిపాటి లక్ష్మి | పి.కొండారెడ్డి |
| పర్చూరు | యడం బాలాజీ | ఏలూరు సాంబశివరావు | శివశ్రీ లక్ష్మిజ్యోతి |
| అద్దంకి | పి.చిన్నహనిమిరెడ్డి | గొట్టిపాటి రవికుమార్ | ఎ.కిశోర్‌బాబు |
| చీరాల | కరణం వెంకటేశ్ | ఎంఎం కొండయ్య | ఆమంచి కృష్ణప్రసాద్ |
| సంతనూతలపాడు | మేరుగ నాగార్జున | బిఎన్ విజయకుమార్ | పి.విజేశ్‌రాజ్ |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి | దామంచర్ల జనార్ధన్ | టి.నాగలక్ష్మి |
| కందుకూరు | బి.మధుసూదన్‌యాదవ్ | ఇంటూరి నాగేశ్వరరావు | సయ్యద్ గౌస్ మొహిద్దీన్ |
| కొండపి | ఆదిమూలపు సురేష్ | డి.శ్రీబాలవీరాంజనేయస్వామి | పసుమర్తి సుధాకర్ |
| మార్కాపురం | అన్నా రాంబాబు | కందుల నారాయణరెడ్డి | సయ్యద్ జావేద్ అన్వర్ |
| గిద్దలూరు | కుందురు నాగార్జునరెడ్డి | ఎం.అశోక్‌రెడ్డి | పి.పెద్ద రంగస్వామి |
| కలిగిరి | బినారాయణయాదవ్ | ముక్కు ఉగ్రనరసింహారెడ్డి | డి.సుబ్బారెడ్డి |
| **నెల్లూరు జిల్లా** | | | |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి | కావ్య కృష్ణారెడ్డి | పి కల్యాణ్ |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి | ఆనం రామనారాయణరెడ్డి | చెరువు శ్రీధర్‌రెడ్డి |
| కోవూరు | నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి | వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి | ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | మహ్మద్ ఖలీల్ అహ్మద్ | పొంగూరు నారాయణ | మూలం రమేష్ (సిపిఎం) |
| నెల్లూరు రూరల్ | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | షేక్ ఫయాజ్ |
| సర్వేపల్లి | కాకాని గోవర్ధన్‌రెడ్డి | సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి | పివి శ్రీకాంత్‌రెడ్డి |
| గూడూరు | మేరుగ మురళీధర్ | పాశం సునీల్‌కుమార్ | యు రామ కృష్ణారావు |
| సూళ్లూరుపేట | కలివేటి సంజీవయ్య | నెలవల విజయశ్రీ | సిహెచ్ శివ |
| వెంకటగిరి | ఎన్. రాంకుమార్‌రెడ్డి | కురుగొండ్ల రామకృష్ణ | పి.శ్రీనివాసులు |
| ఉదయగిరి | మేకపాటి రాజగోపాల్‌రెడ్డి | కాకర్ల సురేష్‌సోము | అనిల్‌కుమార్‌రెడ్డి |
| **కడప జిల్లా** | | | |
| బద్వేల్ | దాసరి సుధ | బొజ్జ రోశన్న (బిజెపి) | ఎన్.విజయజ్యోతి |
| రాజంపేట | ఎ.అమర్‌నాథ్‌రెడ్డి | బాలసుబ్రహ్మణ్యం | బి.విశ్వనాథనాయక్ |
| కడప | అంజద్ బాషా | రెడ్డపగారి మాధవీరెడ్డి | టికె అఫ్జల్ అలీఖాన్ |
| కోడూరు | కే.శ్రీనివాసులు | ఆరవ శ్రీధర్ | గోశాల దేవి |
| రాయచోటి | గండికోట శ్రీకాంత్‌రెడ్డి | ఎం.రాంప్రసాద్‌రెడ్డి | షేక్ అల్లాభక్ష్ |
| పులివెందుల | వైఎస్ జగన్మోహన్‌రెడ్డి | బిటెక్ రవి | ఎం.ధృవకుమార్‌రెడ్డి |
| కమలాపురం | పి.రవీంధ్రనాథ్‌రెడ్డి | పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి | జి.చంద్ర |
| జమ్మలమడుగు | ఎం.సుధీర్‌రెడ్డి | ఆదినారాయణరెడ్డి(బిజెపి) | పి.బ్రహ్మానందరెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి | ఎన్.వరదరాజులురెడ్డి | షేక్ అహ్మద్ నజీర్ |
| మైదుకూరు | శెట్టిపల్లి రఘురామిరెడ్డి | పుట్టా సుధాకర్‌యాదవ్ | జి.శ్రీరాములు |
| **కర్నూలు జిల్లా** | | | |
| ఆళ్లగడ్డ | గంగుల బిజేంద్రరెడ్డి | భూమా అఖిలప్రియ | బి.హుస్సేన్ |
| శ్రీశైలం | శిల్పా చక్రపాణిరెడ్డి | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | ఇస్మాయిల్ |
| నందికొట్కూరు | దారా సుధీర్ | గిత్తా జయసూర్య | టి ఆర్థర్ |
| కర్నూలు | ఎ.మహ్మద్ ఇంతియాజ్ | టిజి భరత్ | షేక్ జిలానీ బాషా |
| పాణ్యం | కె.రాంభూపాల్‌రెడ్డి | గౌరు చరితారెడ్డి | గౌస్ దేశాయ్ (సిపిఎం) |
| నంద్యాల | శిల్పా రవిచంద్రారెడ్డి | ఎన్ఎండి ఫరూఖ్ | షేక్ జిలానీ బాషా |
| బనగానపల్లి | కాటసాని రామిరెడ్డి | బీసీ జనార్ధన్‌రెడ్డి | జి.పుల్లయ్య |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి | కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి | జి.మద్దిలేటి |
| పత్తికొండ | కంగాటి శ్రీదేవి | కేఈ శ్యాంబాబు | పి.రామచంద్రయ్య (సిపిఐ) |
| కొడుమూరు | ఆదిమూలపు సతీష్ | బొగ్గుల దస్తగిరి | పి.మురళీకృష్ణ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక | బి.జయనాగేశ్వరరెడ్డి | ఎం.ఖాశీం వలీ |
| మంత్రాలయం | ఎల్లారెడ్డిగారి నాగిరెడ్డి | రాఘవేంద్ర | మురళీకృష్ణంరాజు |
| ఆదోని | వై.సాయిప్రసాద్‌రెడ్డి | డాక్టర్ పార్థసారథి(బిజెపి) | గొల్ల రమేష్ |
| ఆలూరు | బి.విరూపాక్షి | వీరభద్రగౌడ్ | నవీన్‌కిశోర్ |
| **అనంతపురం జిల్లా** | | | |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి | కాలువ శ్రీనివాసులు | ఎంబి చిన్న అప్పయ్య |
| ఉరవకొండ | ఎల్లారెడ్డిగారి విశేశ్వర్‌రెడ్డి | పయ్యావుల కేశవ్ | వై.మధుసూదన్‌రెడ్డి |
| గుంతకల్లు | వై.వెంకట్రామిరెడ్డి | గుమ్మనూరు జయరాం | కావలి ప్రభాకర్ |
| తాడిపత్రి | కేతిరెడ్డి పెద్దారెడ్డి | జేసీ అశ్మిత్‌రెడ్డి | గుజ్జల నాగిరెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు | బండారు శ్రావణిశ్రీ | సాకే శైలజానాథ్ |
| అనంతపురం అర్బన్ | అనంత వెంకట్రామిరెడ్డి | దగ్గుపాటివెంకటేశ్వరప్రసాద్ | సి.జాఫర్ (సిపిఐ) |
| కళ్యాణదుర్గం | తలారి రంగయ్య | ఎ.సురేంద్రబాబు | పి.రామ్‌భూపాల్‌రెడ్డి |
| రాప్తాడు | తోపుదర్తి ప్రకాశ్‌రెడ్డి | పరిటాల సునీత | ఎ.ఆంధ్రా శంకరయ్య |
| మడకశిర | ఈర లక్కప్ప | ఎంఎస్ రాజు | కే.సుధాకర్ |
| హిందూపురం | టి నారాయణదీపిక | నందమూరి బాలకృష్ణ | ఇనయతుల్లా |
| పెనుగొండ | కేవీ ఉషశ్రీ చరణ్ | సంజీవరెడ్డిగారి కవిత | పి.నరసింహప్ప |
| పుట్టపర్తి | డి.శ్రీధర్‌రెడ్డి | పల్లె సింధూరరెడ్డి | టి.మధుసూదన్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి | కే.సత్యకుమార్ | ఆర్.అశ్వత్థనారాయణ |
| కదిరి | బిఎస్ మఖ్బూల్‌అహ్మద్ | కందికుంటవెంకటప్రసాద్ | కేఎస్ షానవాజ్ |
| **చిత్తూరు జిల్లా** | | | |
| తంబళ్లపల్లి | పెద్దిరెడ్డిద్వారకానాథ్‌రెడ్డి | డి.జయచంద్రారెడ్డి | ఎంఎస్ చంద్రశేఖర్‌రెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి | నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి | బి.సోమశేఖర్‌రెడ్డి |
| మదనపల్లి | నిషార్ అహ్మద్ | షాజహాన్ బాషా | పవన్‌కుమార్‌రెడ్డి |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | చల్లా రామచంద్రారెడ్డి | జి.మురళీమోహన్ యాదవ్ |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి | పులివర్తి నాని | కనుపర్తి శ్రీనివాసులు |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి | ఆరణి శ్రీనివాసులు | పి.మురళీ |
| శ్రీకాళహస్తి | బి.మధుసూధన్‌రెడ్డి | బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి | పి.రాకేశ్ నాయుడు |
| సత్యవీడు | మాకతోటి రాజేష్ | కోనేటి ఆదిమూలం | బి.బాబు |
| నగిరి | ఆర్‌కె రోజా | గాలి భానుప్రకాశ్ | పోచారెడ్డి రాకేశ్‌రెడ్డి |
| జిడి నెల్లూరు | కే.కృపాలక్ష్మి | పిఎం థామస్ | రమేష్‌బాబు |
| చిత్తూరు | ఎంవి విజయానదరెడ్డి | గురజాల జగన్‌మోహన్ | జి.తికారాం |
| పూతలపట్టు | ఎం.సునీల్‌కుమార్ | కే.మురళీమోహన్ | ఎంఎస్ బాబు |
| పలమనేరు | ఎస్ వెంకటేశ్ గౌడ | ఎన్ అమర్నాథ్‌రెడ్డి | బి.శివశంకర్ |
| కుప్పం | కేఆర్‌జే భరత్ | నారాచంద్రబాబునాయుడు | ఆవుల గోవిందరాజులు |

| పార్లమెంటు నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| అరకు | చెట్టి తనూజా రాణి | కొత్తపల్లి గీత | పి.అప్పలనర్స |
| విజయనగరం | బి.చంద్రశేఖర్ | కలిశెట్టిఅప్పలనాయుడు | బొబ్బిలి శ్రీను |
| విశాఖపట్నం | బొత్స ఝాన్సీ | ఎం శ్రీభరత్ | పి.సత్యనారాయణరెడ్డి |
| అనకాపల్లి | బి.ముత్యాలనాయుడు | సిఎం రమేష్ | వేగి వెంకటేశ్ |
| కాకినాడ | సిహెచ్ సునీల్ | టి.ఉదయ్ శ్రీనివాస్ | ఎంఎం పల్లంరాజు |
| అమలాపురం | రాపాక వరప్రసాద్ | గంటి హరీష్ | జంగా గౌతమ్ |
| రాజమండ్రి | గూడూరు శ్రీనివాసులు | దగ్గుబాటి పురందేశ్వరి | గిడుగు రుద్రరాజు |
| నరసాపురం | గూడూరి ఉమాబాల | బిహెచ్ శ్రీనివాస్ | కె బ్రహ్మానందరావు |
| ఏలూరు | కే.సునీల్ కుమార్ | పుట్టా గోపాల్ యాదవ్ | కావూరి లావణ్య |
| మచిలీపట్నం | సింహాద్రిచంద్రశేఖర్‌రావు | వల్లభనేని బాలశౌరి | నల్లూరి భార్గవ |
| గుంటూరు | కిలారి రోశయ్య | పెమ్మసాని చంద్రశేఖర్ | జంగాల అజయ్‌కమార్ |
| నరసరావుపేట | పి.అనిల్‌కుమార్ | లావు కృష్ణదేవరాయలు | జి.అలగ్జాండర్ |
| బాపట్ల | నందిగం సురేష్ | టి.కృష్ణప్రసాద్ | జెడీ శీలం |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి | ఎంశ్రీనివాసులురెడ్డి | ఈదా సుధాకర్ |
| నంద్యాల | పోచా బ్రహ్మానందరెడ్డి | బైరెడ్డి శబరి | లక్ష్మీ నరసింహ యాదవ్ |
| కర్నూలు | బివై రామయ్య | బి.నాగరాజు | రాంపులయ్య యాదవ్ |
| అనంతపురం | ఎం.శంకర నారాయణ | అంబికా లక్ష్మినారాయణ | వి.మల్లికార్జున |
| హిందూపురం | జె.శాంత | బికే పార్థసారథి | సమద్ షాహీన్ |
| కడప | వైఎస్ అవినాష్‌రెడ్డి | సిహెచ్ భూపేష్‌రెడ్డి | వైఎస్ షర్మిలారెడ్డి |
| నెల్లూరు | విజయసాయిరెడ్డి | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | కొప్పుల రాజు |
| తిరుపతి | మద్దిల గురుమూర్తి | వి.వరప్రసాదరావు | చింతా మోహన్ |
| రాజంపేట | పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి | నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి | షేక్ బషీద్ |
| చిత్తూరు | ఎన్.రెడ్డప్ప | దగ్గుమళ్ల ప్రసాద్ | ఎం జగపతి |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్(నాని) | కేశినేని శివనాద్(చిన్ని) | వల్లూరి భార్గవ్ |

## మెదక్ పార్లమెంట్‌లో త్రిముఖ పోటీ

- -బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా
- -కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా
- -మోడీ మేనియా పైనే కమలం ఆశలు

(ప్రభాతవార్త /సంగారెడ్డి బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ పార్లమెంట్ స్థానానికి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లతో కలిసిన ఈ స్థానానికి పార్లమెంట్ ఎన్నికల్లోనే ప్రత్యేక స్థానం ఉంది. గతంలో దేశంలోనే కాంగ్రెస్ గడ్డు పరిస్థితి ఎదుర్కుంటున్న సమయంలో ఇందిరా గాంధీని పార్లమెంట్‌కు పంపి ప్రధానిని చేసిన ఘనత ఈ ప్రాంత ప్రజలకే దక్కుతుంది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలోనూ 2004 నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి వరుస విజయాలను సొంతం చేసుకుంటూ గులాబీ కంచు కోటగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో పాటు ట్రబుల్ షూటర్‌గా ఉన్న హరీష్‌రావులు సొంత గడ్డ అయిన ఈ స్థానం పైనే బీఆర్ఎస్ ఎక్కువ ఆశలు పెట్టుకుంది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నూతన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ సత్తా చాటాలనే ప్రయత్నం చేస్తుంది. ఇక దేశ వ్యాప్తంగా ఉన్న మోడీ మేనియా పైనే కమలం పార్టీ అభ్యర్థి ఆశలు పెట్టుకున్నారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌పై 1952లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం మొదటి సారిగా ఏర్పాటైంది. అప్పటి నుండి ఇప్పటి వరకు పలు ధపాలుగా 16 సార్లు మెదక్ పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగాయి. మెదక్ పార్లమెంట్ మొదటి ఎంపీగా పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీ నుండి జయసూర్య ఎన్నిక కాగా, 1957, 1962లలో కాంగ్రెస్ పార్టీ నుండి హనుమంతరావు, 1967లో అదే పార్టీ నుండి లక్ష్మీబాయి, 1971, 1977లలో తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి మల్లికార్జున్‌గౌడ్, 1980లో కాంగ్రెస్ నుంచి ఇందిరా గాంధీ, 1984లో టీడీపీ నుంచి మాణిక్‌రెడ్డి, 1989-96 వరకు వరుసగా నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి బాగారెడ్డి, 1999లో బీజేపీ నుండి ఆలె నరేంద్ర, 2004లో బీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర, 2009లో బీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014 -19వరకు కేసీఆర్, కొత్త ప్రభాకర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డికి 5,96,048, కాంగ్రెస్‌అభ్యర్థి గాలిఅనిల్‌కు 2,79,621 బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 2,01,567 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం జరుగుతున్న 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్ల పరిధిలో 18లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు.



### బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా..

2004 నుంచి 2019 వరకు మెదక్ పార్లమెంట్ స్థానంపై గులాబీ జెండాను ఎగురవేస్తూ వరుస విజయాలతో మెదక్ స్థానం గులాబీ కంచుకోటగా మారింది. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ హరీష్‌రావుల సొంత గడ్డ కావడంతో పార్టీ ఆవిర్భావం నుంచే ఇక్కడ గులాబీ పార్టీ తమ సత్తా చాటుతూ వస్తుంది.



### కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా..

మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీలో ఒ ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడి నుంచి గెలుపొందిన ఇందిరా గాంధీ ప్రధాని కావడంతో పాటు బాగారెడ్డి వరుస విజయాలతో మెదక్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని పార్టీగా నిలిచింది. కానీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిపడుతున్న సమయంలో పార్టీ పుట్టిన నేల కావడంతో కాంగ్రెస్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేపోయింది. 1999 నుంచి ఇప్పటి వరకు 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఒక్క పర్యాయం కూడా గెలుపొందలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుహ్యంగా పుంజుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లువెత్తింది. అంతేకాకుండా బీసీ ముదిరాజ్ వ్యక్తి అయిన నీలం మధుకు టికెట్ కేటాయించి బీసీలకు సముచిత స్థానం కల్పించామంటూ కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటుంది. బీసీలు, ముదిరాజ్‌ల హక్కుల కోసం తన గళం వినిపిస్తూ రాష్ట్రంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న నీలం మధు ముదిరాజ్‌కు టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెల్లోనే ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, గతంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇందిరమ్మను ప్రధానిని చేసిన మెదక్ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాహుల్‌ను ప్రధానిని చేస్తుందని, 24 ఏళ్ల చరిత్రను కాంగ్రెస్ పార్టీ తిరగరాస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

### మోడీ మేనియా పైనే కమలం ఆశలు..

రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా మోడీ చేస్తున్న అభివృద్ధితో పాటు దశాబ్ధాల నాటి కల అయిన అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేయడంతో దేశ వ్యాప్తంగా మోడీ మేనియా పెరిగిపోయింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ మరింతగా పుంజుకుంది. మెదక్ పార్లమెంట్‌పై 1999లో ఆలె నరేంద్ర బీజేపీ నుంచి ఒక సారి మాత్రమే గెలుపొందారు. ప్రస్తుత అభ్యర్థి రఘునందన్‌రావు గత ఎన్నికల్లోనూ పార్టీ చేసినప్పటికీ మూడవ స్థానానికి పరిమితమయ్యారు. కానీ ప్రస్తుతం ప్రచారంలో ఉన్న మోడీ మేనియాతో గట్టెక్కుతామన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# టి 20 టీమిండియా కెప్టెన్‌గా రోహిత్



## వైస్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

## పంత్ ఇన్, రాహుల్ ఔట్

## 15 మందితో జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** వెస్టిండీస్, యూఎస్ వేదికగా జూన్ నుండి ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ-2024లో పాల్గొనే టీమిండియా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. రోహిత్ శర్మ నాయకత్వంలో జరుగనున్న ఈ మెగా టోర్నీ కోసం 15 మందితో కూడిన టీమిండియా జట్టు పేర్లను వెల్లడించింది. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ జట్టు పేర్లను ప్రకటించాడు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వైస్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా ఎంపికయ్యాడు. ఈ జట్టులో రిషబ్ పంత్, సంజు శాంసన్, యుజువేంద్ర చావల్, శుభమన్ గిల్ కూడా చోటు దక్కించుకున్నారు. అయితే కేఎల్ రాహుల్‌కు మాత్రం టీమిండియా జట్టులో స్థానం దక్కలేదు. కమిటీ ఛైర్మన్ ప్రకటించిన టీ 20లో పాల్గొనే టీమిండియా పూర్తి జట్టులో బ్యాట్స్‌మన్లుగా రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్‌లు, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, సంజు శాంసన్, ఆల్ రౌండర్లుగా హార్ధిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు, బౌలర్లుగా కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఉన్నారు. ఈ సారి టీ 20 ప్రపంచ కప్‌కు యూఎస్, వెస్టిండీస్ వేదికగా జరగనున్నాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో ఆడ నుంది. ఇక ఈ మెగా టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆ తిధ్య అమెరికాతో కెనడా తలపడనుంది. గ్రూప్ ఏలో ఉన్న భారత్-పాక్ జట్టు న్యూయార్క్ వేదికగా జూన్ 9వ తేదీన తలపడనున్నాయి. మొత్తంగా ఈ ప్రపంచ కప్ సిరీస్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. అమెరికాలో 3, వెస్టిండీస్‌లో 6 వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ జూన్ 29వ తేదీన నిర్వహించనున్నారు. కాగా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న ఇంటర్నేషనల్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ-2024కి సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఫీవర్ మొదలైంది. ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహిస్తున్న ప్రపం కప్‌పై క్రికెట్ లవర్స్ ఫోకస్ అంతా మళ్లుతోంది. ఈ టీ 20లో పాల్గొనే టీమ్‌ను అన్ని దేశాల కంటే ముందు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కూడా టీమిండియా జట్టు కూర్పుపై ఇప్పటి వరకూ కసరత్తు చేసింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అహ్మదాబాద్ వేదికగా మంగళవారం భేటీ అయింది. ఇప్పటికే రోహిత్ శర్మకు టీమిండియా జట్టు కెప్టెన్సీని కట్టబెట్టే విషయంపై క్లారిటీ వచ్చింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పర్‌ఫార్మెన్స్, ఫామ్ ఆధారంగా ప్లేయర్లను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో టీ 20లో పాల్గొనేందుకు టీమిండియా జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది.



# టాప్స్‌లోకి ఆర్చర్ దీపిక

**ఢిల్లీ:** రెండు రోజుల క్రితమే షాంఘై వేదికగా ముగిసిన ఆర్చరీ వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్-1లో మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో రజతం గెలిజిన భారత్ సీనియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో చోటు దక్కించుకుంది.

ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంవోసీ) ఈ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది బిడ్డకు జన్మ నివ్వడంతో ఆటకు దూరమైన దీపిక ఇటీవల దేశవాళీతో పాటు, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తోంది. దీపికతో పాటు, మరో ఆర్చర్ మృణాల్ చౌహాన్, స్క్వాష్ ప్లేయర్లు అనంత్ సింగ్, అభయ్ సింగ్, వెలవన్ సెంధిల్ కుమార్‌ను టాప్స్‌లో చేర్చుతున్నట్లు ఎంవోసీ ఒక ప్రకటనలో తెలిపింది.



# థామస్ కప్ టోర్నీలో క్వార్టర్స్‌లోకి భారత్

**ఢిల్లీ:** థామస్ అండ్ ఉబర్ కప్ ఫైనల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ షట్లర్లు తమ జోరు కొనసాగిస్తున్నారు. చైనాలోని చెంగ్డూ వేదికగా జరుగుతున్న ఈ ఈ వెంట్‌లో భాగంగా భారత్ 5-0 తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడింది. దీంతో క్వార్టర్స్‌లో బెర్త్ ఖరారు అయింది. ముగ్గురు సింగిల్స్ ఆటగాళ్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జితో పాటు, డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్-చిరాగ్, అర్జున్-ధృవ్ వరుస విజయాలతో అదరగొట్టారు. మొదటి సింగిల్స్‌లో ప్రపంచ 9వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్ 21-15, 21-15 తేడాతో హ్యారీ హువాంగ్‌ను ఓడించి భారత్‌ను ఆధిక్యంలోకి తెచ్చాడు. ఆ తర్వాత డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ 21-17, 19-21, 21-15 తేడాతో ప్రపంచ 3వ ర్యాంకు జంట బెన్ లేన్-సీన్‌ను ఓడించింది. రెండో సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-16, 21-19తో నదీమ్ దల్విపై వరుస సెట్లలో గెలిచి భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడ,. రెండో డబుల్స్‌లో అర్జున్-కపిల్ ద్వయం 21-17, 21-19 తేడాతో రోరీ ఈస్టన్-అలెక్స్ గ్రీన్‌పై గెలిచింది. ఇక ఆఖరి సింగిల్స్‌లో కిరణ్ జార్జి 21-18, 21-12 తేడాతో చమన్ చౌలన్‌ను ఓడించి ఇంగ్లండ్‌పై విజయాన్ని పరిపూర్ణం చేశాడు..

# ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యం

## మూడు నగరాలను ఎంపిక చేసిన దాయాది దేశం




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ వేదికల విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 2025లో జరగనున్న టోర్నీ కోసం ఆతిధ్యం ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇందుకు గాను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండి, కరాచీలను ఎంపిక చేసింది. ఈ టోర్నీకి సంబంధించి తమ షెడ్యూల్‌తో పాటు, ఈ నగరాల పేర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు పంపించింది. ఈ నేపథ్యంలో ఐసీసీకి చెందిన భద్రతా విభాగం పాకిస్తాన్‌కు వచ్చి ప్రతిపాదిత మూడు వేదికలను పరిశీలించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా వాళ్లు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈ బృందం అందుకు ఓకె చెప్పినట్లు సమాచారం. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిధ్యం ఇచ్చింది. తదుపరి 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమిండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా భారత్, పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్లలో మాత్రం తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమిండియాను పాకిస్థాన్‌ను పంపేందుకు భారత ప్రభుత్వం నిరాకరించడంతో మధ్య మార్గంగా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. అయితే 2025 మెగా టోర్నీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ స్టైల్‌లోనే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. అలాగే భవిష్యత్‌లో పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరిగ విషయమై దాదాపు దారులన్నీ మూసుకుపోయాయి. కనీసం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా టీమిండియా పాకిస్థాన్ గడ్డకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అవసరమైతే వేదిక మార్చడం లేదంటే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడమే మార్గమని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు భావిస్తోంది. ఇదే సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీకి సబంధించిన మ్యాచ్‌లకు తమ దేశంలో వేదికలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఆస్ట్రేలియా ముందుకొచ్చింది. మరికొన్ని దేశాలు కూడా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా వేదికలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంతో త్వరలో వీటిపై బిసిసిఐ, పిసిబిలు ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

# ధర పెరిగినా తగ్గని డిమాండ్!

## త్రైమాసికంలో 20% పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** బంగారం ధరలు పెరిగినా కొనుగోళ్లలో ఏమీ మార్పులు లేవు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో దేశవ్యాప్తంగా పసిడి గిరారీ వార్షికప్రాతిపదికన 8శాతంపెరిగి 136.6 టన్నులకు చేరింది. బలమైన ఆర్థిక పరిస్థితులే అందుకు కారణమని ప్రపంచ స్వర్ణమండలి వెల్లడించింది. ఆర్బీఐ పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసింది. జనవరి మార్చి త్రైమాసికంలో బంగారం డిమాండ్ విలువ పరంగా క్రితం ఏడాదితో పోలిస్తే 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది మొత్తం పసిడి గిరాకీలో ఆభరణాల వాటా 95.5 టన్నులు. ఇది వార్షికప్రాతిపదికన నాలుగుశాతం పెరిగింది. పెట్టుబడులకోసం కొనుగోలు చేసే బంగారం కడ్డీలు, నాణేలు ఇత రత్రా 19శాతం పుంజుకుని 41.1 టన్నులకు పెరిగింది. భారత్‌లో కొనసాగుతున్న బలమైన స్థూల ఆర్థిక వాతావరణమే బంగారు ఆభరణాల గిరాకీకి దోహదం చేసిందని ప్రపంచ పసిడి మండలి ఇండియా సిఇఒ సచిన్‌జైన్ తెలిపారు. మార్చిలో ధరలు ఒక్క సారిగా పెరగడంతో చివరిలో విక్రయాలు నెమ్మదించాయని వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం బంగారం గిరాకీ 700 నుంచి 800 టన్నులకు చేరవచ్చని జైన్ అంచనా. 2023లో ఇది 747.5 టన్నులుగా ఉన్న సంగతి తెలిసిందే. సాధారణంగా పసిడి ధరలు తగ్గినపుడు భారత్,చైనా వంటి మార్కెట్లలో కొనుగోళ్లు పుంజుకుంటాయన్నారు. పాశ్చాత్య మార్కెట్‌లో మాత్రం ధరలు పెరిగినపుడు డిమాండ్ ఎగబాకుతుందని గుర్తుచేసారు. కానీ ఈ సారి ధోరణి అందుకు భిన్నంగా కనిపించిందని చెప్పారు. ఆభరణాలతో పాటు బంగారం బిసెనకట్లు, నాణేలు, ఈటీఎఫ్‌లకు గిరాకీ పెరిగిందని తెలిపారు. ఆర్‌బిఐబంగారం కొనుగోళ్లనుపెంచడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసిన మరోకారణమని జైన్ అన్నారు. 2023 మొత్తంలో 16 టన్నులుకొను గోలు చేసిన కేంద్ర బ్యాంకు ఈసారి ఒక్కమార్చి త్రైమాసి కంలోనే 19 టన్ను లు కొన్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ దీన్ని కొనసాగిస్తామని ఆర్బీఐ తెలిపింది. విలువల పరంగా చూస్తే ఆభరణాల వాటా 15శాతం పెరిగి 52,750కోట్లకు చేరింది. పెట్టుబడుల వాటా 32శాతం పెరిగి 22,720 కోట్లకు చేరింది. మొత్తంగా కొనుగోళ్ల విలువ మార్చి త్రైమాసికంలో 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది. మరోవైపు భారత్‌లో బంగారం పునర్వినియోగం పదిశాతం పెరిగి 38.3 టన్నులకు చేరింది. మొత్తం 2024 తొలి మూడు నెలల వ్యవధిలో బంగారం దిగుమతులు 25శాతం పెరిగి 179.4 టన్నులకు చేరాయి. ఈ త్రైమాసికంలో పదిగ్రాముల సగటు ధర 55,247.20 రూపాయలుగా నమోదయింది.




# 49% క్షీణించిన ఇండియన్ ఆయిల్ నికరలాభం!

**ముంబయి, ఏప్రిల్ 30:** ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నాలుగో త్రైమాసికంలో నికరలాభాలు 49శాతం క్షీణించాయి. మార్చి మాసాంతానికి ఉన్న త్రైమాసికంలో నికరలాభం 5148 కోట్లుగా నమోదయింది. వార్షిక పద్ధతిన చూస్తే నికరలాభం భారీగా క్షీణించిందనే చెప్పాలి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం 10,289.82 కోట్లుగా ఉంది. క్రమానుగతంగా చూస్తే నికరలాభం రానురాను 42.97శాతం మేర క్షీణించి 9029.56 కోట్లుగా ఉన్న గత త్రైమాసికం నుంచి కూడా క్షీణించింది. కంపెనీ రాబడులు కూడా 3.06శాతం క్షీణించాయి. 2,23,649.85 కోట్లుగా నమోదయింది. గత ఏడాది ఇదేకాలంలో 2,30,711.56 కోట్లు ఉన్న రాబడులు క్షీణించాయి. ఇక త్రైమాసికం వారీగా చూసినా రాబడులు 2,26,892.08 కోట్లుగా ఉంది. ఆ మొత్తం నుంచి కూడా క్షీణించినట్లు స్పష్టం అయింది. కంపెనీ మొత్తం రాబడులు 2,25,103.37 కోట్లుగా నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 2,31,989.60 కోట్లతో పోలిస్తే 2.96శాతం క్షీణించి నట్లు తేలింది. త్రైమాసికం వారీగాచూస్తే 1.33శాతం క్షీణించి 2,28,160.31 కోట్లనుంచి కూడా తగ్గినట్లు తేలింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీ నికరలాభం పెరిగింది. 326.15 శాతం పెరిగి 41,729.69 కోట్లుగా నమోదయింది. అదే గత ఏడాది మొత్తం నికరలాభం 9792.12 కోట్లుగా ఉంది. కంపెనీ రాబడులు 7.37శాతం క్షీణించి 8,81,235.45 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది 9,51,409.94 కోట్లు అని కంపెనీ ప్రకటించింది. కంపెనీ మొత్తం రాబడులు 7.38శాతం క్షీణించి 8,85,078.30కోట్లకు తగ్గాయి అదే గతఏడాది 9,55,671.64 కోట్లుగా ఉన్న రాబడులు ఈ ఏడాది క్షీణించాయి. మంగళవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తాత్కాలిక డివిడెండ్ ప్రతి షేరుకు ఏడు రూపాయలు చొప్పున ప్రకటించింది. మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేర్లు 168.85గా నడుస్తున్నాయి.




# మస్క్ సంపద రూ.3 లక్షల కోట్లు హైజంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** టెస్లా, స్పేస్ ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంపద ఇటీవల గణనీయంగా పెరిగింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఆయన వాటాల విలువ 37.3 బిలియన్ డాలర్లు పెరిగింది. 2022 మార్చి తర్వాత ఒక వారం వ్యవధిలో ఆయన ఈ స్థాయిలో లబ్ధిపొందడం తొలిసారి. 2020, 2021లో భారీగాపెరిగిన ఆయన సంపద ట్విట్టర్ కొనుగోలు తర్వాత ఒక దశలో క్రమంగా క్షీణించిన విషయం విదితమే. సోమవారం టెస్లా షేర్లు భారీగా పుంజుకున్నాయి. చైనాలో 'ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్' సిస్టమ్‌ను అమలు చేసేందుకు సూత్ర ప్రాయ ఆమోదం లభించిందనే వార్తలు షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. అలాగే త్వరలో అందుబాటు ధరలో కారును తీసుకురానున్నామనే ప్రకటన కూడా దన్నుగా నిలిచింది. సోమవారం ఒక్క సెషన్‌లోనే మస్క్ సంపద 18.5 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీలోని ఏ సంసన్నుడికైనా ఇది 13వ అతిపెద్ద మార్కెట్ ఆధారిత రోజువారీ లాభం. మస్క్ ప్రస్తుతం 202 బిలియన్ డాలర్లతో అత్యధిక సంపద కలిగిన మూడో వ్యక్తిగా కొనసాగుతున్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ 217 బిలియన్ డాలర్లు, జెఫ్ బెజోస్ 203 బిలియన్ డాలర్లు వరుసగా తొలి, ద్వితీయ స్థానంలో ఉన్నారు. మస్క్ సంపదలో అత్యధిక భాగం టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ షేర్ల రూపంలో ఉంది. తాజా ర్యాలీకి ముందు వరకు టెస్లా షేర్లు ఈ యేడాది నష్టాల్లో కొనసాగుతూ వచ్చాయి. విక్రయాలు కుంగడం, ధరలు తగ్గించడం ప్రతికూల ప్రభావం చూపింది. అయితే స్పేస్‌ఎక్స్ వాటాలు మాత్రం 2022 మధ్య నుంచి 2023 పూర్తయ్యే నాటికి 40శాతానికిపైగా పుంజుకున్నాయి.




# చివరి అరగంటలో క్షీణించిన సూచీలు

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం రాణించిన సూచీలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో ఆఖర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా చివరి అరగంలో సూచీలు ఒక్కసారిగా భారీగా కుదుపునకు లోనయ్యాయి. దీంతోఇంట్రాడేలో 22,783.35 పాయింట్ల వద్ద సరికొత్తగరిష్టాలకు చేరుకున్న నిఫ్టీ మళ్లీ 22,600 స్థాయికి చేరింది. ఉదయం సెన్సెక్స్ 74,800 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,111.39 పాయింట్ల వద్ద గరిష్టాలకు చేరిన సూచీ, తర్వాత కుదేలైంది. చివరికి సెన్సెక్స్ 188.50 పాయింట్లు క్షీణించి 74,482.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 38.55 పాయింట్లు నష్టపోయి 22,604.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.43గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్‌ఫార్మా వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి.



# వాణిజ్యం

# 1.7 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్న సత్యనాదెళ్ల

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఇండోనేసియా ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి 1.7 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ ఇన్వెస్ట్‌మెంట్‌తో కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో కీలక మార్పులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మంగళవారం సత్యనాదెళ్ల ఆర్చిపెలాగో సంస్థ అధ్యక్షుడు జాన్‌ఫ్లడ్‌తో సమావేశం తర్వాత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండోనేసియా ఆగ్నేయాసియాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. దాదాపు 28 కోట్ల జనాభా కలిగిన ఈదేశంలో ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. దాంతో కంపెనీ ఈ చర్యలకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇండోనేసియా పర్యటనలో భాగంగా సత్యనాదెళ్ల జకార్తా అధ్యక్షుడువ జోకో విడోడోతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ 'ఇండోనేసియాలో దాదాపు 1.7 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్లు, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. తరువాతి తరం ఏఐ మౌలిక సదుపాయాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడనున్నాయి. ఇండోనేసియాలోని ప్రతి సంస్థ లార్జ్ ఏఐను సద్వినియోగం చేసుకోవాలి. సమీపభవిష్యత్తులో సంస్థ వేలమందికి ఏఐ శిక్షణ ఇవ్వబోతుంది. 2025 నాటికి ఏసియా ప్రాంతం లో దాదాపు 2.5 మిలియన్ల మందికి ఇందులో శిక్షణ ఇవ్వబోతున్నాం' అని అన్నారు. గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ కెర్నీ చేసిన పరిశోధనలో 2030 నాటికి ఆగ్నేయాసియా జిడిపిలో ఏఐ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సమకూరుతాయని అంచనా వేసింది. ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇటీవల ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడోతో సమావేశమైన విషయం విదితమే. ఆ దేశంలో తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆపిల్ దృష్టిసారిస్తోందని టిమ్ చెప్పారు.




# ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఏప్రిల్ 30:** ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 90శాతం లాభంతో రూ.186.20 వద్ద బలమైన జాబితాను మంగళవారం నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.98 ధరకు కొనుగోలు చేశారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు తెరచి ఉన్న విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.53.90 కోట్లను సమీకరించింది. లిస్టింగ్ తర్వా త ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌తో రూ.195.51కి చేరాయి. ఆటోటెక్ షేర్లు లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఐపిఒలో పాల్గొని షేర్లను పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై ఏకంగా రూ.97.51 భారీలాభాన్ని ఆదాయంగా పొందారు. తాజా ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73.17శాతానికి పరిమితమైంది. ఐపిఒ పై మొత్తం 364.37 రెట్లు బెట్టింగ్‌లు జరిగాయి. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 267.62 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 861.98 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ విభాగంలో 160.58 రెట్లు బెట్టింగ్ జరిగాయి. రిటైల్ పెట్టుబడిదారులు కంపెనీ ఐపిఒ ఒక లాట్‌కు 1200 షేర్లను లాట్ పరిమాణంగా నిర్ణయించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.